హాయ్ గత వారం పుస్తకాలపై విహంగ వీక్షణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 267, పేజీలు : 12 వెల : 6.50


అమెరికాలో కాల్పుల కలకలం

**22 మంది మృతి**

8 మంది నేవీ మాజీ అధికారులకు మరణశిక్ష

9లో

## గోదావరి వరదలో మళ్లీ మునిగిన 'గండి పోచమ్మ'



### దసరా ఉత్సవాలకు నోచుకోని వైనం

### మేడిగడ్డ ప్రభావంతో మరోసారి మునక

**చింతూరు అక్టోబరు 26 ప్రభాతవార్త:** దేవిపట్నం మండంలలో గోదావరి నదిలో కొలువై ఉన్న గండి పోచమ్మ అమ్మవారి ఆలయం మరోసారి వరద నీటిలో మునిగి పోయింది. ఈ ఏడాది దసర ఉత్స వాలుకూడా నిర్వహించే వీలులేకుండా పోయింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా బ్యాక్ వాటర్ ప్రభావంతో గత నాలుగు నెలలుగా ఈ ఆలయం నీటమునిగే ఉంది.గత 20 రోజుల క్రితం వరద తాకిడి తగ్గటంతో అమ్మవారి ఆలయాన్ని శుభ్రం చేసి పూజలు నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్న సమయంలో మరో సారి మేడిగడ్డ వరద నీటి ప్రభావంతో ఆలయంమునిగిపోయింది. పూజా కార్యక్రమాలు నిర్వహించటానికి వీలులేకుండా పోయింది. ఈనెల 21 ఆకస్మాత్తుగా మేడిగడ్డ (లక్ష్మి బ్యారేజ్ ) వద్ద 15 నుండి 20 పిల్లర్‌ల మధ్య ఆరు మరియు 8 బ్లాకుల్లో పిల్లర్లు కుంగిపోవటం అంద రికి తెలిసిన విషయమే.

దాంతో రంగంలోకి దిగిన ఉన్నతాధికారులు ముందస్తుచర్యల్లో భాగంగా దాదాపు 10టియంసిల నీటిని దిగువకు విడుదల చేశారు.దాని ప్రభావంతో గోదావరిలో నీటిప్రవాహం కాస్త పెరగటంతో పాటు దిగువ ప్రాంతాల్లో ఆ నీటి ప్రభావం కనిపించింది. వరద నీటి ప్రభావంతో అమ్మవారి ఆలయంతో పాటు ఇవో కార్యలయం, భక్తుల క్యూలైన్లు,ఆలయ పరిసరాలు అన్ని నీటిమునిగాయి. ఈనెల 23 ముందు కాస్త వరద తగ్గుముఖం ≫2

# పెత్తందారులపై పేదల దండయాత్ర



● ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు ఇచ్చిన ప్రాధాన్యం చరిత్రలోనే అపూర్వం ● ప్రగతిని ఒక హక్కుగా వారికి అందించాం: సిఎం జగన్ ● రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్ఛాపురం, తెనాలి, శింగనమల నుంచి సామాజిక సాధికార బస్సుయాత్రలు ప్రారంభం

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక యాత్ర ద్వారా పేద ప్రజలంతా ఏకమై మన ప్రభుత్వంలో జరిగిన సామాజిక న్యాయాన్ని ప్రతిధ్వనింపచేయాలని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి పిలుపునిచ్చారు.మన ప్రభుత్వంలో నా ఎస్సీ, ఎస్టీ,నా బీసీ, నా మైనార్టీలకు కల్పించిన ప్రాధా న్యత చరిత్రలోనే కాదు,దేశ చరిత్రలో కూడా మునుపెన్నడు చూడదన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రగతిని ఒక హక్కుగా మన ప్రభుత్వం వారికి అందించిందన్నారు. ఎపిలో వైఎస్సార్సీపి గురువారం నుంచి డిసెంబరు మాసాంతం వరకు సామాజిక సాధికార బస్సు యాత్రను నిర్వహిస్తుంది.తొలి రోజు ఉత్తరాంధ్రలో ఇచ్ఛాపురం,కోస్తాంధ్రలో తెనాలి,రాయలసీమలో శింగనమలనుంచి ఆరంభమైంది. ఈ యాత్రలు ప్రారంభ సందర్భంగా సిఎం జగన్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యాలయం ద్వారా ఒక ప్రకటన జారీ చేసారు.ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర ఉంటుంది. ఎమ్మెల్యేలు, సీనియర్ల ఆధ్వర్యంలో బస్సుయాత్ర జరుగుతుంది.ఈ బస్సు యాత్ర బృందంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నేత లుంటారు. ప్రతీరోజు మూడు మీటింగ్‌లు జరుగు తాయి, ప్రభుత్వం చేసిన మంచి, సామాజిక న్యాయం, సాధికారత గురించి తెలియజేయాల న్నారు. ఇది బస్సు యాత్ర మాత్రమే కాదన్నారు. సామాజిక న్యాయయాత్ర అన్నారు. పేద వారికి జరిగిన మంచిని వివరించే యాత్రన్నారు.బస్సు యాత్రలో పార్టీ శ్రేణులు పాల్గొనాలన్నారు. రాష్ట్రంలో జరిగిన మంచి గురించి ప్రజలకు చెప్పాలన్నారు. టిడిపి, దత్తపుత్రుడి మోసాలను ప్రజలకు వివరించాలన్నారు.

పేదవాడు ఒక వైపు,పెత్తందార్లు మరో వైపు పేద వాళ్లు మొత్తం ఏకం కావాలన్నారు.అప్పుడే పెత్తం దార్లను ఎదుర్కోగలమన్నారు. ఎన్నికల సంగ్రా మంలో పొత్తు ప్రజలతోనే, మీ బిడ్డ పొత్తులపై ఆధారపడడు. దేవుడిని, ప్రజలనే నమ్ముకున్నాన న్నారు. సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించిన ప్రభుత్వం మనదన్నారు. బస్సు యాత్రతో పాటు మనం చేసే ప్రతి కార్యక్రమాన్ని నేరుగా ప్రజల ఇంటి ముంగిటకు తీసుకుని వెళ్లి వివరించారు. రాష్ట్రంలోని 87శాతం కుటుంబాలకు సంక్షేమాన్ని అందించామన్నారు. ఎక్కడా లంచాలకు తావులేద న్నారు.వివక్షకు చోటులేదన్నారు. మనం అమలు చేసిన ప్రతీ కార్యక్రమం ఒక విప్లవమన్నారు. ధైర్యంగా ప్రతి ఇంటికి వెళ్లి అడగడం ఒక చరిత్ర అన్నారు. ఎన్నికల తరువాత కూడా ఎప్పుడూ ఎమ్మెల్యేలు ప్రజల మధ్యలోనే ఉన్నారు, వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని మనం ప్రజలకు మరింత మంచి చేయడానికి తీసుకుని వస్తున్నా మన్నారు. నవంబర్ 1 నుంచి వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని చేపడతామన్నారు.ఈ కార్య క్రమం డిసెంబరు 10 వరకు కొనసాగుతుంది. వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలోకి తీసుకు వెళ్లాలన్నారు. మండల స్థాయి నేతలు సచివాలయాలను సందర్శించాలన్నారు, రాష్ట్రంలో జరిగిన మంచిగురించి ప్రజలకు చెప్పాల న్నారు. 2019లో ఇచ్చిన హామీలను ≫2



గురువారం తిరుపతిలో జరిగిన నిజం గెలవాలి సభలో ప్రసంగిస్తున్న నారాభువనేశ్వరి

# తప్పుడు కేసులకు భయపడొద్దు

### అభివృద్ధిని వదిలేసిన ప్రభుత్వం

### అరాచక సర్కార్‌పై కలిసికట్టుగా పోరాడుదాం

### కుటుంబంలో నలుగురం నాలుగు దిక్కులయ్యాం

### తిరుపతి సభలో నారా భువనేశ్వరి

**తిరుపతి, అక్టోబరు 26ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు చంద్రబాబునాయుడుకి మద్దతుగా ఉద్యమాలు చేస్తే ఈ అరాచక ప్రభుత్వం తప్పుడుకేసులు పెట్టి భయ పెడుతోందని, ఎవరూ భయపడొద్దని, అందరూ చేయిచేయి కలిపి కలసికట్టుగా పోరాడుదామని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. దసరా సంద ర్భంగా చంద్రబాబు నాయుడు ప్రజలకు శుభాకాం క్షలు చెబుతూ లేఖరాస్తే ఆ లేఖను ప్రభుత్వం రాద్ధాంతం చేస్తోందని, పనిలేకుండా విచారణ పేరుతో సమయం వృధాచేస్తోందని ఘాటుగా విమ ర్శించారు. అభివృద్ధిని గాలికొదిలేసిన వైఎస్సార్సీ ప్రభుత్వం లేఖను విచారణ చేయాలని పూర్తిగా సమయమంతా దానికే సరిపెడుతోందన్నారు. తప్పుడు కేసులతో 48రోజులుగా రాజమండ్రి జైల్లో పెట్టిన ప్రభుత్వం, అందరినీ వేధిస్తోందని మండి పడ్డారు. ఆలస్యమైనా నిజమే గెలుస్తుందని ఆమె మహిళలకు భరోసాకల్పించారు. జైల్లో ములాఖత్‌కు 30నిమిషాలు కేటాయిస్తే ఇందులో 25నిమిషాలు రాష్ట్ర ప్రజల గురించే మాట్లాడుతారని ఆమె ఉద్వేగపూరింతగా తెలిపారు.

చంద్రబాబు చాలా ధైర్యవంతుడని, ఆయనను ప్రజల నుండి దూరం చేయలేరన్నారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు,జైల్లో పెట్టి ఇబ్బందిపెడుతుండటాన్ని నిరసిస్తూ "నిజం గెలవాలి"పేరుతో చిత్తూరుజిల్లాలో చేపట్టిన కార్యక్రమం రెండవరోజు గురువారం సాయంత్రం తిరుపతి-రేణిగుంట రోడ్డులోని ఓ స్థలంలో సభా వేదిక నుండి మహిళలతో ముఖాముఖి కార్యక్ర మంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి చంద్రబాబును జైల్లో పెట్టిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిన ఆయనపై ఉన్న నమ్మకంతోనే రాష్ట్ర ప్రజలేగాక ఇతర రాష్ట్రాల్లో ఉన్న టిడిపి అభిమా నులు, ప్రజలు. విదేశాల్లో వున్న తెలుగుప్రజలు కూడా రోడ్లపైకి వచ్చి పోరాడుతున్నారన్నారు. ఎప్పుడూ కుటుంబసమేతంగా తిరుమలకు వచ్చి వెళ్లేవాళ్లమని, నిన్న మాత్రం ఒంటరిగా తిరుమలకు వెళ్లాల్సి వచ్చిందని మదనపడ్డారు. చంద్రబాబు అరెస్టుతో మా కుటుంబ సభ్యులం నాలుగు దిక్కు లుగా విడిపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. మనవడు దేవాన్ష్‌ను చూసి 48రోజులైందని ఆవేదన భరిత స్వరంతో తెలిపారు.

**పరిశ్రమలను వెళ్లగొడుతున్నారు:**

రాష్ట్రంలో విభజన ఆంధ్రప్రదేశ్ ఏర్పాటైన తరువాత ఐదేళ్లు అధికారంలో ఉండి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు రాయలసీమ ప్రాంతానికి అనేక పరిశ్రమలు తీసుకువచ్చారని, రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి చేయాలనే తపన పడేవారని, రోజుకు 3-4 గంటలు మాత్రమే నిద్రపోయేవారన్నారు. తామంతా వారిస్తే ఆయన దీని ఫలితాలు మీరూ గమనిస్తారని అనేవారని అన్నారు. ఈ ప్రభుత్వం పెట్టే బాధలు తట్టుకోలేక రాష్ట్రానికి రావల సిన కంపెనీలు పక్క రాష్ట్రాలకు తరలి ≫2

# చంద్రబాబు స్కిల్‌స్కాం బెయిల్‌పై నేడు విచారణ

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న చంద్రబాబు మధ్యంతర బెయిల్ కోసం దాఖలు చేసిన పిటిషన్‌పై దసరా సెలవుల ప్రత్యేక బెంచి ఈనెల 27న విచా రణ జరుపనున్నది.శుక్రవారం ఈ పిటిషన్‌తో పాటు అనుబంధ పిటిషన్లు విచారణ ప్రత్యేక బెంచి విచారణ చేపడుతుంది.న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప్ బెంచ్ ముందు శుక్రవారం 8వ కేసుగా ఈ బెయిల్ పిటిషన్ విచారణ జాబితాలోకి వచ్చింది.స్కిల్ స్కాం కేసులో ఎసిబి కోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు. ఈ నెల 19న హైకోర్టు ఈ పిటిషన్‌పై విచారణ జరిపి వెకేషన్ బెంచ్ ముందుకు వాయిదా వేసింది. చంద్రబాబుకు సంబంధించిన వైద్య నివేదికలను ఈ నెల27 నాటికి విచారణకు కోర్టు ముందుంచాలని హైకోర్టు రాజమహేంద్రవరం కేంద్ర కారాగార అధికారులను ఆదేశించింది.

**చంద్రబాబుకు అత్యవసరంగా బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్**

స్కిల్‌స్కాం కేసులో చంద్రబాబుకు అత్యవసరంగా బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్‌ను ఆయన న్యాయవాదులు దాఖలు చేసారు.చంద్రబాబు కుడికంటికి అత్యావసరంగా కాటరాక్ట్ ఆపరేషన్ చేయాల్సి ఉందని వైద్యులు చెబుతున్నారని పిటిషన్‌లో వివరించారు. చంద్రబాబుకు 3 నెలల కితం ఎడమ కంటికి ఐఒఎల్ జరిగిందని, ఇప్పుడు జరగాల్సి వుందని, ఇందుకు వీలుగా బాబుకు బెయిల్ ఇవ్వాలని ఆయన న్యాయవాదులు బెయిల్ పిటిషన్‌లో కోరారు.






## కొత్త మార్గాలద్వారా ఆదాయం వృద్ధి

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అండగా నిలిచే విధంగా రాష్ట్రానికి పూర్తి స్థాయిలో ఆదాయ వనరులను వృద్ధి చేసుకో వాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. పేదరిక నిర్మూలనలో కీలకంగా మనం చేపడుతున్న సంక్షేమాభివృద్ధి పథకాలకు తోడుగా మరిన్ని కార్యక్రమాలకు అమలులోకి రావాలన్నారు.ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ స్థిరపడాల న్నారు. ఆదాయ వనరులు పెంచుకునే దిశలో అవి నీతికి తావులేకుండా పారదర్శక విధానాలను అమలు చేయాలన్నారు. కొత్త వ్యూహాలు,మార్గాల ద్వారా ఆదాయ వనరులను పెంచుకోవాలని, దీని కోసం వినూత్న సంస్కరణలను తీసుకురావాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండాలని,మున్సిపల్,విద్యుత్ తదితర శాఖల మధ్య సమన్వయం ఉండాలన్నారు. సరైన కార్యాచరణ ద్వారా ప్రజలకు చక్కగా సేవలం దుతాయని, ఆదాయాలు కూడ పెరుగుతాయని సమీక్షలో పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతికి ఆస్కారం ఉండకూడదన్నారు,ఆయా కీలక ప్రభుత్వ శాఖల్లో అంతర్గతంగా ఏమీ జరుగుతందనే విష యంపై అధికారులకు కచ్చితంగా సమాచారం ఉండాలన్నారు.

అంతర్గత అంశాలపై తగిన అవగాహన లేకపోవడం ఉపేక్షించరాని విషయంగా పరిగణించాల్సి వస్తుంద న్నారు. టౌన్‌ప్లానింగ్, సబ్‌రిజిస్ట్రార్, ఎమ్మార్వో, ఎమ్‌డివో, టౌన్‌ప్లానింగ్ కార్యాలయాల్లో అవినీతి మూలాలు ఉండకూడదని, దీనిపై ఫోకస్‌గా ముందుకు వెళ్లాలని సిఎం జగన్ సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద ఎసిబి నెంబరు 14400తో పోస్టర్‌లు ఏర్పాటు చేయాలం టున్నారు. అవినీతిపై ఎవరికి ఫోన్ ≫2



లారీని ఢీకొన్న టాటాసుమో వాహనం

## కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం 'అనంత' జిల్లా వాసులు 13 మంది మృతి

### దసరా పండుగకు వచ్చి వెళ్తుండగా దుర్ఘటన

**గోరంట్ల,అక్టోబరు 26,ప్రభాతవార్త:** కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చిక్‌బళ్లాపూర్ దగ్గర ఓ టాటా సుమో లారీని ఢీకొన్న ఘట నలో 13 మంది దుర్మరణం చెందగా చిక్‌బళ్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చిక్‌బళ్లాపూర్ మొబైల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గురువారం తెల్ల వారు జామున రోడ్డు ప్రక్కన అగి ఉన్న లారీని టాటా సుమో ఢీకోనడంతో టాటా సుమోలో ఉన్న 13 మంది ప్రయాణిస్తుండగా ప్రమాదంలో 13 మంది మృత్యువాత పడినట్లు జిల్లా ఎస్పి తెలి పారు. బెంగళూరు సమీపంలో చిక్కబళ్లాపూర్ శివార్లో బెంగళూరు హైదరాబాద్ జాతీయ రహదారి 44 పై ఉన్న ట్రక్కు లారీని టాటా సుమో ఢీకొన డంతో మృత్యువాత పడినట్లు వారు తెలిపిన వివ రాల మేరకు...తెల్లవారుజామున పొగమంచు బాగా ఉండటంతో డ్రైవర్ లారీని గమనించకపోవడంతో ఈ ప్రమాదం జరిగి ఉండచ్చుని చిక్‌బళ్లా పూర్ ఎస్పీ డిఎల్ నగేష్ తెలిపారు. మర ≫2



గురువారం షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

# షిర్డీ ఆలయంలో ప్రధాని మోడీ

## మహారాష్ట్రలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

**ముంబయి, అక్టోబరు 26:** ప్రధాని నరేంద్రమోదీ గురువారం మహారాష్ట్రలో పర్యటించారు. ప్రసిద్ధ షిరిడీ సాయిబాబా మందిరంలో పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద దర్శన్ క్యూ కాంప్లెక్స్‌ను ఆరంభించారు. ఈ పర్యటనలో ఆయన వెంట మహారాష్ట్ర గవర్నర్ రమేశ్ బైస్, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఉన్నారు.

ఈ సందర్భంగా అహ్మద్‌నగర్ జిల్లాలోని నిల్వండే డ్యామ్‌కు జల పూజచేశారు. ఆ తర్వాత డ్యామ్ ఎడమకాలువను ప్రారంభించారు. 85 కి.మీ. మేర పొడవైన ఈ కాలువ వల్ల 182 గ్రామాలు లబ్ధి పొందనున్నాయి. అలాగే నమో షెత్కారీ మహాసన్మాన్ నిధి యోజనను ఆవిష్క రించారు. ఈ పథకం వల్ల మహారాష్ట్రలో 86 లక్షల మంది రైతులు ప్రయోజనం పొందనున్నారు. వైద్య, రవాణా, ఇంధనం, ఇలా పలు రంగాలకు సంబంధించి రూ.7,500 కోట్ల విలువైన ప్రాజెక్టుల ప్రారంభం, శంకుస్థాపన చేశారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వ కేటాయింపులు పెరుగుతున్నాయని ఈ సందర్భంగా ప్రధాని వెల్లడించారు. మహారాష్ట్ర పర్యటన అనంతరం మోదీగోవా వెళతారు. అక్కడ 37వ జాతీయ క్రీడల్ని ప్రారంభిస్తారు. ఆ తర్వాత క్రీడాకారుల్ని ఉద్దేశించి ప్రసంగిస్తారని గోవా ప్రభుత్వం వెల్లడించింది. గోవా మొదటిసారి జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ క్రీడలు అక్టోబరు 26 నుంచి నవంబరు 9 వరకు జరగనున్నాయి.

# పేదల దండయాత్ర

>> నిలబెట్టుకున్న విషయాన్ని చెప్పాలన్నారు. రాష్ట్రానికి, ప్రతి ఇంటికి జరిగిన మంచిని తెలపాలన్నారు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ముమ్మురు చేస్తామన్నారు. డిసెంబర్11 నుంచి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జనవరి15 వరకు ఆడుదాం, ఆంధ్రా క్రీడా సంబురంజరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులను గుర్తిస్తామన్నారు. భారతలో ఫైనల్ ఏపీ పరిస్థితి రావాలన్నారు, ప్రభుత్వం నిర్వహించే క్రీడా సంబురం ఇదన్నారు. విజేతలు రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటారు. జనవరి1వ తేదీ నుంచి పెన్షన్ పెంపు కార్యక్రమం ఉంటుంది. ఇచ్చినమాటప్రకారం రూ.3000 పెన్షన్ పెంపు అందిస్తామన్నారు. అవ్వా తాతలు, వితంతువులకు రూ.మూడు వేల పెన్షన్ను వచ్చే జనవరి నుంచి ఇస్తున్న మాట ప్రకారం ఇస్తామన్నారు. నెలకు రూ.2వేల కోట్లు భారం చిరునవ్వుతో భరిస్తున్నామన్నారు. జనవరి10 నుంచి జనవరి20వరకు వైఎస్సార్ చేయూత అందిస్తామన్నారు. రూ.19వేలకోట్లు చేయూత ద్వారా అందిస్తున్నామన్నారు. జనవరి 10 నుంచి జనవరి 20 వరకు వైఎస్సార్ చేయూత తను అందిస్తున్నామన్నారు. రూ.19వేల కోట్ల చేయూత ద్వారా అందిస్తున్నారు. జనవరి 20 నుంచి 30వరకు వైఎస్సార్ ఆసరా ఇవ్వనున్నామన్నారు, ఇప్పటికే మూడు దఫాలుగా ఆసరా ఇచ్చామన్నారు. పొదుపు సంఘాలకు మొత్తంగా రూ.31వేలకోట్లు అందిస్తున్నా మన్నారు. రాష్ట్రం మళ్లీ తమ ప్రభుత్వమే వస్తుందని, ప్రజలను నమ్ముకున్నాం, వారికిచ్చిన వాగ్దానాలన్నిటిని నెరవేర్చాం కాబట్టే ఇంత నిర్భయంగా, ధీమా ఈ విషయం చెబుతున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వైఎస్సార్సీపీ తప్ప ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న పార్టీ దేశంలోనే లేదన్నారు.2018లో ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో అధికారం ఇచ్చారన్నారు.వారి ఆశల మేరకు పాలన అందించామన్నారు.ప్రజలు మనలను ఈ సారి ఎన్నికల్లో గతంలో కన్నా ఘన విజయం అందిస్తారని తెలిపారు. పరిపాలన వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశలో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామన్నారు. 53 నెలలుగా ప్రజలకు తొలి సేవకుడిగా బాధ్యతగా వ్యవహరించానన్నారు. అధికారం బాధ్యతను ఇచ్చిందన్నారు. మన ప్రభుత్వం సువర్ణాక్షరాలతో లిఖించేలా పాలన అందించామన్నారు. మూడు ప్రాంతాల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ మూడురాజధానుల ఏర్పాటు చేస్తామన్నారు. వైఎస్సార్సీపీ తప్ప ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్న నమ్మకంతోనే ప్రజల ముందుకు వెళ్తున్నామన్నారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ క్షేత్రస్థాయి నుంచి ఎంఎల్‌ఏల వరకు ప్రజాప్రతినిధులు, పార్టీనేతలు, ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా సిఎం జగన్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీ కార్యకర్తలంతా నా కుటుంబ సభ్యులేనన్నారు. 52 నెలల పాలనలో వ్యవస్థలో అనేక మార్పులు తీసుకువచ్చామన్నారు. గ్రామ స్థాయిలోనే సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చామన్నారు. ప్రతి 50 ఇళ్లకు ఒకరు ఉండేలా వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చామన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా 99శాతం హామీలను నెరవేర్చామన్నారు.

వైఎస్ జగన్ అంటే మాట నిలబెట్టుకుంటాడని నిరూపించుకున్నామన్నారు. వ్యవస్థలోగాని, పాలనలోగాని ఇన్నిమార్పులు తెచ్చిన పార్టీలేదన్నారు. ప్రతిపక్షంలో వైఎస్సార్సీపీ మేనిఫెస్టోతో ప్రజల వద్దకు వెళతామన్నారు. మార్చిలో ఎన్నికలకు సన్నద్ధమవుదా మన్నారు. వైఎస్సార్సీపీ శ్రేణులంతా గ్రామ స్థాయి నుంచే మమేకమవ్వాలన్నారు. నేతలు, కార్యకర్తలు కలిసి కట్టుగా అడుగులు వేయాలన్నారు. రాబోయేది పేదవాడికి, పెత్తందార్లకు మధ్య యుద్ధ మన్నారు.



విజయదశమి రోజున పలువురు మంత్రులు, సైనికాధికారులతో భేటీ అయిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

### జనసేన-టిడిపి ఉమ్మడి ఎన్నికల ప్రణాళికకు

# వైఎస్సార్సీ గట్టి ఝలక్!

**విజయవాడ.,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో పవన్ జనసేన. టిడిపిలు కలిసి నవంబరు 1 ఉమ్మడి ఎన్నికల ప్రణాళికను అమలు చేస్తామని ప్రకటించాయి. 160 వాగ్దానాలు, రోజులు, సీట్లు అనే రీతిలో ఆ పార్టీలు ప్రచారం చేస్తున్నాయి. ఒక రకంగా జనసేన కూటమికి జనసేన నాయకత్వం వహించే దిశలో అడుగులు వేస్తున్నారు. ఈ పార్టీ నవంబరు1 మ్యానిఫెస్టోకు దీటుగా ఇప్పుడున్న సంక్షేమ కార్యక్రమాలను అధికార పార్టీ ప్రజలకు వివరిస్తునే, 160 రోజుల్లో ఎన్నికల వాగ్దానంలో అమలు చేయాల్సిన 3శాతం హామీలను వివరిస్తుంది. జనసేన నేత ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునీక విద్య వద్దనడం, యూట్యూబ్‌చూస్తే అందరికి ఇంగ్లీషు వస్తుందనడం, గ్రామ వాలంటీర్లపై వెనక్కి తగ్గకుండా సంక్షేమ పథకాలు ఎత్తివేయాలనడం వంటి అంశాలను ఫోకస్ చేస్తుంది. టిడిపి-జనసేన ఇబ్బందిపెట్టే ప్రచార అస్త్రం అందుబాటులోకి తీసుకుని వస్తోంది. వైకాంగ్రెస్ సామాజిక సాధికార యాత్రల్లోను పవన్ ప్రభుత్వం అభివృద్ధి పథకాలుపైచేసిన కామెంట్స్, అమరావతి ఇళ్ల స్థలాలను పేదలకు కేటాయించడంపై వ్యంగ్యాస్త్రాలకు అడ్డకట్టవేసే వ్యూహం అమలు చేస్తోంది.

# ఆదాయం వృద్ధి

>> చేయాలో ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద, గ్రామసచివాలయాల వద్ద సమాచారం అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్రంలో దేశంలో ఎక్కడాలేని రీతిలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. వీటి అమలుకు అడ్డంకులు లేకుండా ఉండాలంటే ఖచ్చితంగా ప్రభుత్వానికి ఆదాయాన్ని అందించే శాఖల్లో అవినీతి, అక్రమాలకు తావులేకుండా పారదర్శకత ఉండాలని ప్రభుత్వం అభిప్రాయపడుతుంది. ప్రభుత్వం ఆదాయ వనరులను సమకూర్చుకునే మార్గంలో పలు కీలకచర్యలు తీసుకుంటుందన్నారు. అవినీతికి పాల్పడుతూ, లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ కేసుల్లోకూడా దిశ చట్టం మాదిరిగానే నిర్దిష్ట సమయంలో చర్యలు తీసుకునేలా ఉండాలన్నారు. రాష్ట్రానికి ఆదాయ వనరులు అందించే శాఖలపై సిఎం జగన్ సమీక్షను నిర్వహించారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోకి నకిలీ చలాన్లు ఎలా వచ్చాయని, ఏసిపి దాడులు చేస్తే తప్ప ఈ వ్యవహారం వెలుగులోకి రాలేదన్నారు. గ్రామ సచివాలయాల ఉద్యోగులకు సంబంధించి క్షేత్రస్థాయి నుండి ఇంటిలిజెన్స్ సమాచారాన్ని తెప్పించుకోమని, అవినీతిని నిర్మూలించడానికి సరైన ఎస్‌ఓపీలను తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు. కేవలం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే కాదు, అన్ని కార్యాలయాల్లో చలానాల చెల్లింపు ప్రక్రియలను పరిశీలన చేయాలని ఆదేశించారు. మీ-సేవల్లో పరిస్థితులపై కూడ పరిశీలన చేయాలని సిఎం ఆదేశించారు. కనీసంగా వారం-పది రోజులకు ఒకసారి అధికారులు సమావేశం కావాలన్నారు. ఆదాయవనరులు, పరిస్థితులపై సమీక్ష చేయాలని ఆయన ఆదేశించారు. మద్యం అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకోవాలని ఆయన అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. అవినీతి విషయంలో ఎవ్వరిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేసారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యనిర్వాహక వ్యవస్థలో జవాబుదారీతనంతో పాటు పారదర్శకత, నిబద్ధత ఉండాలని స్పష్టీకరించారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:26/10/23

DAY - SINGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 374685
2nd Prize Rs.7000/- 61181
3rd Prize Rs.3500/-
01813 23454 32571 37608 42728
46839 50791 62789 69558 80713
4th Prize Rs.200/-
0595 1308 4016 4958 5212 7553 7936
9222 9679 9935
5th Prize Rs.100/-
0280 0606 1323 2330 5295 6386 6680
8350 9577 9930
6th Prize Rs.50/-
0252 2053 3657 4642 5982 7519 8960
0537 2161 3783 4680 6006 7687 8984
0647 2162 3873 4739 6031 7865 9162
0654 2227 3973 5065 6043 7871 9261
0758 2260 3987 5125 6447 7884 9513
0775 2314 4162 5139 6509 8237 9515
0949 2489 4174 5154 6671 8289 9584
1161 2526 4214 5164 6691 8322 9594
1396 2575 4230 5234 6918 8358 9731
1665 2609 4254 5457 7016 8444 9791
1745 2823 4281 5500 7118 8480
1775 3172 4298 5588 7147 8537
1814 3291 4311 5854 7180 8591
1829 3292 4480 5890 7221 8593
1972 3380 4621 5973 7430 8736

DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 223341
2nd Prize Rs.7000/- 57037
3rd Prize Rs.3500/-
01232 29335 29349 43717 45564
59325 76562 86503 91029 98429
4th Prize Rs.200/-
2041 2363 2494 3834 5685 7666 7879
8874 8916 9188
5th Prize Rs.100/-
1332 2056 2132 3046 4896 5150 6204
7203 7850 9250
6th Prize Rs.50/-
0056 0939 2224 3800 5451 6799 8599
0081 1003 2298 3887 5531 7127 8790
0143 1071 2374 3969 5556 7199 8840
0180 1107 2448 4238 5677 7316 9184
0205 1158 2648 4305 5703 7381 9303
0251 1195 2667 4347 5756 7708 9388
0393 1292 2676 4355 5769 7733 9607
0423 1350 2851 4455 5940 8020 9640
0542 1445 2882 4480 6053 8105 9717
0602 1485 2886 4941 6126 8337 9914
0618 1505 3093 5015 6135 8389
0620 1754 3171 5163 6146 8449
0648 1774 3506 5196 6383 8456
0800 1953 3668 5211 6423 8493
0847 2219 3786 5270 6609 8568

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:26/10/23

DAY - ROSA SERIES Dr No:210
1st Prize Rs.100000/- 938970
2nd Prize Rs.7000/- 63321
3rd Prize Rs.3500/-
13659 26234 31151 36064 41136
65377 69602 69962 72679 76947
4th Prize Rs.200/-
1695 3686 4751 5637 5936 6403 8075
8091 9738 9750
5th Prize Rs.100/-
3316 4139 4598 5332 5551 6446 6741
9609 9643 9647
6th Prize Rs.50/-
0396 1817 3493 4415 5692 7356 8728
0478 1942 3529 4421 5849 7398 8864
0530 1949 3583 4422 5867 7400 8876
0652 2010 3669 4471 5959 7437 8943
0713 2510 3730 4586 6143 7588 8982
0724 2620 3821 4800 6411 7983 9059
0872 2677 3841 5053 6439 8005 9065
0898 2686 4030 5154 6518 8029 9132
0937 2940 4163 5168 6542 8196 9417
0957 3011 4183 5224 6833 8214 9799
1125 3099 4203 5324 6919 8344
1134 3116 4310 5342 7035 8353
1172 3134 4325 5441 7128 8399
1340 3244 4331 5514 7286 8472
1605 3399 4414 5684 7307 8707

DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 656594
2nd Prize Rs.7000/- 25204
3rd Prize Rs.3500/-
19586 37774 39140 55809 63129
70341 75914 76713 82892 86758
4th Prize Rs.200/-
1285 2162 2691 3716 5455 6413 7820
8125 8363 9959
5th Prize Rs.100/-
1645 2157 2198 2341 4983 6046 7146
8449 9545 9711
6th Prize Rs.50/-
0042 1273 2993 4130 5785 7001 8945
0152 1299 3007 4188 5973 7171 9034
0204 1314 3059 4213 6030 7195 9077
0273 1395 3071 4409 6142 7427 9221
0276 1424 3159 4485 6152 7482 9401
0292 1534 3230 4608 6203 7685 9510
0333 1918 3540 4615 6245 7779 9565
0568 2024 3579 4821 6299 8035 9651
0708 2095 3583 5060 6366 8055 9802
0906 2106 3656 5142 6443 8135 9921
0957 2107 3717 5243 6454 8410
1062 2131 3780 5409 6571 8441
1091 2269 4024 5554 6639 8480
1095 2380 4045 5575 6777 8912
1133 2619 4095 5678 6958 8923

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:26/10/23

DAY - THANGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 134402
2nd Prize Rs.7000/- 64221
3rd Prize Rs.3500/-
03624 07547 08564 41718 53372
61132 68640 72459 97067 99454
4th Prize Rs.200/-
0069 0404 1714 1809 2693 6292 6964
7705 7889 9604
5th Prize Rs.100/-
0953 2825 3959 4994 5693 5703 6053
8008 8525 9249
6th Prize Rs.50/-
0144 1612 3192 4749 6327 7851 9155
0178 1676 3199 4797 6542 7939 9291
0432 1979 3477 4888 6653 8033 9357
0464 2047 3535 5129 6658 8063 9429
0544 2208 3578 5182 6688 8226 9539
0634 2294 3670 5184 6954 8260 9602
0877 2366 3690 5263 7070 8324 9753
0977 2501 3861 5336 7076 8403 9854
0986 2613 3913 5449 7137 8410 9921
1310 2649 4188 5494 7228 8488 9997
1329 2711 4295 5542 7237 8643
1389 2923 4403 5598 7778 8785
1405 2978 4452 5626 7803 8871
1493 3019 4551 5795 7812 8874
1539 3183 4711 6205 7832 8914

DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.50000/- 513858
2nd Prize Rs.7000/- 43042
3rd Prize Rs.3500/-
02233 11441 22931 36627 44231
60431 83901 86471 97557 99805
4th Prize Rs.200/-
0705 2570 3076 3239 3368 3395 4586
5874 7979 9321
5th Prize Rs.100/-
1260 1597 2436 2831 3555 3681 3739
5071 6300 7627
6th Prize Rs.50/-
0128 1511 3633 5073 6277 7482 8474
0224 1567 3678 5091 6342 7768 8719
0305 1658 3924 5178 6423 7811 8936
0309 1880 3948 5200 6435 7834 9003
0619 2272 3973 5272 6453 7874 9149
0662 2438 4063 5385 6577 7893 9253
0840 2622 4313 5428 6668 7982 9337
0866 2775 4353 5611 6759 8097 9424
0981 2843 4401 5618 6869 8116 9541
1087 2857 4429 5706 7214 8118 9854
1094 3205 4584 5777 7232 8313
1099 3266 4616 5856 7246 8356
1175 3299 4728 5890 7288 8382
1243 3464 4901 6079 7289 8385
1296 3465 5033 6270 7301 8444

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:26/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210
1st Prize Rs.50000/- 858305
2nd Prize Rs.7000/- 42732
3rd Prize Rs.3500/-
29848 32867 52435 57769 68775
71221 73150 74405 75501 81612
4th Prize Rs.200/-
0765 1045 1111 1521 5336 6629 6813
8122 8207 9585
5th Prize Rs.100/-
0221 0888 3278 4840 6289 6935 7820
7935 8022 8839
6th Prize Rs.50/-
0454 1761 2890 4519 5660 7367 8835
0500 1769 2985 4567 5673 7573 8838
0665 1919 3141 4665 5952 7685 8910
0808 2027 3260 4770 6101 7895 8916
0829 2048 3336 4805 6198 7926 9149
0852 2119 3389 4808 6246 7957 9292
0960 2191 3400 4876 6311 8026 9446
1058 2295 3447 4934 6605 8042 9457
1156 2333 3555 4948 6671 8268 9498
1220 2476 3699 5039 6673 8295 9973
1336 2521 3756 5048 6736 8317
1430 2723 4155 5181 6833 8379
1475 2728 4185 5229 6930 8427
1510 2739 4221 5528 7103 8474
1535 2806 4258 5653 7184 8820

DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 965811
2nd Prize Rs.7000/- 71315
3rd Prize Rs.3500/-
07223 16396 20035 24632 45494
45513 53985 77576 82387 90712
4th Prize Rs.200/-
0423 1072 1779 3134 4874 5514 6654
7411 8158 8823
5th Prize Rs.100/-
0273 1584 2108 2587 3646 5657 6791
8199 8595 9613
6th Prize Rs.50/-
0018 1483 3275 4338 6224 7844 9379
0058 1705 3312 4485 6274 7962 9438
0140 1913 3357 4626 6389 8037 9465
0310 1925 3489 4755 6395 8113 9558
0312 2156 3511 4787 6466 8151 9679
0393 2197 3516 4801 6574 8233 9849
0400 2256 3545 4884 7194 8269 9850
0428 2349 3628 5313 7215 8283 9902
0928 2438 3703 5588 7269 8420 9940
0942 2723 3752 5955 7350 8634 9956
1030 2741 3802 5970 7383 9059
1083 2811 4000 5999 7415 9079
1135 3112 4193 6067 7662 9103
1189 3145 4283 6069 7687 9173
1435 3273 4314 6134 7767 9246

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:26/10/23

DAY - KUMARAN SERIES Dr No:210
1st Prize Rs.50000/- 164650
2nd Prize Rs.7000/- 45205
3rd Prize Rs.3500/-
09341 14549 20561 30543 59837
65357 65731 65937 76914 93123
4th Prize Rs.200/-
0509 0753 1816 2436 2697 4100 4748
5888 6410 9163
5th Prize Rs.100/-
1773 3333 4273 4668 5534 6206 6907
8110 8221 9929
6th Prize Rs.50/-
0157 1881 3117 4181 5314 6680 7964
0326 1897 3154 4271 5395 6711 8132
0330 1929 3303 4276 5544 6820 8150
0451 2226 3305 4396 5628 6913 8252
0466 2255 3336 4578 5655 6915 8727
0505 2411 3406 4617 5707 7007 8929
0657 2503 3575 4623 5781 7037 9176
0690 2666 3739 4729 5855 7193 9291
0776 2700 3786 4770 5927 7229 9544
0882 2928 3813 4901 6113 7371 9705
1329 2937 3851 4948 6127 7378
1393 2959 3949 4991 6213 7461
1448 2991 3967 5049 6352 7602
1534 3062 4108 5233 6433 7780
1729 3081 4180 5257 6650 7894

DAY - VISHNU SERIES Dr No:210
1st Prize Rs.50000/- 757672
2nd Prize Rs.7000/- 54126
3rd Prize Rs.3500/-
05319 28063 31704 36237 40071
50192 53757 57863 67754 71227
4th Prize Rs.200/-
0966 1912 2006 5114 6062 6197 7852
9123 9405 9510
5th Prize Rs.100/-
1861 2162 4017 4440 4983 5283 6488
6552 7557 8140
6th Prize Rs.50/-
0309 1619 3308 4922 6039 7379 8542
0338 1644 3413 4934 6151 7459 8582
0396 1775 3432 4987 6320 7467 8808
0451 1883 3452 4998 6345 7526 9111
0476 1884 3480 5082 6401 7563 9124
0537 2091 3656 5111 6564 7666 9137
0559 2105 3696 5128 6708 7890 9139
0758 2169 3736 5232 6917 7913 9204
0895 2202 4031 5287 7013 8010 9289
0943 2534 4086 5315 7061 8025 9735
1038 2675 4115 5335 7072 8155
1166 2810 4425 5655 7102 8187
1425 2924 4504 5756 7152 8314
1445 3072 4546 5886 7204 8327
1485 3187 4618 5892 7375 8489

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:26/10/23

SWARNALAXMI SERIES Dr No:210
1st Prize Rs.50000/- 436525
2nd Prize Rs.7000/- 93352
3rd Prize Rs.3500/-
25248 25366 36236 47314 58161
58894 69191 69872 82248 82520
4th Prize Rs.200/-
2209 3214 4330 5469 5912 6240 6588
6896 8612 9547
5th Prize Rs.100/-
0324 1656 2335 2797 3312 3607 4902
6320 6558 8691
6th Prize Rs.50/-
0006 1692 2875 4500 6845 8031 9240
0019 1822 2991 4709 6931 8132 9402
0189 1940 3118 4856 7116 8315 9416
0247 1983 3121 5002 7198 8374 9421
0271 2092 3134 5008 7350 8519 9490
0403 2185 3227 5224 7437 8608 9562
0690 2232 3473 5329 7483 8652 9607
0724 2374 3636 5611 7557 8794 9654
0873 2378 3660 5656 7597 8811 9674
0969 2444 3723 5742 7679 8917 9921
1068 2601 3763 5950 7800 8918
1143 2614 3884 5952 7802 9104
1144 2675 3924 6034 7890 9108
1229 2758 4041 6143 7960 9120
1279 2805 4202 6254 7967 9152

DAY - LION SERIES Dr No:69
1st Prize Rs.50000/- 681889
2nd Prize Rs.7000/- 57983
3rd Prize Rs.3500/-
13608 24634 35571 46438 57334
68885 79103 81205 92465 92956
4th Prize Rs.200/-
0900 1183 1490 3016 3678 3831 5668
6354 8008 9514
5th Prize Rs.100/-
0115 1186 2425 2643 2739 5279 7106
8288 8939 9325
6th Prize Rs.50/-
0322 1448 2840 4409 5438 7096 8993
0342 1468 2986 4464 5457 7222 9114
0521 1549 3079 4500 5661 7349 9252
0555 1790 3124 4517 5683 7416 9424
0674 1811 3133 4712 5761 7483 9499
0693 1858 3150 4737 5819 7551 9523
0710 1962 3185 4785 6452 7735 9722
0789 2131 3403 4895 6572 7832 9737
0853 2229 3584 5028 6594 8238 9873
0989 2232 3734 5099 6686 8388 9962
1088 2356 3821 5121 6743 8490
1198 2364 3834 5210 6787 8491
1411 2630 3864 5215 6986 8571
1426 2673 4121 5251 6998 8832
1447 2749 4345 5270 7047 8872

# గాజాపై భూతల మెరుపుదాడి.. లక్ష్యాలను ఛేదించి తిరిగి వచ్చిన ట్యాంకులు!

**రఫా, అక్టోబరు 26 :**గాజాపై దండయాత్ర చేసేందుకు సిద్ధంగా ఉన్న ఇజ్రాయెల్ అందుబాటులోని లక్ష్యాలపై స్వల్పస్థాయిలో మెరుపు దాడులు చేస్తోంది. ఈ క్రమంలో ఇజ్రాయెల్ ట్యాంకులు గాజాలో చొరబడి.. తిరిగి వెనక్కి వచ్చాయి. గాజాపై దండయాత్ర చేసేందకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్న ఇజ్రాయెల్.. ఆ దిశగా మెల్లగా అడుగు ముందుకు వేసింది. ఉత్తర గాజాలోని పలు ప్రాంతాలపై బుధవారం అర్ధరాత్రి స్వల్పస్థాయిలో భూతలదాడి చేసింది. హమాస్‌కు సంబంధించిన మొత్తం 250 స్థావరాలపై బుధవారం దాడుదు చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ దళం పేర్కొంది.

మౌలిక సదుపాయాలు, కమాండ్‌సెంటర్లు, సొరంగాలు, రాకెట్ లాంచర్లే లక్ష్యంగా ఇవి జరిగాయని తెలిపింది. గాజలో ఇంధనం నిండుకు పోయిందని ఐరాస హెచ్చరికలు చేసిన కొన్ని గంటల్లోనే ఈ దాడులు జరగడం గమనార్హం. ఇజ్రాయెల్ సేనలు గాజాపై భూతల దాడులకు దిగడం ఇది రెండోసారి. గాజాలో మిలిటెంట్ల స్థావరాలపైనే దాడులు జరిపినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించి. అత్యధిక జనసాంద్రత కలిగిన గాజాలో పౌర నివాసాల నుంచే ఉగ్ర కార్యకలాపాలు కొనసాగిస్తోందని ఐడీఎఫ్ ఆరోపించింది. నివాసాల మధ్యే రాకెట్ లాంచర్లు ఉన్నట్లు పేర్కొంది. ఈ క్రమంలో మిలిటెంట్ల మౌలిక సదుపాయాలు, యాంటీ ట్యాంక్‌క్షిపణి ప్రయోగ స్థావరాలపై దాడులు చేశామని తెలిపింది.

అయితే, ఈ దాడుల్లో ఇరువైపుల ప్రాణనష్టానికి సంబంధించి ఎటువంటి సమాచారం తెలియరాలేదు. మరోవైపు గాజపై స్వల్పస్థాయి భూతల దాడులకు ఉపక్రమించిన సమయంలో అటు దక్షిణ భాగంలోని ఖాన్ యూనిస్ పట్టణంలోని ఓ నివాస భవనంపై గగనతల దాడి జరిగింది. ఇజ్రాయెల్ వాయూసేన దీన్ని జరిపినట్లు సమాచారం ఈఘటనలో గాయపడినవారందన్నీ స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఆ భవనంలో 75 మంది నివాసమున్నట్లు సమాచారం ప్రాణనష్టాం గురించి తెలియరాలేదు.

ఇదిలా ఉంటే, గాజాపై ఇజ్రాయెల్ జరుపుతోన్న ప్రతిదాడుల్లో ఇప్పటి వరకు 6500 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. అంతకు ముందు హమాస్ ఉగ్రవాదులు జరిపిన మెరుపు దాడుల్లో ఇజ్రాయెల్‌కు చెందిన 1400మంది చనిపోయారు. సుమారు120 మందికిపైగా ఇజ్రాయెల్‌పౌరులు హమాస్ ఉగ్రవాదుల చెరలో బందీలుగా ఉన్నారు.

# 13 మంది మృతి

>> ణించిన వారిలో ఒక చిన్న పాప, ముగ్గురు మహిళలు, 9 మంది పురుషులు ఉన్నారని, మృతులు ఎపిలోని గోరంట్లకు చెందిన వారని, బెంగళూరులోని హోంగసంద్రంలో నివసిస్తున్నారని పోలీసులు తెలిపారు. ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఎనిమిది మంది తీవ్రంగా గాయపడి ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారని, దసరా పండుగకు సొంతురికి వచ్చి మళ్లీ బెంగళూరుకు వెళ్తుంగడా ఈ ఘటన జరిగినట్లు వారు తెలిపారు.

చిక్‌బళ్లాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారు హరిజన నరసింహులు (45) కల్లగేరి గ్రామం, డ్రైవర్ వెంకటనారాయణ(51) నవాబుకోట గ్రామం, ఓబులదేవర చెరువు మండలం, వెంకటసుబ్బమ్మ(48) నవాబుకోట గ్రామం, ఓబులదేవర చెరువు మండలం, మంగళమూర్తి(42) మార్గాని గుంట్ల, కర్నాటక, బోయ వెంకటాద్రి (27) వానవోలు గ్రామం, గోరంట్ల మండలం, బోయ లక్ష్మి (23) వానవోలు గ్రామం, గోరంట్ల మండలం, నేసే అరుణ (38) చౌడేశ్వరి కాలనీ, గోరంట్ల మండలం, సాయి (7) చౌడేశ్వరి కాలనీ, గోరంట్ల మండలం, పవన్ కొత్తచెరువు, సుబ్బమ్మ (66) బెంగళూరు, నారాయణప్ప (50) మరకుంటపల్లి, గొల్ల శాంతమ్మ (37) గొనిపెంట, పెనుగోండ మండలం, గొల్ల రజవర్ధన్ (15), శంకరప్ప, గోనిపెంట పునుగోండ మండలాలకు చెందిన వారు మృతి చెందినట్లు వారు తెలిపారు.

# మళ్లీ మునిగిన 'గండి పోచమ్మ'

>> పట్టడంతో ఆలయం బయటపడింది. దాంతో అధికారులు ఆలయాన్ని శుభ్రం చేయించి దసర ఉత్సవాలతో పాటు భక్తులకు దర్శనం చేసుకునే అవకాశం కల్పించాలని ఏర్పాట్లు చేస్తుండగా ఆకస్మిక వరద కారణంగా 23 తేది నుండి మళ్లి ఆలయం వరద నీటిలో మునిగిపోయింది. డి.రావిలంక నుండి దండంగి గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రహదారిపై సైతం నీరుచేరింది. సీతానగరం వైపు రాకపోకలు నిలిచిపోయాయి. సీతపల్లి వాగుకుసైతం వరద పోటెత్తింది. అలానే కూనవరం వద్ద గోదావరి నదిలో ఇసుక తిన్నెలు కనిపించే ప్రాంతంలో కూనవరం-రుద్రంకోట గ్రామాల మధ్య ఇసుక తిన్నెలు మునిగిపోయాయి. అలానే ఆ వరద ప్రభావంతో పోలవరం వద్ద బ్యాక్ వాటర్ సైతం కొంతమేర పెరగటంతో దేవిపట్నం మండలంలోని గండిపోచమ్మ ఆలయంలోకి నీరు చేరింది. దాంతో అమ్మవారి దర్శనానికి అవకాశం లేకుండా పోయింది. ప్రస్తుతం అమ్మవారి ఆలయం సగభాగం నీటిమునిగిన దృశ్యాన్ని ఫోటోలో చూడవచ్చు.

# తప్పుడు కేసులకు భయపడొద్దు

>> పోతున్నాయన్నారు. గత నాలుగన్నరేళ్లలో రాష్ట్రానికి, రాయలసీమకు వైఎస్సార్సీ ప్రభుత్వం, జగన్ పరిశ్రమలు తీసుకురాలేకపోయారని, ఉన్నవి బయటకు తరిమేశారని తెలిపారు. యువతకు ఉపాధి ఉద్యోగాలు లేవన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితం తిరుపతి ఎస్వీయూనివర్సిటీ నుండే ప్రారంభమైందన్నారు. ఆయన ఆదేశాలతోనే బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్నానని భువనేశ్వరి తెలిపారు. ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం గొప్పతనం ఏంటని ప్రశ్నించుకుంటే....అరెస్టులు, కేసులతో వేధించడం ఇందులోనే రాష్ట్రం నంబర్ 1 స్థానంలో ఉందని ఎద్దేవాచేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వం నుండి స్వాతంత్ర్యం కోసం చేయిచేయి కలిపి అందరూ కలసికట్టుగా పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఆమె అన్నారు. ఎవరూ భయపడవద్దని, కలసికట్టుగా పోరాడుదామని ఆమె గట్టిగా మహిళలతో కలసి పిలుపునిచ్చారు. చంద్రబాబుపై ప్రజల ఆదరణ మరువలేనిదన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా పోరాటం ఆగదని, లోకేశ్ యువగళం త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. ఎన్టీఆర్ నుండి పౌరుషం నేర్చుకున్నామని, రేపటి భవిష్యత్తు కోసం పోరాటాలు తప్పవన్నారు. ఉద్యోగాలు లేక యువత భవిష్యత్తు నాశనమైందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొన్ని నెలల ముందు చంద్రబాబును అక్రమ అరెస్టుచేసి, టిడిపి కేడర్‌ను జగన్ భయపెట్టాలని చూస్తున్నాడని, ప్రజలంతా ఓటును ఆలోచన చేసి వేయండని ఆమె విజ్ఞప్తి చేశారు. నిజం నిలబడాలని ప్రజల ముందుకు వచ్చానని, నిజమే గెలుస్తుందని ఆమె ఆత్మస్థైర్యం వెలిబుచ్చారు.

తిరుపతిలో జరిగిన నిజం గెలివాలి సభకు టిడిపి నాయకులు ఎమ్మెల్సీలు అనురాధ, కంచర్ల శ్రీకాంత్, రాంగోపాల్‌రెడ్డి, నన్నపనేని రాజకుమారి, పనబాక లక్ష్మి, నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, రాష్ట్రపార్టీ నాయకులు తిరుపతి ఇన్‌ఛార్జిలు సుగుణమ్మ, నరసింహయాదవ్, బొజ్జల సుధీర్, హేమలత, హెలిన్, వి.పుష్పావతియాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి, దంపూరి భాస్కర్‌యాదవ్, యువనాయకుడు రవినాయుడు, జనసేన పార్టీ నాయకులు డాక్టర్ హరిప్రసాద్, కిరణ్‌రాయల్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 27-10-2023, శుక్రవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్ల పక్షం
చతుర్దశి తె.4.17, ఉత్తరాభాద్ర ఉ.9.24,
దు.ఉ.8.22-9.09,
2) మ.12.14-1.00
శుభసమయం ఉ.6.30-7.10, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

### వార్తాఫలం

**మేషం :** పనుల్లో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**వృషభం :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగులోకి వస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

**మిథునం :** వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన ఉద్యోగ ప్రాప్తి కలుగుతుంది.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వాహన సౌఖ్యం. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**సింహం :** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. శ్రమకు తగిన ఫలితం.

**కన్య :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**తుల :** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**వృశ్చికం :** చేపట్టిన పనులు ముందుకు సాగవు. ఇంటి బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**ధనుస్సు :** ఆర్థిక పరిస్థితి అనుకూలంగా ఉంటుంది. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

**మకరం :** నూతన ఉద్యోగ, విద్యావకాశాలు పొందుతారు. రుణాలు తీరి ఊరట చెందుతారు.

**కుంభం :** కొత్త విషయాలు తెలుస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు. వాహనసౌఖ్యం.

**మీనం :** సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఫైనాన్స్ స్కీములకు దూరంగా ఉండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బాధితుల కుటుంబాలకు అండగా ఉంటాం..

## -నారా భువనేశ్వరి



మృతిచెందిన వెంకటరమణ కుటుంబానికి రూ.3లక్షల చెక్కును అందిస్తున్న నారా భువనేశ్వరి

**తొట్టంబేడు, అక్టోబరు 26 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు, పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో ఆగిన గుండెల కుటుంబాలను గురువారం నారా భువనేశ్వరి పరామర్శించారు. 'న్యాయం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా గురువారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని తంగేళ్ళపాళెం, కొణతనేరి, కాసరం గ్రామాల్లో ఆమె పర్యటించారు. తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి వారి తల్లి బొజ్జలబృందమ్మ, సతీమణి బొజ్జల రిషితారెడ్డిలు వెంటరాగా బాధితుల ఇండ్లకు వెళ్లి ఓదార్చారు. ఈసందర్భంగా ఆమె చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక గుండెలు ఆగాయి. అలాంటి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత మాపై, పార్టీపై ఉందని ఆమె వివరించారు. బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని భరోసాఇచ్చారు. మండలంలోని తంగేళ్లపాళెం దళితవాడలో నివాసం ఉంటున్న తెలుగుదేశంపార్టీ అభిమాని, క్రియాశీల కార్యకర్త అయిన మోడం వెంకటరమణ (44) కుటుంబానికి తొలుత చేరుకున్న నారాభువనేశ్వరి వెంకటరమణ చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులైన సతీమణి, మాజీ ఎంపిటిసి హేమావతి, కుమారుడు హేమకుమార్, కుమార్తె ఉమరాణిలను పరామర్శించి వారికి తామున్నామంటూ భరోసా కల్పించి రూ.3లక్షలు చెక్కును అందించి ఆమెను ఓదార్చారు. మృతుని కుమారుడు, కుమార్తెల చదువులకు ఎలాంటి ఆటంకం లేకుండా తాము చదివిస్తామని తెలిపారు. కొణతనేరి గ్రామానికి చెందిన గాలి సుధాకర్ నాయుడుకు చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి చెక్కును అందించారు. అనంతరం కాసరం గ్రామంలో మృతిచెందిన పరుచూరు వెంకటసుబ్బయ్యగౌడ్ నివాసానికి చేరుకుని వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారికి చెక్కును అందించారు.

**చెక్కుల పంపిణీ..**

తంగేళ్లపాళెం, కొణతనేరి, కాసరం గ్రామాల్లో చంద్రబాబు అరెస్టును చూసి ఆకస్మికంగా మృతిచెందిన కుటుంబాలకు పార్టీ తరపున ఒక్కొక్కరికి రూ.3 లక్షలు చెక్కును చంద్రబాబునాయుడు సతీమణి నారాభువనేశ్వరి వారి కుటుంసభ్యులకు అందించి పార్టీతరపున ఎలాంటి సాయం కావాలన్నా అందిస్తామని భరోసా కల్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు.

**నాయకులను అనుమతించని సెక్యూరిటీ సిబ్బంది..**

ఉదయం 10.30గంటలకు రావాల్సిన నారాభువనేశ్వరి సుమారు ఒకటిన్నర గంటకు పైగా ఆలస్యంగా రావడంతో నాయకులు ఆమెకోసం వేచి చూశారు. అయితే నాయకులను ఎవ్వరిని అనుమతించకపోవడంతో వారు నిరాశచెందారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి, బొజ్జల బృందమ్మ, బొజ్జలరిషితారెడ్డి, మాజీ ఎంపి పనబాకలక్ష్మి, మాజీ ఎంఎల్ఏలు సత్రవాడ మునిరామయ్య, ఎస్సీవీనాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు, రెడ్డివారిగురవారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గాలిమురళీనాయుడు, సర్పంచ్‌లు చెంచుకృష్ణమనాయుడు, గాలిబాలాజీ నాయుడు, పుత్తూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గాలిభానుప్రకాష్‌రెడ్డి, ఎస్సీవీదిలీప్, ఎస్సీవీ కిరణ్, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు మోహన్‌కిషోర్‌నాయుడు, యువత అధ్యక్షుడు శ్రీధర్‌వర్మ, తిరుపతి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల.ఉష, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, టిఎన్ఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఉమేష్‌రావు, డాక్టర్ పోతుగుంటరాజేష్, సత్రవాడ ప్రవీణ్, గోగినేనిభాస్కర్‌నాయుడు, నారాయణయాదవ్, రాష్ట్ర మహిళా నాయకురాలు రేణుకాదేవి, పార్లమెంటు ప్రధాన కార్యదర్శులు శ్రావణి, భారతీ, రాష్ట్ర కార్యదర్శి లీలావతి, సుమతి, దుర్గ, కుమారి, సునీమా, మల్లీశ్వరి, చంద్రమ్మ, వరలక్ష్మిలతో పాటు జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వినుతకోట, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బస్సు యాత్రలో మాట్లాడుతున్న మంత్రులు

# అనంతలో బస్సు యాత్ర గ్రాండ్ సక్సెస్

**అనంతపురం, అక్టోబరు 26 ప్రభాతవార్త బ్యూరో :** రాయలసీమలోని శింగనమల నియోజకవర్గంలో గురువారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రకు జనంనుంచి మంచి స్పందన లభించింది. బుక్కరాయ సముద్రం మండలకేంద్రంలో బస్సు యాత్రలో భాగంగా వైఎస్సార్సీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ సక్సస్ అయింది. బస్సు యాత్రలో భాగంగా నిర్వహించిన బహిరంగ సభ వేదికపైన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ అగ్రనేతలు, జిల్లా నేతలు ఆసీనులు కావడం గమనించ దగ్గ విషయం. బస్సు యాత్రలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, వైఎస్సార్సీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, పెద్దారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి లాంటి నేతలు హాజరైనా బస్సులోనే ఉండిపోయారు. వారు వేదికపైకి రాలేదు. బుక్కరాయ సముద్రంలో జరిగిన సభలో వేదికపై రాష్ట్ర డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, మంత్రులు గుమ్మనూరు జయరాం, ఉషాశ్రీ చరణ్, రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎంపిలు సురేష్, తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, జిల్లా పరిషత్ ఛైర్మన్ బోయ గిరిజమ్మ, తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లా డుతూ.. గతంలో రాష్ట్రాన్ని ఎందరో నేతలు పాలిం చారని, ఇప్పుడు సీఎం వైఎస్ జగన్ సామాజిక న్యాయం తీసుకొచ్చారని, సంక్షేమ ఫలాలు సామాన్య జనాలకు అందే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. రాష్ట్ర కేబినెట్‌లో 11 మంది బిసిలకు, 5 మంది ఎస్సీలకు మంత్రులుగా స్థానం కల్పించి సీఎం వైఎస్ జగన్ రికార్డు సృష్టించారన్నారు. రాబోయే ఎన్నికల్లో పేదలకు, పెత్తందారులకు సంగ్రామం జరుగుతోందని, ఇప్పుడు తరహాలోనే సామాన్యులకు కూడా సామాజిక న్యాయం జరగా లంటే మళ్లీ సీఎంగా జగన్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.





# సిఐడి కాల్‌డేటా కేసు

## విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబు అరెస్ట్ సమయంలో అక్కడున్న సిఐడి అధికారుల కాల్ డేటా రికార్డుపై దాఖలైన కేసును శుక్రవారానికి విజయవాడ ఎసిబి కోర్టు వాయిదా వేసింది. చంద్రబాబు అరెస్ట్ సమయంలో సిఐడి అధికారులకు ఎవ్వరి నుంచి కాల్స్ వచ్చాయి.ఎవ్వరికి కాల్స్ బయటకు వెళ్లాయనే అంశంపై ఆయన తరపు న్యాయవాదులు ఎసిబి కోర్టులు పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది.అరెస్ట్ చేసే సమయానికి ముందు సిఐడి అధికారులు పలువురిని సంప్రదించారని, ఆ వివరాలు తెలిస్తే అరెస్ట్‌లో కీలక విషయాలు బయటపడతాయని చంద్రబాబు తరపు న్యాయవాది కోర్టు దృష్టికి ఇప్పటికే తీసుకుని వెళ్లారు.దర్యాప్తు సమయంలో కేసుకు సంబంధించి అధికారులు,పలువురిని సంప్రదిస్తుంటారని సిఐడి తరపున న్యాయవాది కోర్టుకు వివరించారు.ఈ విషయంపై కౌంటరు వేసినట్లు తెలిపారు.ఈ పరిణామాల నడుమ ఈ కేసు విచారణ శుక్రవారానికి వాయిదా పడింది.

# రూ.30 వేలు ఇస్తే చుక్కల భూమిని మామూలు భూమి చేస్తా

### రూ. 20 వేలకు ఒప్పుకోలు...ముందుగా రూ. 5 వేలు ఇవ్వడానికి ఒప్పందం

### ఎసిబికి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ జూనియర్ అసిస్టెంటు



**నంద్యాల,అక్టోబరు 26, ప్రభాతవార్త ప్రతినిధి:** చుక్కల భూమిని మాములు భూమిగా తయారుచేసి ఇస్తానంటూ అదికూడ తనకు రూ.30 వేలు ఇస్తే చేస్తానని డిమాండ్ చేయగా చేసేది లేక ఆ పేద రైతు రూ.20 వేలకు ఒప్పుకొని ముందుగా రూ.5 వేలు ఇస్తుండగా ఎసిబి డిఎస్పీ వెంకటాద్రి నేతృత్వంలో అవినీతి చేప అయిన కశెట్టి కిరణ్ కుమార్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న వైనం నంద్యాల జిల్లా రిజిస్ట్రేషన్ అఫీసులో గురువారం చోటుచేసుకుంది. ఎసిబి డిఎస్పీ చెప్పిన వివరాల మేరకు రుద్రవరం మండలం చిత్రేనిపల్లె గ్రామానికి చెందిన చిన్నప్పకు చెందిన 3.20 ఎకరాల భూమి చుక్కల భూమిగా చూపిస్తుండేదని ఆయన చెప్పారు. దీంతో చిన్నప్ప స్పందన కార్యక్రమంలో జూలై 12వ తేదిన కలెక్టరుకు ధరఖాస్తు చేసుకున్నారు. దీనిని సహాజభూమిగా తయారుచేయాలని అదేశాలు జారీచేశారు. దీంతో చిన్నప్ప జిల్లా సబ్ రిజిష్టర్ కార్యాలయానికి వినతిపత్రంతో చేరుకున్నారు. అయితే అక్కడ అఫీసుకువెళ్లిన ప్రతి వ్యక్తిని జలగలాగా పీడిస్తున్న జూనియర్ అసిస్టెంటు కిరణ్ కుమార్ కన్ను చిన్నప్పపై పడిందని డిఎస్పీ తెలిపారు. నీ భూమిని మాములు భూమిగా తయారు చేసి ఇస్తాను రూ.30 వేలు ఖర్చు అవుతుందని చెప్పడం జరిగింది దీంతో పేద రైతు అయిన చిన్నప్ప ఎట్టకేలకు రూ.20 వేలకు ఒప్పుకోవడం జరిగింది. ఆ డబ్బులు తనవద్ద లేక ఇతరుల వద్ద రూ.5 వేలు అప్పుచేసి జిల్లా సబ్‌రిజిష్టర్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆ డబ్బులను తనకు డైరెక్టుగా ఇవ్వవద్దని డ్రైవర్ ప్రకాష్‌రెడ్డి వస్తాడు అతనికి ఇచ్చి పంపాలని కిరణ్‌కుమార్ చిన్నప్పకు సూచించారు.దీంతో చిన్నప్ప మాకార్యాలయాన్ని సంప్రదించడం జరిగిందని డిఎస్పీ చెప్పారు. ఆ రూ.5 వేల డబ్బును రిజిష్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న కూల్‌డ్రింక్‌షాపులో ఇవ్వాలని సూచించడంతో అక్కడ డ్రైవర్‌కు డబ్బులు ఇస్తుండగా అక్కడే మాటువేసిన మేం అతన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని విచారించగా జూనియర్ అసిస్టెంటు అదేశించగా తాను ఈపనిచేశానని ఒప్పుకున్నారని చెప్పారు. దీంతో జూనియర్ అసిస్టెంటును విచారించగా తాను చేసిన తప్పును ఒప్పుకున్నట్లు డిఎస్పీ చెప్పారు. జూనియర్ అసిస్టెంటు కిరణ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు

## -డిప్యూటీ సిఎం అంజాద్ బాషా

**శింగనమల, అక్టోబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్ఆర్సీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల్లో అర్హులందరికీ అవినీతికి, వివక్షతకు తావు లేకుండా పార్టీలకు, కులాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా పేర్కొన్నారు. గురువారం శింగనమల నియోజకవర్గ కేంద్రంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషిని రాష్ట్రంలో బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలకు వివరించేందుకు సామాజిక సాధికారిక బస్సు యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీ తిరుగులేని విజయం సాధిస్తుందన్నారు. అనంతరం మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.. బిసిలంటే బ్యాక్‌వర్డ్ క్యాస్ట్ కాదని, పార్టీలకు బ్యాక్ బోన్ అని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిరూపించారన్నారు. రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అన్ని రకాలుగా న్యాయం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైనాట్ 175 కచ్చితంగా సాధిస్తామని ఆమె తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో 99 శాతం అమలు చేసిన ఘనత దేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు 600 హామీలు ఇచ్చి 6 హామీలు కూడా అమలు చేయలేదని ఆమె తెలిపారు.

# ప్రజా స్పందన లేకే టిడిపి జిమ్మిక్కులు

## అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, అక్టోబరు 26 ప్రభాతవార్త బ్యూరో:** అధికారాన్ని అడ్డు పెట్టుకుని చంద్రబాబునాయుడు ఐదేళ్ల పాలనలో చేసిన అవినీతి బాగోతం వెలుగు చూసి జైలు జీవితం గడుపుతున్నారని చంద్రబాబు అరెస్టు పట్ల ప్రజల నుంచి స్పందన లేకపోవడంతో నిజం గెలవాలి పేరిట టిడిపి నేతలు జిమ్మిక్కులు చేస్తున్నారని, అనంతపురం అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నగరంలోని పవర్ ఆఫీస్, ఖాజా నగర్‌లో నిర్వహించిన హెల్త్ క్యాంపులను ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నాలుగున్నరేళ్ల పాలనలో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజల గడప వద్దకే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన పట్ల అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో వాలంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి కోవిడ్ వంటి విపత్తులో కూడా ప్రజలు ఇబ్బంది పడకుండా సుపరిపాలనను అందించారన్నారు. అందుకు భిన్నంగా గత ఐదేళ్ల టిడిపి పాలన కొనసాగిందని ఆరోపించారు.

ఐదేళ్ల పాలనలో అడుగడుగునా అవినీతి చోటు చేసుకుందని నాటి పాపాలు శాపాలుగా మారి నేడు రోజుకొక అవినీతి ఆధారాలతో సహా బయటికి వస్తోందన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ స్కాంలో పక్కా ఆధారాలు లభించడం, కోర్టులు కూడా వాటిని నిర్ధారించడంతో చంద్రబాబు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అయితే వాస్తవాలను కప్పి పుచ్చుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలలో సానుభూతి పొందేందుకు ఎత్తుగడలువేస్తూ, చంద్రబాబు చేసిన అవినీతి నుంచి ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం టిడిపి నేతలు చేస్తున్నారని విమర్శించారు.

# శ్రీకాకుళానికి చంద్రబాబు చేసిందేమిటి?

## సామాజిక సాధికార బస్సుయాత్రలో మంత్రి ధర్మాన ప్రసాదరావు



గురువారం ఇచ్ఛాపురంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి ధర్మాన

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం), అక్టోబరు 26 ప్రభాత వార్త:** 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లాకు చేసిందేమిటని రాష్ట్ర రెవెన్యూశాఖామంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర మంత్రుల సామాజిక సాధికార న్యాయ బస్సుయాత్ర ప్రారంభమైంది. ఇచ్ఛాపురంలో జరిగిన బహిరంగ సభలో ధర్మాన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం 23 సంస్థలను రాష్ట్రానికి కేటాయించిందని 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాకి కనీసం రెండైనా కేటాయించే అవకాశం ఉన్నప్పటికి శ్రీకాకుళంలో ఒక్క సంస్థ కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు. 32లక్షల ఇళ్లు 12800 కోట్ల రూపాయల వ్యయంతో యజ్ఞంలా ఊళ్లు నిర్మిస్తే కేసులు వేసి అడ్డుకుని సెంటు భూమి ఏ మూలకు సరిపోతుందని ఎద్దేవా చేశారని అన్నారు. ప్రభుత్వంపై విమర్శలకుఅవకాశం లేకపోవడంతో కరెంటు ధరలు పెరిగాయంటూ ఊదరగొట్టడమే తప్పా ఉత్పత్తి మేరకు కాలాగుణంగా ధరలు పెరుగుతాయని అన్ని రాష్ట్రాల్లో కూడా కరెంటు ధరలు పెరిగాయని ఇతర రాష్ట్రాల్లో ధరలు పెరిగినా దానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కారణమంటూ ప్రచారం చేస్తున్నారని అన్నారు. టమాటా ధరలు, ఉల్లిపాయ ధరలు పెరిగినంత మాత్రాన చంద్రబాబు అధికారంలోకి వస్తే ధరలేమైనా తగ్గిస్తారా అని ప్రశ్నించారు. 29 రాష్ట్రాల్లో ఏ ముఖ్యమంత్రి అయినా ధరలు తగ్గించారా అంటూ ప్రశ్నించారు. అభివృద్ధిపై, సంక్షేమంపై విమర్శలు చేసేందుకు వీలు లేకపోవడంతో ఉల్లిపాయ, టమాటా, కరెంటు ధరలు పెరిగాయని మాత్రమే ఎన్నికల ప్రచారంలోకి వస్తారని ప్రతి ఒక్క కార్యకర్త దీనిపై ప్రశ్నించి నిలదీయాలని కోరారు.

మూలతోట పోర్టు నిర్మాణం పనులు శరవేగంగా సాగుతున్నాయని అన్నారు. త్వరలోనే శ్రీకాకుళానికి ప్రపంచంతో అనుసంధానం ఏర్పడుతుందని చెప్పారు. మరో మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ప్రతి ఇంటికి కనీసం లక్ష రూపాయలైనా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమం పేరుతో అందలేదని చెప్పగలరా అంటూ ఛాలెంజ్ చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడులు జిల్లాకు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. కిడ్నీ వ్యాధులపై రీసెర్చ్ చేసేందుకు 200 కోట్ల రూపాయలతో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం పూర్తయ్యిందని మరో 700 కోట్ల రూపాయలతో ఇంటింటికి తాగునీటి పథకం కిడ్నీ బాధిత మండలాలకు చేపడుతున్నారని ఇంత పెద్ద మొత్తంలో ఏప్రభుత్వం అయినా అభివృద్ధి చేసిందా అంటూ ప్రశ్నించారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాలకు పెద్దపీట వేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమన్యాయం చేశారని అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయం వద్ద వాహన పూజ చేసి బస్సుయాత్ర ప్రారంభించారు. నరసన్నపేట వరకు ర్యాలీ నిర్వహించారు. టెక్కలి వద్ద సన్మానం చేసి యాత్ర కొనసాగింది. పలాసలో భోజన విరామం అనంతరం బూరగాం వద్ద నాడునేడు పాఠశాలను పరిశీలించి అనంతరం ఇచ్ఛాపురం చేరుకుంది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖామంత్రి, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ బొత్స సత్యన్నారాయణ, ఉమ్మడి విశాఖ జిల్లా కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు కళావతి, గొర్లె కిరణ్‌కుమార్, కంబాల జోగులు, రెడ్డిశాంతి, ఎమ్మె ల్సీలు దువ్వాడ శ్రీనివాస్, పాలవలస విక్రాంత్, వరుదు కళ్యాణి, నర్తు రామారావు, కుంబ రవి బాబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 29న పాక్షిక చంద్రగ్రహణం

## 28న సాయంత్రం తిరుమల ఆలయం మూసివేత

### భక్తులు సౌలభ్యంగా దర్శనం ప్లాన్‌చేసుకోండి



**తిరుమల, అక్టోబరు 26 ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రగ్రహణం కారణంగా ఈనెల 29వతేదీ ఆదివారం తెల్లవారుజామున 4గంటల వరకు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని మూసివేస్తున్నారు. 28వతేదీ శనివారం రాత్రి 7.05గంటలకు ఆలయ తలుపులు మూసివేయనున్న టిటిడి అధికారులు దాదాపు ఎనిమిదిగంటల పాటు దర్శనాలు కూడా రద్దుచేశారు. 29వతేదీ ఆదవారం తెల్లవారుజామున 3.15గంటలకు ఆలయ తలుపులు తెరుస్తారు. 29వతేదీ తెల్లవారుజామున 1.05 గంటల నుండి 2.22 గంటల మధ్య పాక్షిక చంద్రగ్రహణం పూర్తవుతుంది. ఈ కారణంగా తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనాన్ని 28వతేదీ సాయంత్రం 6గంటలకు మూసివేస్తారు. 29వతేదీ ఉదయం 9గంటలకు తెరుస్తారు. గ్రహణసమయంలో అన్నప్రసాదాలు పంపిణీ ఉండదు. 28వతేదీ సాయంత్రం సహస్రదీపాలంకార సేవ,వికలాంగులు, వయోవృద్ధుల దర్శనాలను టిటిడి రద్దుచేసింది. 28వతేదీ సాయంత్రం నుండి తిరుమల ఆలయంలో దర్శనాలు ఉండవు గనుక భక్తులు అసౌకర్యానికి గురికాకుండా తమ తిరుమల యాత్ర ప్రణాళిక రూపొందించుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది.

కాగా తిరుపతి పరిసరాల్లో ఉన్న టిటిడి అనుబంధ ఆలయాలు తిరుపతి గోవిందరాజస్వామి ఆలయం, తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం, అప్పలాయగుంట ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీనివాస మంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, నాగలాపురం ఆలయాలు కూడా చంద్రగ్రహణం కారణంగా 28న మూతబడుతున్నాయి.

# టిటిడి కార్యాలయాల్లో ఇక ముఖ ఆధారిత హాజరు విధానం

## ఉద్యోగుల్లో క్రమశిక్షణ, పనిసామర్థ్యం పెంపు

**తిరుమల, అక్టోబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిచెందిన ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని అన్ని విభాగాల కార్యాలయాల్లో ఉద్యోగుల హాజరుకు సంబంధించి ముఖ ఆధారిత హాజరు విధానం (ఫేసియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టమ్)అమలవుతోంది. టిటిడిలో పనిచేస్తున్న 8వేలమంది శాశ్వతఉద్యోగులు, 10వేల మందికిపైగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరందరూ వారివారి షిఫ్టులవారీగా విధులకు హాజరవుతుంటారు. ఇప్పుడు వీరందరికీ ముఖ ఆధారిత హాజరును అమలుచేస్తున్నారు. దీనివల్ల ఉద్యోగుల్లో క్రమశిక్షణ, పనిసామర్థ్యం పెరుగుతుందని భావిస్తున్నారు. తిరుమల, తిరుపతిలోని అన్ని టిటిడి కార్యాలయాలతోబాటు విద్యా సంస్థలు, స్విమ్స్,బర్డ్, పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం, పద్మావతి మహిళ వైద్యకళాశాల, సెంట్రల్ ఆస్పత్రి, అశ్వనీ ఆస్పత్రి ఇతరత్రా ఆస్పత్రులు, ఇతర విభాగాల్లోనూ ముఖ ఆధారిత హాజరును అమలుజరగనుంది. ముఖ ఆధారిత హాజరు విధానాన్ని లాంఛనంగా గురువారం ఉదయం



తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రారంభించారు. తొలిరోజే ఈ విధానం వల్ల పలువురు ఉద్యోగులు సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఐటి జిఎం సందీప్‌రెడ్డి, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఉద్యోగులు పాల్గొన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల, నవరాత్రిబ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత రెండురోజుల్లోనే ఉద్యోగుల హాజరుపై ఈ నూతన విధానం అమలుచేయం విశేషం.

# ఉట్టెక్కిన ఉల్లి ధరలు



**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఉల్లి లేనిదే జిహ్వ తృప్తి చెందంటారు. సమవర్తిలా ఈ వంటక వినియోగ ఉల్లి అందరికి అవసరమైన నిత్యావసరవస్తువు.ఈ ఉల్లి ధరలు ఆంధ్రాతో సహా తెలుగురాష్ట్రాల్లో ఆకాశాన్ని అంటుతున్నాయి.గత కొద్ది రోజులుగా నిత్యం ఉల్లి ధరలు పెరుగుతున్నాయి.రిటైల్ మార్కెట్లో సైజుతో పనిలేకుండా ఉల్లిపాయల ధరలు కిలో రూ.60 నుంచి రూ.86 వరకు విక్రయిస్తున్నారు.ఇక సూపర్ మార్కెట్లు, ఇతర మాల్స్‌లో అయితే కిలో నికరంగా రూ.90 వరకు పలుకుతుంది,ఇక రైతు బజారుల్లో సైతం ప్రాంతాల వారిగా ఉల్లిధరలు ఉంటున్నాయి.వీటిలో కిలో ఒక్కింటి ఉల్లి ధర రూ38 నుంచి రూ.46 వరకు పలుకుతుంది.వినియోగదారులకు ఇక్కడ కిలో నుంచి రెండు కిలోల వరకు పరిమితంగా ఇస్తున్నారు.కార్పోరేట్ వాణిజ్యరంగంలో వ్యాపారపరంగా డిమాండ్ ఉన్న చిన్న ఉల్లి ధరలు మధ్యతరగతి కుటుంబాల జీవనానికి తగినట్లుగానే కిలో రూ.100వరకు పలుకుతున్నాయి. సాధారణ పరిస్థితుల్లో అక్టోబరు, నవంబరు నెలల నుంచి ఉల్లిధరలు పూర్తిగా వినియోగదారునికి అనుకూల రీతిలో ఉంటాయి.

అయితే మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వాతావరణ అననుకూల పరిస్థితుల కారణంగా లోడ్ దిగుబడి కాకపోవడంతో ధరలు పెరిగాయంటున్నారు. ఆంధ్రాకు ప్రధాన ఉల్లి ఉత్పత్తిదారుగా ఉన్న కర్నూలులో వాతావరణ అననుకూలత, దసరాసెలవుల ప్రభావం ఉందంటు న్నారు. ఇక్కడనుంచి ఉల్లిఎగుమతులు సరిగ్గా అవసర సమయంలో పండుగ సీజన్‌లో ఆగడం వలన ఈ పరిస్థితి ఏర్పడిందంటున్నారు. మరో వారంలో ఉల్లిధరలు అదుపులోకి వచ్చే అవకాశం ఉందని వ్యవసాయ మార్కెటింగ్ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

వార్త

న్యాయాన్ని, సుఖ సంతోషాల్ని, మనిషిలోని దైవత్వాన్ని అన్నింటినీ యుద్ధం నాశనం చేస్తుంది.

-ఛార్లెస్ సయ్‌సర్

# స్థానిక సంస్థలకు మోక్షమెప్పుడు?

గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామ స్వరాజ్యం లక్ష్యం స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారతరాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు, నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. గ్రామస్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని ఎందరో పెద్దలు వక్కాణించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి అనేక మార్పులు, చేర్పులు, సవరణలు చేశారు. కానీ ఆచరణకు వచ్చేసరికి అవన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. నిధులు, విధులు స్థానికసంస్థలకు అప్పగించడంలో ఈపార్టీ, ఆపార్టీ అనికాదు. ఎవరు అధికారంలో ఉన్నా మోకాలొడ్డుతున్నారనే చెప్పొచ్చు. కొత్త అధికారాల సంగతి దేవుడెరుగు. చట్టంలో ఉన్న అధికారాలు కూడా ఇవ్వకపోవడం అటుంచి రానురాను స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గౌరవమర్యాదలు తగ్గిపోతున్నాయేమోననిపిస్తున్నది. వాస్తవంగా పంచాయతీరాజ్‌వ్యవస్థ అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ పతన అవస్థకు చేరుకుంటున్నదని ఎందరో ప్రజాస్వామ్యవాదులు, రాజకీయనాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారని చెప్పొచ్చు. పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత పటిష్టవంతంగా చేసేందుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని చెప్పుకుంటూనే మరొకపక్క నిధులు, విధులు అప్పగించకుండా స్థానిక సంస్థల ప్రతినిధులను ఉత్సవవిగ్రహాలుగా మార్చారు. అందుకే వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే పార్టీలతో ప్రమేయం లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను అందరూ అంతోఇంతో పాడుబెట్టినవారే. తమ అధికారాలకు, ప్రాబల్యానికి దెబ్బతగులుతుందనే భయమే ఇందుకు ప్రధాన కారణం. అందువల్లనే పంచాయతీరాజ్ వ్యవస్థ బలపడకుండా ఎప్పటికప్పుడు మోకాలొడ్డుతూనే ఉన్నారు. అన్నింటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే ఈ పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారానే రాజకీయప్రవేశం చేసి ఉన్నతస్థాయికి చేరిన కొందరు రాజకీయనాయకులే పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం దురదృష్టకరం. వాస్తవంగా పంచాయతీరాజ్ వ్యవస్థకు సుదీర్ఘ చరిత్ర ఉంది. దాదాపు రెండువేల సంవత్సరాల క్రితం నుండే చంద్రగుప్తుడి కంటే ముందే గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. సాధారణంగా ఆ గ్రామసభల నిర్ణయాలే అమలు చేసేవారు. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరికపు వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదో రూపంలో మనదేశంలో కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ప్రతిపత్తి కల్పించారు. స్వాతంత్య్రం తర్వాత మన నేతలు కూడా ఆవైపు దృష్టిసారించారు. 1952లో మొదటి పంచవర్షప్రణాళికలోనే కేంద్రప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దాదాపు వంద గ్రామాలను సుమారు లక్ష జనాభాతో ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసి సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇలా కొంత కాలం జరిగిన తర్వాత అవిఏమేరకు లక్ష్యసాధనలో గ్రామీణులకు ఉపయోగపడుతున్నాయి? ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు మార్పులు అవసరమా? అవసరమైతే ఎలాంటి మార్పులు చేయాలి? తదితర అంశాలతో అధ్యయనం చేసేందుకు 1957లో బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన కమిటీని వేశారు. ఆ బృందం సమగ్రంగా అధ్యయనం చేసి 1958లో ఒక నివేదికను సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారం, స్వేచ్ఛ స్థానిక సంస్థలకు ఉండాలని, అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని స్పష్టమైన సూచనలు చేసింది. ఆ సూచనల మేరకే మొదట రాజస్థాన్, ఆ తర్వాత అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. 1964లో గ్రామపంచాయతీ చట్టాన్ని తీసుకువచ్చారు. ఆ తర్వాత ఎన్నో కమిటీలు వేశారు. ఎన్నో అధ్యయనాలు జరిగాయి. మార్పులు, చేర్పులు జరిగాయి. ఇప్పటివరకు ఆ స్థానిక సంస్థల ప్రతినిధులకు ఇవ్వాల్సిన అధికారాలు ఇవ్వలేదని చెప్పొచ్చు. అంతేకాదు దేశవ్యాప్తంగా ఒకే తరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలనే ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1994 మే30నుండి ఈ చట్టం అమలులోకి వచ్చింది. ఆ చట్ట ప్రకారం ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టి వ్యవస్థను గందరగోళానికి నెట్టేశారు. కానీ ఆ చట్టప్రకారం ఇవ్వాల్సిన అధికారాలు కూడా ఇవ్వడానికి పాలకులకు నేటికీ మనసు ఒప్పడంలేదు. మరొకపక్క విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు, ఆస్పత్రి కమిటీలు అంటూ కమిటీల మీద కమిటీలు వేస్తూ పంచాయతీలకు సమాంతరంగా ఏర్పాటుచేసి సర్పంచులను ఉత్సవవిగ్రహంగా మార్చారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే వలంటరీ వ్యవస్థను నెలకొల్పడంతో సర్పంచుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిపోయింది. గ్రామాభివృద్ధికి ఉద్దేశించిన అనేక పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు వారి ప్రమేయం లేకుండానే జరిగిపోతున్నాయి. అభివృద్ధి పనులకు నిధులు లేక, ప్రజాసమస్యలు తీర్చలేక, ప్రజలకు జవాబుచెప్పుకోలేక స్థానిక సంస్థల ప్రతినిధులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. కొన్ని గ్రామాల్లో గ్రామీణుల ఒత్తిడి తట్టుకోలేక అప్పుతెచ్చి అభివృద్ధి కార్యక్రమాలకు వెచ్చించి తిరిగి చెల్లించలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలుకూడా చోటు చేసుకున్నాయి. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు కావాలని కేంద్రాన్ని నిలదీసే రాష్ట్ర పాలకులు చట్టప్రకారం స్థానిక సంస్థలకు ఇవ్వాల్సిన నిధులు, విధులు కేటాయించాలి. అప్పుడే గాంధీజీ ఆశించిన గ్రామస్వరాజ్యం సాధించగలుగుతాం.

మనిషి ఎదగడానికి ఇరవై ఏళ్లుగాని, ఇంకా ఎక్కువగాని పడుతుంది. అతనిని నాశనం చేయడానికి 20 సెకండ్ల యుద్ధం చాలు.



కింగ్ బడోయిన్

మనల్ని గురించిన మన అభిప్రాయాల కన్నా మన శత్రువుల భావాలే యదార్థానికి దగ్గరగా ఉంటాయి.



రొనాల్డ్ రోస్

## ప్రజావాక్కు



### మాటే మంత్రం

పది కుటుంబాలు ఉన్న చోట, ఒక్కొక్కరిది ఒక్కో మనస్తత్వం ఉంటుంది. ఇలాంటి చోట 'నా మాటే నెగ్గాలి, నేను చెప్పిందే వినాలి' అని మూర్ఖంగా ప్రవర్తించడం మంచిదికాదు. అందరి అభిప్రాయాలు తెలుసుకొని మెజారిటీ వారి అభిప్రాయాలకు చోటుఇవ్వాలి. కలిసిమాట్లాడుకుంటుంటేసమస్యలు తెలుస్తాయి. అందరికి అర్థమవుతాయి. ఒకరిని మరొకరు అర్థం చేసుకోవడానికి కొండంత సంస్కారం ఉండాలి. డాబు, దర్పం మనిషి గొప్పతనానికి నిర్వచనాలుకావనితెలుసుకోవాలి. మంచి, మర్యాద మనిషి విలువకు నిలువుట్టదాలని గ్రహించాలి. మనం మాట్లాడే మాట దూదిలా మెత్తగా ఉండాలి. అంతేకాని సూదిల గుచ్చుకునేలా ఉండకూడదు. అహం పెంచుకుంటే జీవితంలో కష్టాలుతప్పవు. మనశ్శాంతి లోపిస్తే ఆ జీవితం దుర్భరం అవుతుంది. ఎంత అంగబలం ఉన్నా మనిషికి ఆనందం అనేది ఉండదు. గర్వం, అహంకారం ఈరెండూకంటిలో నలుసు లాంటివి. వాటిని తొలగిస్తేనే స్వచ్ఛమైన సమాజాన్ని చూడగలం.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### పెరుగుతున్న జంప్ జిలానీలు!

తెలంగాణ రాష్ట్రంలో నవంబరు 30న జరిగే ఎన్నికలకుగాను ఎమ్మెల్యే టికెట్ల కోసం ఈ మధ్యకాలంలో రాజకీయ పార్టీల్లో, రాజకీయ నాయకులలో ప్రతి నియోజకవర్గంలో పార్టీల కండువాలు మారుతున్నాయి. కొన్ని సంవత్సరాల పాటు పనిచేసిన రాజకీయ పార్టీలను ఇంతకాలం పార్టీని నమ్ముకొని ఉన్న సీనియర్ కార్యకర్తలను కాదని కేవలం పార్టీ టికెట్లకోసం, అధికార హోదాలకోసం ఒక్కొక్కరు తమ తమ రాజకీయ అనుభవంలో ఎన్నో రాజకీయ పార్టీలను మార్చడంజరుగుతుంది. ఆయాకార్యకర్తలను, నాయకులను కూడా వదిలిపెట్టి, తమ సొంతరాజకీయ అవసరాల కోసం పార్టీల జెండాలనువారి పలుకుబడికోసం మారుస్తున్నారు. ఈ ఎన్నికల సీజన్‌లో ఎన్నికల సమయం నాటికి ఎవరు ఏ పార్టీలో ఉంటారో, ఎవరు ఉండరో, ఎవరు మిగులుతారో కూడా అర్థంకాని పరిస్థితి..

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### ధరలను అదుపులో ఉంచాలి

దేశంలో ఆర్థికపరిస్థితి బాగుపడాలంటే రూపాయివిలువ సరైన స్థితిలో నిలబడాలి. అలా జరగాలంటే ఆహారధాన్యాల ఉత్పత్తి ఎక్కువగా జరిగి, స్థిరమైన తక్కువ ధరలలో ఉంచాలి. ధర తక్కువైనప్పటికీ రూపాయి విలువ నిలకడగా ఉంటే, ప్రజల ఆర్థిక వ్యవస్థగాని, ప్రభుత్వ ఆర్థిక స్థితిగాని దెబ్బతినదు.

-ఎన్.నాగరాజు, నల్గొండజిల్లా

### ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయులు సర్వీసుపరమైన విద్యారంగసమస్యలు, ఆర్థికపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. పాతపెన్షన్ విధానం పునరుద్ధరణ చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు కోరుతుంటే జిపిఎస్ అనే కొత్త విధానం తీసుకురావడం, యాప్‌లతో పనిభారం, పాఠశాల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడం, సస్పెన్షన్లు వంటివి తీవ్రంగా బాధిస్తున్నాయి. పాఠశాలల విలీనంవల్ల ప్రాథమిక పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. నాడు-నేడుపథకం కింద లక్షల రూపాయలు ఖర్చుపెట్టి మౌలికవసతులు కల్పించిన పాఠశాలలు సైతంవిలీన ప్రక్రియ కారణంగా మూసివేత స్థితికి వచ్చాయి. ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లించాలని, 2003డిఎస్సీ వారికి పాత పింఛను జీవో రద్దుచేయాలని, అంతర్ రాష్ట్ర బదలీలు చేయాలని, దీర్ఘకాలికంగా ఉన్న బకాయిలు చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

-వాలిసి సురేష్, నెల్లూరుజిలా

### ఆరోగ్య వివరాలు వెల్లడించాలి

ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరాలంటే ఆ అభ్యర్థికి ముందుగా వైద్యపరీక్షలన్నీ చేసి ఎటువంటిఆరోగ్య సమస్యలు లేవని రుజువైతేఉద్యోగానికి అర్హుడిగాపరిగణిస్తారు. లేకపోతే తీసుకోరు. అలాంటప్పుడుపాలనకు బాధ్యతవహించే రాజకీయ నాయకులు తమ ఆరోగ్యవివరాలను కూడా ప్రజలకు తెలియచేయడం వారి బాధ్యత. ఎలక్షన్ కమిషన్ వారు ఈ విషయంలో ఎందుకు జోక్యం చేసుకోవడంలేదో తెలియడం లేదు. గతంలో జరిగిన ఎన్నికల్లో రాజకీయ నాయకులు తమ ఆర్థికపరమైన ఆస్తులను ప్రకటించినట్లే తమ ఆరోగ్యస్థితిగతుల్ని కూడా ప్రజలకు తెలియచేయాలని ఐఎంఎ వెల్లడించింది. ఒక నేత తనకున్న అనారోగ్య సమస్యలనుపూర్తిగా దాచిపెట్టి ఎన్నికల్లో గెలిచిన తర్వాత దురదృష్టవశాత్తు తాను మరణిస్తే మళ్లీ ఉప ఎన్నిక జరపాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### కోట్లల్లో ఎన్నికల ఖర్చులు

తెలంగాణరాష్ట్రంలో జరగబోయే ఎన్నికలకోసం అభ్యర్థులఖర్చులు కోట్ల రూపాయలలో ఉండే అవకాశం ఉంది. ప్రతిరోజూ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పోలీసుల తనిఖీలలో కోట్ల రూపాయలు అక్రమంగా తరలిస్తున్న సందర్భాల్లో పట్టుబడుతున్నారు. అభ్యర్థులు ఎన్నికలప్రచారంకోసం, ఓటర్లకు పంచడం కోసం, మందు, విందు సిట్టింగ్, సెట్టింగ్ ఖర్చుల కోసం విపరీతమైన డబ్బులు ఖర్చు చేస్తున్నారు.

- ఈ. వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్‌జిల్లా


ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బిసిలకు శాశ్వత ప్రయోజనాలేవి?

**తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బిసిలకు అధికసీట్లు ఇవ్వడం, ముఖ్యమంత్రి పదవి బిసిలకు ఇవ్వడం వంటి బిజెపి ఇచ్చే హామీలను ఎన్నికల ఎత్తుగడగానే బిసిలు భావించే పరిస్థితి అధికంగాఉంది. ఇటువంటి తాత్కాలిక ప్రయోజ నాలు ప్రస్తుతం బిసిలు ఆశించడం లేదు. దిగజారుతున్న బిసిల జీవన ప్రమాణాలు మెరుగుపరచివారు ఎన్నో రోజులుగా ఆశిస్తున్న చట్టసభల్లో రిజర్వేషన్లు వంటి కేంద్రపరిధి లోని బిసిల డిమాండ్లు నెరవేర్చినప్పుడే కాంగ్రెస్ పార్టీకైనా, బిజెపికైనా బిసిల మద్దతు పొందే అవకాశం ఉంటుందనేది నిర్వివాదాంశం.**

కైలసాని శివప్రసాద్

భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా జాతీయ పార్టీలైన భారతీయజనతాపార్టీ, కాంగ్రెస్ పార్టీలకు ఆ రాష్ట్రంలోని బిసి ఓటర్లు మొట్టమొదట గుర్తుకువస్తాయి. దేశవ్యాప్తంగా బిసిలు యాభైఐదు శాతం ఉండడమే దానికి ప్రధాన కారణంగా భావింపవచ్చు. తెలంగాణ రాష్ట్ర శాసనసభకు నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరగనుండడంతో కాంగ్రెస్, బిజెపిలు బిసిలపై అనేక రూపాలలో ఎనలేని ప్రేమను కురిపిస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే బిసి కులాలకు చెందిన జనాభా లెక్కిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే బిసిలకు హామీ ఇచ్చింది. అదేవిధంగా ఈ వారంలో కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ ప్రకటించేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్లు అనేక వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. అదేవిధంగా భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బిసిలకు ఎక్కువ సీట్లు కేటాయించి బిసి అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ప్రకటించాలని భావిస్తున్నట్లు బిజెపి వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. భారతదేశానికి స్వాతంత్య్రం లభించి డెబ్బైఆరు సంవత్సరాలు గడిచింది. డెబ్బై సంవత్సరాలకుపైగా భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతాపార్టీలు పరిపాలించాయి. ప్రస్తుతం కూడా దేశాన్ని బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే పరిపాలిస్తూ ఉంది. అయినా నాటి నుంచి నేటి వరకు బిసిలకు జాతీయస్థాయిలో ఉన్న సమస్యలు, బిసిల కోరికలు తీర్చాలనే స్పృహ కాంగ్రెస్, బిజెపిలకు కలగకపోవడం ఆశ్చర్యకరం. కేంద్రంలో బిసిమంత్రిత్వశాఖ ఏర్పాటు, రాష్ట్రాలవారీగా దేశంలో ఉన్న బిసిజనాభా లెక్కించడం, స్థానిక సంస్థలలో బిసిలకు ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల శాతం జనాభా దామాషా ప్రకారం పెంచడం, చట్టసభల్లో బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడం, విద్య, ఉద్యోగాలలో ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల శాతం పెంచడం, సాధారణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నటువంటి బిసి ఉద్యోగులకు, కేంద్ర సివిల్ సర్వీసులో ఉన్నటువంటి బిసి ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించడం, జ్యుడీషియల్ వ్యవస్థలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించడం వంటి కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశాలపై బిసిల నుంచి అనేక డిమాండ్లు అనేక దశాబ్దాల నుంచి వెలువడుతున్నాయి. తాము అధికారంలో ఉన్నప్పుడు బిసిలకు ఇటువంటి శాశ్వత ప్రయోజనాలు కల్పించడం విస్మరించి ఎన్నికలసమయంలో రాష్ట్రప్రభుత్వ పరిధిలోని అంశాలపై కాంగ్రెస్ పార్టీ, భారతీయ జనతాపార్టీల అధిష్టానాలు హామీలు గుప్పించడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏవిధంగా సానుకూలంగా స్వీకరిస్తారు? దేశంలో ఒబిసిలకు విద్య, ఉద్యోగాలలో ప్రస్తుతం ఉన్న ఇరవై ఏడు శాతం రిజర్వేషన్లను కూడా 1990లో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలోప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించిన విశ్వనాథ ప్రతాప్ సింగ్ మొట్టమొదట అమలు పరిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బిసిలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కూడా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీరామారావు అమలు చేశారు. ఉమ్మడిఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీ పరిపాలించింది. ఆసమయంలో అనేక అవకాశాలు వచ్చినా ఒక్కబిసి నేతకు కూడా ముఖ్యమంత్రి పదవిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కేటాయించలేదు. ఈ విషయాలన్నీ తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరచి ఉంటారని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకత్వం బిసి కుల జనగణన అవశ్యకత గురించి ఇటీవల పదేపదే స్మరిస్తూ తెలంగాణ రాష్ట్రంలోని బిసిలలో స్థానం సంపాదించుకునేందుకు ప్రయత్నించడమే అందుకు ఉదాహరణంగా భావింపవచ్చు. 2004 నుంచి 2014 వరకు పది సంవత్సరాలు





కేంద్రంలో అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ బిసి కుల జనగణన ఎందుకు విస్మరించిందో అంతుచిక్కని అంశం. అదేవిధంగా ప్రస్తుత కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో బిసి కుల జనగణన చేసి తెలంగాణలో బిసి కుల జనగణన గురించి ప్రస్తావించి ఉంటే కొద్దిగానైనా బిసిలలో కాంగ్రెస్‌పార్టీపై విశ్వసనీయత ఏర్పడిఉండేది. భారతదేశాన్ని ప్రస్తుతం పరిపాలిస్తున్న భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వం బిసి జాతీయ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించింది. ఈ ఒక్క అంశం ప్రాతిపదికన తమదే బిసిల క్షేమం కోరేపార్టీ అని బిజెపి చెప్పుకుంటూ ఉంది. అదేసమయంలో బిసి కులజనగణన జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం వెనుకడుగు వేయడం ఆశ్చర్యకరం. అనేక దశాబ్దాలుగా మరుగున పడి ఉన్న చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లును కేంద్ర ప్రభుత్వం చొరవతీసుకుని ఇటీవల ఉభయ సభల్లో ఆమోదింప చేసుకుంది. ఆ మహిళా బిల్లులో ఒబిసిలకు కూడా స్థానం కల్పిస్తూ చట్టసవరణ చేయమని ఆ సమయంలో ఉభయసభల్లో ఉన్న రాజకీయ పార్టీలు అన్నీ ముక్తకంఠంతో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. అయినా కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కనీసం ఈ విషయంపై బిజెపి తన స్పందన కూడా తెలియచేయకపోవడం గమనార్హం. స్వతంత్ర భారతావని ఆవిర్భావం నాటినుంచి నేటివరకు కేంద్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోఉన్నా దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిల బతుకుల్లో నామమాత్రపు పురోగతి కూడా కనిపించడం లేదు అనేది నిర్వివాదాంశం. తమ బతుకులు బాగుపడాలంటే కేవలం రాజ్యాధికారంతోనే సాధ్యమవుతుందని దేశవ్యాప్తంగా ఉన్న బిసిలందరూ భావిస్తున్నారు. అందువలనే తమకు జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించమని అనేక దశాబ్దాలుగా బిసిలు ఏకమై ఘోషిస్తున్నా కేంద్ర ప్రభుత్వంలో కనీస స్పందన కనిపించడం లేదు. వాస్తవంగా కులవృత్తులే బిసిల జీవనాధారం. ప్రస్తుతం అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆసరా చేసుకుని రెడీమేడ్ బట్టల తయారీ, సెలూన్లు, డైరీల పేరుతో ఇప్పటివరకు బిసిలు జీవనాధారం కొరకు చేసుకుంటున్న అనేక కులవృత్తుల్లోకి కార్పొరేట్ శక్తులు ప్రవేశించాయి. ఈ పరిణామంతో బిసిల జీవన ప్రమాణాలు మరింత దిగజారాయి. దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో చేనేతపరిశ్రమ ముఖ్యభూమిక పోషించింది. ఆ సమయంలో మహాత్మాగాంధీ విదేశీ వస్తు బహిష్కరణకు పిలుపు ఇచ్చి స్వయంగా రాట్నం ద్వారా బట్టలు నేసుకున్నారు. దీనిని ఆసరా చేసుకుని ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా గాంధీ మహాత్మునికి అత్యంత ప్రీతిపాత్రమైన చేనేత పరిశ్రమకు పెద్దపీట వేస్తానని ప్రధాని అనేక సందర్భాల్లో తెలియచేశారు. అందుకు పూర్తి వైవిధ్యంగా చేనేత కార్మికులకు ఇచ్చే జీతాలపై అయిదు శాతం జిఎస్టీ, నేత పరిశ్రమకు అవసరమైన ముడి సరుకుపై పన్నెండు శాతం జిఎస్టీ, రంగులపై పద్దెనిమిది శాతం జిఎస్టీ కేంద్రం విధించింది. అదేవిధంగా నేతపరిశ్రమకు అవసరమైన నూలు లాంటి ముడి సరుకుల ధరలు మోడీ ప్రభుత్వంలో రెట్టింపు అయ్యాయి. దీంతో చేనేత పరిశ్రమ కుదేలైపోయింది. ఈ పరిణామం బిజెపి మాటలకు చేతలకు పొంతన ఉండదని స్పష్టంగా తేటతెల్లం చేస్తుంది. ఇది ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. ఈ పరిస్థితి ప్రస్తుతం వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతికులస్తుడు తమ జీవనాధార వృత్తులు చేసుకోవడంలోఎదుర్కొంటున్నారు అనేది నిర్వివాదాంశం. ఈ కారణంగానే ఇటువంటి హృదయవిదారక సంఘటనలు తమ జీవనాధారాలలో అనేక దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న బిసిలు చట్టసభల్లో రాజ్యాధికారంలో వాటా కోరుకుంటున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. ఈ పరిణామాలు క్షుణ్ణంగా పరిశీలిస్తే తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బిసిలకు అధికసీట్లు ఇవ్వడం, ముఖ్యమంత్రి పదవి బిసిలకు ఇవ్వడం వంటి బిజెపి ఇచ్చే హామీలను ఎన్నికల ఎత్తుగడగానే బిసిలు భావించే పరిస్థితి అధికంగాఉంది. ఇటువంటి తాత్కాలిక ప్రయోజనాలు ప్రస్తుతం బిసిలు ఆశించడం లేదు. దిగ జారుతున్న బిసిల జీవన ప్రమాణాలు మెరుగుపరచివారు ఎన్నో రోజులుగా ఆశిస్తున్న చట్టసభల్లో రిజర్వేషన్లు వంటి కేంద్రపరిధి లోని బిసిల డిమాండ్లు నెరవేర్చినప్పుడే కాంగ్రెస్ పార్టీకైనా, బిజెపి కైనా బిసిల మద్దతు పొందే అవకాశం ఉంటుందనేది నిర్వివాదాంశం. ●

# ప్రచార హోరు.. ఉచితాల జోరు

రావుశ్రీ

దేశానికి స్వాతంత్య్రం వచ్చి 76 సంవత్సరాలు నిండినా నేటికీ దేశ ప్రజల్లో నూటికి మూడోవంతు జనాభాకు మూడు పూటలా తిండిలేదు. సగం మందికిపైగా మంచినీరు లేదు. ఇక విద్యా, వైద్యం అందని ద్రాక్ష వలే ఉన్నది. ఇటువంటి పరిస్థితుల్లో 1952 నుంచి దేశవ్యాప్తంగా పార్లమెంటు, వివిధ రాష్ట్రాల్లో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరుగుతూ ప్రజాబద్ధంగా అనేక పార్టీలు విజయం సాధించి, ప్రభుత్వాలు ఏర్పాటు చేసి, పాలన కొనసాగిస్తున్నారు. అయినప్పటికీ అనేక మందికి కనీస అవసరతలు అందకపోవడానికి కారణం ఏమిటి? ఇది ఆలోచన కలిగించే అంశం. దేశంలో ఉన్న దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఓట్లు దండుకునే క్రమంలో దేశ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులకు మించి ఒకరికి మించి మరొకరు తాయిలాలు ప్రకటిస్తూ ఓటర్లకు గాలం వేసి గద్దె ఎక్కుతున్నారు. ఓటర్లు కూడా ఈ ఆకర్షణలో పడుతూ, భవిష్యత్తు కోసం ఆలోచన చేయకుండా ఎవరైతే ఎక్కువ పథకాలు అమలు చేస్తానంటారో ఆ వైపు మొగ్గు చూపుతున్నారు. ఇకనైనా ఇటువంటి వైఖరి ప్రమాదకరం అని గ్రహించాలి. సాధారణంగా ఎన్నికల సమయంలో పేదలకు బడుగుబలహీన వర్గాలకు కొన్ని సంక్షేమ పథకాలు, ఉచిత పథకాలు అమలుచేయడం సహజం. కానీ ఇటీవల కాలంలో కొన్ని పార్టీలు ప్రజలను సోమరులుగా తీర్చే విధంగా పథకాలు ప్రకటించడం ఆందోళన కలుగుతోంది. ఈ హామీలు అమలు చేసే క్రమంలో ముఖ్యంగా వివిధ రాష్ట్రాల ఖజానాలు ఖాళీ అయి, వివిధ బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వం చుట్టూ ప్రతీరోజూ అప్పుల కోసం తిరిగే పరిస్థితి నెలకొంది. ఉన్న ప్రభుత్వ ఆస్తులను తాకట్టుపెట్టడం లేదా అమ్మడం ద్వారా నిధులు సమకూర్చే విధానం పరిపాటిగా మారిపోయింది. వాస్తవానికి నిజమైన అభివృద్ధి కుంటుపడింది. ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు సరైన ప్రోత్సాహం లేకపోవడంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం దేశంలో తాండవిస్తుంది. అధిక ధరలు సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నాయి. ఇకనైనా ప్రజలు, పాలకులు మేల్కొనాలి. ముఖ్యంగా ఎన్నికల వేళ ప్రజల జీవితాల్లో నిజమైన సుస్థిర



అభివృద్ధి కొరకు విద్య, వైద్యం రంగాలకు ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాలు రాజకీయ పార్టీ తమ అజెండాలో చేర్చాలి. ముఖ్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే పథకాలు ప్రకటించాలి. అధిక ధరలకు గొళ్లెం వేసే నియంత్రణచట్టాలకు హామీ ఇవ్వాలి. దేశంలో ప్రతి సంవత్సరం కొన్ని లక్షల మంది యువత గ్రాడ్యుయేషన్, బి.టెక్ వంటి చదువులు చదివి బయటకు వస్తుంటే వారి బతుకులకు భరోసా ఇచ్చే ఉద్యోగ ఉపాధి అవకాశాలు రూపొందించాలి. ముఖ్యంగా పారిశ్రామిక, సేవా రంగాల్లో ప్రభుత్వ పెట్టుబడులు పెట్టి, మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఇక వ్యవసాయ రంగంలో రైతులకు, కౌలు రైతులకు లాభసాటిగా ఉండే పథకాలకు శ్రీకారం చుట్టాలి. అసంఘటిత కార్మికుల జీవితాలను మెరుగుపరిచే పథకాలు ప్రకటించాలి. ప్రజలు, ఓటర్లు ముఖ్యంగా యువత తమ భవిష్యత్తుకు భరోసా ఇచ్చే పార్టీలకు అనగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పార్టీలకు చేరువ కావాలి. అంతేకానీ, తాత్కాలిక ఉపశమనం పొందే పథకాలను ప్రకటించే పార్టీలను దూరంగా ఉంచాలి. మద్యం, డబ్బులు, వివిధ రకాల బహుమతులకు ఆశపడకుండా ఓటర్లు తమ భవిష్యత్తును తామే స్వతంత్రంగా ఓటు ద్వారా నిర్మించుకోవాలి. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పినట్లు మంచి రాజ్యాంగం ఇచ్చాను, దాన్ని సక్రమంగా అమలు పరుచుకోండి అని ఆయన చేసిన సూచన, మనం అందరం పాటించాలి. అప్పుడే అందరి అభివృద్ధి సాధ్యం. అంకెలు ర్యాంకులు, సంఖ్యలు చూసి భుజాలు చరుచుకోరాదు. నిజంగా అన్ని రంగాల్లో దేశం అభివృద్ధి చెందితే, ఇంకా ఉచితాలు, రాయితీలు ఎందుకు? ఆకలి సూచిలో ఎలా ఉన్నామో అంతర్జాతీయ సర్వేలు చెబుతున్నాయి కదా! అందుకే వాస్తవాలు అందరూ గ్రహించాలి. మబ్బుల్లో విహరించరాదు. ముఖ్యంగా రాజకీయ పార్టీలు నేడు దేశంలో ఉన్న నిరుద్యోగం, అధిక ధరలు, వ్యవసాయ సంక్షోభం, అసంఘటిత కార్మికుల సమస్యలు, ఉద్యోగుల సిపియస్ సమస్యలు, పర్యావరణ పరిరక్షణ, మహిళల ఇబ్బందులు, ఆకలి కేకలు, మంచినీరు, విద్యావైద్యం వంటి విషయాలపై సమస్యలు పరిష్కారం కోసం ఒక పటిష్టమైన అజెండాతో భవిష్యత్తుకు భరోసా ఇచ్చే ప్రణాళికలతో ప్రజల ముందుకు రావాలి. బడా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వరంగ సంస్థలను ధారాదత్తం చేసే పార్టీలకు చెల్లుచీటి ఇవ్వాలి. ప్రోత్సహాల పేరుతో బకాయిలు రద్దు, మాఫీ, రైట్ ఆఫ్ వంటి చర్యలు మానుకోవాలి. ప్రజలు, ఓటర్లు కూడా దీర్ఘకాలిక మంచి భవిష్యత్తు ఇచ్చే పార్టీలకు మద్దతు తెలపాలి. అంతేకానీ తాత్కాలిక తాయిలాలు వలలో చిక్కుకుని భవిష్యత్తును ఛిద్రం చేసుకోరాదు. ●

# ఇదే అదును..కొడవళ్లకు పదును

గుర్రం రామ్మోహన్ రెడ్డి

రాజకీయ కొలిమిలో సుత్తీ కొడవళ్లకు పదును పెట్టాలి. బలాన్ని బలగాన్ని సమీకరించి విప్లవ శంఖం పూరించాల్సిన చారిత్రక కర్తవ్యం వామపక్షాలపై ఉంది. భారతీయ ఆ మాటకొస్తే తెలుగు నేలపై వామపక్షాల పోరాటాలకు ప్రజాదరణకు కొదవలేదు. ఎన్నికల నగరా మోగిన క్రమంలో 'ఇదే అదునుగా' కొడవళ్లకు పదును పెట్టాల్సిన అవసరం, అవశ్యకత వామపక్షాలపైన ఉంది. ప్రజా, భూపోరాట కొలిమి నుంచి ఎగిసిపడిన సుత్తే కొడవళ్ల శత్రువును నిర్మూలించేందుకు ఆయుధం కావాలి. ఎన్నికల షెడ్యూలు వచ్చింది. ఇంకా ఏమాత్రం కాలయాపన చేయకుండా వామపక్షాలు జెండాలు పక్కన పెట్టి ఎన్నికల అజెండా రూపకల్పన చేసి కొడవళ్లను శత్రువర్గాన్ని నిర్మూలించేందుకు ఆయుధం కావాలి. సిపిఐ ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తెలంగాణ రాష్ట్ర సమితి వామపక్షాలు ఆ మాటకొస్తే సిపియం, సిపిఐ కలిసి పనిచేయలేదు. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన టి.ఆర్.యస్ 2014 ఎన్నికల్లో ఒంటరిగా పోరాడి అధికారం చేపట్టింది. తరువాత ముందస్తుగా 2018లో రెండవసారిగా గెలిచింది. 2014లో 64 సీట్లు, 2018లో 84 సీట్లు సంపాదించి రెండోసారి అధికారంలోకి వచ్చింది. లోపాయికారిగా బిజెపి, బి.ఆర్.యస్ జత కట్టాయి. బిజెపిని నిలువరించడానికి సిపిఐ, సిపిఎం గత నవంబర్‌లో జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్‌గా ఉన్న పార్టీ బిఆర్ఎస్‌గా మారడంతో వామపక్షాలను గులాబి దళపతి తమకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. సిపిఐ, సిపిఐ(యం) వేర్వేరుగా, ఐక్యంగా సమాలోచనలు రాజకీయ అంశాలపై లోతుగా చర్చించిన అనంతరం మునుగోడు తోటలో ఎర్రమందారాలుగా నిలిచాయి. బిజెపి అభ్యర్థి బలమైన ఆర్థిక శక్తివంతుడు కావడంతో ఆయనను నిలువరించేందుకు గులాబి దళపతి సిపిఐ, సిపియం నేతలలో దఫదఫాలుగా చర్చలు జరిపిన నేపథ్యంలో గులాబికి అండగా నిలువాలని సిపిఐ, సిపియం రాష్ట్ర నాయకత్వం నిర్ణయించింది. మునుగోడులో ఎర్ర మందారాల సహకారంతో గులాబి వికసించి 10వేల ఓట్లతో విజ యదుందుభి మోగించింది. మునుగోడు ఎన్నికల ముందు, ఎన్ని కల తరువాత బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం కలిసి అసెంబ్లీ ఎన్నికల గోదాలో తలపడుతాయని, రాజకీయ విశ్లేషకులు భావించారు. మునుగోడులో బాసటగా నిలచిన సిపిఐ, సిపియం ఆలోచనలను, అభిప్రాయాలను కనీసం పరిగణనలోకి తీసుకోకుండా, ఆయా పార్టీల నాయకుల మనోగతాన్ని తెలుసుకోకుండా ఏకపక్షంగా గులాబి దళపతి ఆగస్టు 21, 2023న బిఆర్‌యస్ అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. బిఆర్‌యస్‌కు బాసటగా నిలుస్తే తమను నిలువునా మోసం చేశారని వామపక్షనేతలు మండిపడుతున్నారు. మిత్రద్రోహానికి గులాబి దళపతి పాటుపడ్డారని, సిపిఐ, సిపియం నేతలు ఆగ్రహంతో తమ అభిప్రాయాన్ని బాహాటంగా వ్యక్తం చేశారు. మిత్రద్రోహం చేసిన గులాబికి గుణపాఠం చేస్తామని, వచ్చేఅసెంబ్లీ ఎన్నికల్లో ఓడిస్తామని పలు సందర్భంలో వామపక్ష నేతలు ప్రతిన బూనిన విషయం తెలిసిందే. మునుగోడులో గట్టె క్కిన తరువాత మరో వాదనను తెరపైకి తెచ్చారు. సిపిఐ, సిపి యం ఇండియా కూటమిలో ఉన్నందున బిఆర్‌యస్, సిపిఐ, సిపిఎంతో తెలంగాణలో జరిగే ఎన్నికల్లో కలిసి ఎన్నికల ప్రయా ణం చేయలేం. మీతో జతకట్టలేమని గులాబి దళపతి పక్షాన ఆ పార్టీ ప్రతినిధులు సిపిఐ, సిపియం నేతల వద్దకు పంపి ఆ విష యాన్ని చెప్పించారు. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు ఉండరు. శాశ్వత మిత్రులు ఉండరని, రాజకీయ నేత కామరాజ్ నాడర్ ఎప్పుడో చెప్పినప్పటికీ వామపక్షాలు నమ్మి మోసపోయారు. బిఆర్‌యస్, బిజెపి పరస్పర అంగీకారం ఉన్నదన్న విషయం బహి రంగ వాస్తవమే. ఎన్నికల షెడ్యూల్డు వెలువడిన క్రమంలో సిపిఐ, సిపియంతోపాటుగా, సిపిఐ, ఎమ్మెల్యే, సిపిఐ యం.ఎల్. సిపిఐ లిబరేషన్ ఇతర రాజకీయ పార్టీలు కలిసి ఎన్నికల సమరంలో తలపడాలని మెజార్టీ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. జాతీయ స్థాయిలో వివిధ అంశాలపైన వామపక్ష పార్టీలు సంఘటితంగా, సమైక్య రాగం వినిపిస్తున్న సంగతి తెలిసింది. తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ, సిపియం వేర్వేరుగా చాలా సందర్భాల్లో ఐక్య అజెండాతో పోరా టాలు సాగిస్తుండటం మంచి పరిణామమే. 9 వామపక్ష పార్టీలు కలసి పోటీ చేస్తే సంఘటిత శక్తిని నిరూపించి శత్రువు వర్గాల్లో వణుకు పుట్టే అవకాశం ఉంది. చాలా కాలంగా ఐక్య ఉద్యమాలతో అరుణ పతకాన్ని ప్రజల హృదయాల్లో నిలిచిన సిపిఐ, సిపియం పార్టీలపైన చారిత్రక కర్తవ్యం ఉంది. బి.ఆర్.యస్, బిజెపి పార్టీలను నిలువరించేందుకు సుత్తి కొడవళ్లకు సానబెట్టి ఎన్నికల రణరంగంలోకి దిగాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. బలమైనపోరాట క్షేత్రాలైన ఖమ్మం, కొత్తగూడెం, పినపాక, వైర, మధిర, మునుగోడు దేవరకొండ, హుస్నాబాద్, పరకాల, మహబూబ్‌బాద్, భువనగిరి, నల్లగొండ, తుంగతుర్తి, హుజూర్‌నగర్, కోదాడ, చేవళ్ల, బెల్లంపల్లి, అసీఫాబాద్, సంగారెడ్డి ఇలా దాదాపు 50 నుంచి 80 శాసనసభ నియోజకవర్గాల్లో సిపిఐ, సిపియం, పార్టీలకు పట్టు ఉంది. సిపిఐ, సిపియంతోపాటు ఇతర వామపక్ష ప్రగతిశీల పార్టీలు కలిసి పనిచేస్తే గులాబి దూకుడుకు కళ్లెం వేయవచ్చు. సిపిఐ, సిపియం గులాబిని నిలువరించేందుకు ఐక్యంగా పనిచేస్తుంటే బహు జన లెఫ్ట్‌ఫ్రంట్ మరోవంక తమ అభ్యర్థులను ప్రకటిం చడంలో వామపక్షాల ఐక్యతకు, దెబ్బతింటున్న భావన సహజంగా కలుగుతుంది. సిపిఐ, సిపియంతో బి.ఎల్.ఎఫ్ జతకడితే మరింత శక్తివంతంగా శత్రువులను ఓడించేందుకు వీలవుతుంది. బలం బలగం ఉన్న సిపిఐ, సిపియం పార్టీలు ప్రధాన అసెంబ్లీ నియోజకవర్గాలపై దృష్టి సారించి ఎన్నికల రణరంగంలో తలపడాలని తెలంగాణలోని మెజార్టీ ప్రజలు వామపక్ష ప్రగతిశీల, ప్రజాతంత్ర, అభ్యుదయ శక్తులు ఆకాంక్షిస్తున్నాయి. ●

# విజయవాడ వార్త



## ఈ-క్రాప్ ముసాయిదా జాబితాను పరిశీలించుకోండి

దుర్గి, అక్టోబర్ 26, ప్రభాతవార్త : ఈక్రాప్ ముస్తాయిదా జాబితాను రైతులు పరిశీలించుకోవాలని మండల వ్యవసాయాధికారి అమీర్‌రెడ్డి తెలిపారు. గురువారం ముటుకూరులో జరిగిన రైతు సమావేశంలో ఈ క్రాప్ నమోదు ముస్తాయిదాపై పలు సూచనలు చేశారు. మండలంలో 2023 ఖరీఫ్ సీజన్‌లో 10,193 హెక్టారులలో పంట సాగు జరిగిందని, సాగు చేసిన పంట మొత్తం ఈక్రాప్ చేయటం జరిగిందన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ఈ క్రాప్ ముస్తాయిదా జాబితాను సామాజిక తనిఖీ కొరకు ఆయా గ్రామాల రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రదర్శించబడుతుందని గ్రామసభలు కూడా నిర్వహించబడతాయని రైతులు వారి రైతు భరోసా కేంద్రాలలో ముసాయిదా జాబితాను పరిశీలించుకొని అభ్యంతరాలుంటే రైతుభరోసా కేంద్రాలలో సరి చేయించుకోవాలని కోరారు. ఈ క్రాప్ సవరణకు ఈ నెల 29వ తేదీ ఆఖరి తేది అని రైతులు ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ఈ క్రాప్ ముసాయిదా జాబితా ప్రదర్శన

క్రోసూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త : మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో 2023 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంట నమోదు వివరాలను ఈ నెల 26 నుంచి 29 వరకు సామాజిక తనిఖీ కోసం ఈక్రాప్ ముసాయిదా జాబితాను ప్రదర్శించటం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి వి.వేణుగోపాల్ తెలియజేశారు. నాలుగు రోజులు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ముసాయిదా జాబితాలో రైతుల వివరాలను సిబ్బంది చదివి వినిపిస్తారన్నారు. కాబట్టి రైతులందరూ ముసాయిదా జాబితాను పరిశీలించి అభ్యంతరాలు ఏమైనా ఉంటే సవరణ కోసం ఆర్బీకేలో వీఏఏ, వీహెచ్‌సి, ఎంపిఓలను సంప్రదించి అభ్యంతరాలను రాత పూర్వకంగా తెలియజేయాలని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇదే ఆఖరి అవకాశమని, తుది జాబితా ప్రదర్శన తర్వాత ఎటువంటి మార్పులు, చేర్పులు ఉండజాలవని తెలిపారు. కాబట్టి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో ఖరీఫ్ 2023 సీజన్‌లో 15,445 ఎకరాలలో రైతులు వివిధ పంటలను సాగు చేసియున్నారు. ఈ పంటలను వ్యవసాయశాఖ, రైతు భరోసా కేంద్ర సిబ్బంది ద్వారా ఇ-పంట నమోదు కూడా పూర్తి చేయుట జరిగింది.

## ఇంటి వద్దే వైద్య సేవలు అందించటమే ప్రభుత్వ లక్ష్యం



విజయపురిసౌత్, అక్టోబర్ 26 ప్రభాతవార్త : మాచర్ల మండలంలోని విజయపురిసౌత్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు రెండవ రోజు గురువారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. క్యాంప్‌ను మాచర్ల మండల పరిషత్ అధ్యక్షులు బూడిద శ్రీనివాసరావు, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి తోటకూర పరమేశ్వరరావులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు పేద ప్రజలకు, చిన్న పిల్లలకు అన్ని వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులను కోరారు. అలాగే క్యాంప్ సందర్భంగా ఏర్పాటు చేసిన సెంటర్స్‌ను వారు పరిశీలించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు హెల్త్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గురజాల డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, మండల ప్రత్యేక అధికారి గఫ్రునాయక్, ఎంపిడిఓ సరోజినిదేవి, ఏఓ (పిఆర్ అండ్ ఆర్‌డి) కోటేశ్వరరావు, వైకాపా నాయకులు తోటకూర పరమేశ్వరరావు, తాళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వెస్లీ, కొప్పునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రవీణ్, ముక్తియార్ జానీ, గ్రామ వాలంటీర్స్, అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో ప్రతిభ

నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త : స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలోని స్విమ్మింగ్ స్కూల్లో శిక్షణ పొందుతున్న ఎస్.జగదీష్ రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ప్రతిభ చూపారు. విజేతగా నిలిచిన జగదీష్‌ను పల్నాడు జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఏవీవీ రామలింగారెడ్డి, కోశాధికారి వై.వి.శ్రీనివాసరెడ్డి, సెక్రటరీ యన్నం వెంకట సుబ్బారెడ్డిలు అభినందించారు. అదే విధంగా రూ.5 వేల నగదు బహుమతితో పాటు మరో రూ.5 వేలు విలువ చేసే స్పోర్ట్స్ కిట్‌ను జగదీష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామలింగారెడ్డి మాట్లాడుతూ పల్నాడు జిల్లా తరపున 37వ జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు జగదీష్ అర్హత సాధించడం సంతోషమన్నారు. అక్టోబర్ 26 నుండి నవంబర్ 5 వరకు గోవాలో జరగబోతున్నట్లు తెలిపారు. ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి ఇండియన్ ఒలంపిక్స్‌గా భావించే పోటీలలో పల్నాడు జిల్లా నుండి జగదీష్ ప్రతిభ చూపడం అందరికీ సంతోషమని ఈ సందర్భంగా డాక్టర్ రామలింగారెడ్డి తెలియజేశారు.



## పోలీసుల విధినిర్వహణపై విద్యార్థులకు అవగాహన

దుర్గి, అక్టోబర్ 26, ప్రభాతవార్త : పోలీసుల అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని దుర్గి పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఓపెన్ హౌస్ జరిగింది. ఎస్సై శివ పోలీసుల విధినిర్వహణలో శాంతిభద్రతల పరిరక్షణ కొరకు ఉపయోగించే సాధనాల ప్రదర్శన నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, దర్యాప్తులో ఉపయోగించే ఆయుధాలు, సాంకేతిక పరికరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అసాంఘిక శక్తుల అణచివేతలో, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు తీసుకునే చర్యలను విశదీకరించారు. పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక పరికరాలు వాటి ఉపయోగాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.



## 28న క్రోసూరులో మెగా జాబ్ మేళా

క్రోసూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త : ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ వారి ఆధ్వర్యంలో జరిగే జాబ్ మేళాను పెదకూరపాడు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సూచించారు. అక్టోబర్ 28న క్రోసూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10వ తరగతి నుంచి ఇంటర్, డిగ్రీ, ఎంబిఏ చదివిన వారు ఈ జాబ్ మేళాను వినియోగించుకొని ఉద్యోగాలు సాధించాలని సూచించారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ సర్టిఫికెట్లు వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఉదయం 9 గంటల నుంచి రిజిస్ట్రేషన్ ప్రారంభం అవుతుందని, 10 గంటల నుంచి ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, హెటెరో డ్రగ్స్ స్కిల్ క్రాఫ్ట్, మదర్సన్ సుమీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, యొకో హామా, జయలక్ష్మి ఆటో మోటివ్స్ వంటి కంపెనీలు మెగా జాబ్ మేళాలో పాల్గొంటున్నట్లు తెలిపారు.



## 'కొనసాగుతున్న తిరుగులేని ఎదుగుదల'

విజయవాడ, అక్టోబరు 26, ప్రభాతవార్త : ప్రారంభించిన ప్రతిభావంతులైన కళాకారులు దర్శకులు రచయితలు నిర్మాతలు, చిత్రబృందం అచంచలమైన అంకితభావంతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టడంలో జీ తెలుగు తిరుగులేని ఎదుగుదల కొనసాగుతూ ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబ అవార్డులను ప్రధానం చేయడం ద్వారా అదే ఉత్సాహంతో ముందుకు సాగాలని నటీనటులను ప్రోత్సహిస్తుంది. తళుకులతో అత్యంత వైభవంగా సాగిన కుటుంబం అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం మొదటి భాగం 29 సాయంత్రం 6 గంటల నుండి ప్రారంభంకానుందని పేర్కొంది.

## అమెజాన్ ఇండియాతో పండుగ వేడుకలు.

విజయవాడ, అక్టోబరు 26, ప్రభాతవార్త: పండుగ సీజన్ పూర్తిస్థాయి వేడుకకు చేరుకుంటున్న నేపథ్యంలో ఆలోచనాత్మక బహుమతులతో వేడుకల స్ఫూర్తి అందుకోవడంతో పాటు అతిథులకు ఆతిథ్యమివ్వడం కోసం అత్యంత రుచికరమైన వంటకాలు సిద్ధం చేయడానికి పండుగ అవసరాల కోసం విస్తృతమైన ఎంపికలతో ఈ పండుగ సీజన్‌ను అద్భుతంగా మార్చడం కోసం అమెజాన్ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని సంస్థ పేర్కొంది.

## కనులపండువగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

కొల్లిపర, అక్టోబరు 26 ప్రభాతవార్త: గత 12 రోజులుగా మండలంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం మండలంలోని వల్లభాపురం, మున్నంగి, కొల్లిపర, తూములూరు, అత్తోట, దావులూరిపాలెం తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన శ్రీదుర్గాదేవి అమ్మవారి విగ్రహాలకు భక్తులు పూజలు నిర్వహించిన అనంతరం శ్రీదుర్గాదేవి నిమజ్జనోత్సవాలను ఘనంగా నిర్వహించారు .కొల్లిపర శ్రీవీరభద్ర స్వామి కాలనీలో పసుపు, కుంకుమలతో పూజలు చేసారు. తరువాత ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్‌పై శ్రీదుర్గాదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి భారీ ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. మేళతాళాలలతో, డప్పు వాయిద్యాలతో బాణాసంచా కాల్చుకుంటూ గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి కృష్ణానదిలో అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేసారు.



## ఈ క్రాప్ బుకింగ్‌లో తప్పులు ఉంటే సరిచేయించుకోవాలి

కొల్లిపర, అక్టోబరు 26 ప్రభాతవార్త: ఈ క్రాప్ బుకింగ్ వివరాల్లో ఏమైనా తప్పులు ఉంటే ఈ నెల 28 వ తేదీ లోపు సరిచేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి వెంకట్రావు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వల్లభాపురం, మున్నంగి, దావులూరు, తూములూరు తదితర రైతు భరోసా కేంద్రాల్లో వ్యవసాయాధికారులు గ్రామ సభలు నిర్వహించి ఈ క్రాప్ బుకింగ్‌పై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ క్రాప్ బుకింగ్ వివరాలను ఇప్పటికే రైతు భరోసా కేంద్రల్లో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సమావేశంలో రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, వ్యవసాయ విస్తరణాధికారులు తదితరులు ఉన్నారు.



## మెరుగైన వైద్యం అందించటం కోసమే సూట్స్ హెల్త్ సెంటర్

కొల్లిపర, అక్టోబరు 26 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలకు కార్పోరేట్ వైద్యాన్ని తక్కువ ఖర్చుకు తీసుకు రావటం జరిగిందని, పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూట్స్ కేర్ నెట్‌వర్క్ సిఈవో డాక్టర్ సోమశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్లిపర మెయిన్‌రోడ్డులో సూట్స్ హెల్త్ సెంటర్‌ను గ్రామస్తులతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సోమశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వైద్యశాలలో పేద ప్రజలకు 24 గంటలు వైద్యం అందించనున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతోనే ఈ కొల్లిపర గ్రామంలో సూట్స్ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయటం జరిగిందని తెలియజేసారు. కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ప్రిన్స్ అభిషేక్, సూట్స్ ఫార్మాకేర్ డైరెక్టర్ బాలకృష్ణ, సేవ్‌యువ సిహెచ్ కార్తీక్, ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్‌కుమార్, గ్రామ పెద్దలు బొమ్మారెడ్డి ప్రభాకరరెడ్డి, జొన్నల శ్యామ్‌సుందర్‌రెడ్డి, గుదిబండి గోవర్ధనరెడ్డి, నెర్ల కుటుంబరెడ్డి, వంగా లక్ష్మీరెడ్డి, కళ్ళం వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## 'వివిధ పండుగలతో ప్రేరణ'

విజయవాడ, అక్టోబరు 26, ప్రభాతవార్త : అవాంఛిత రోమాల నిర్మూలన ఉత్పత్తుల్లో ప్రపంచ నాయకునిగా ఉన్న వీట్ ఐకానిక్ వీట్ హ్యాక్స్‌ను విడుదల చేసింది. హ్యాక్స్‌ను వినియోగిస్తూ తమ వార్డ్ రోబ్ నుండి ఇప్పటికే ఉన్న వాటిని మళ్లీ వినియోగించడం ద్వారా మహిళలను పండుగలకు సిద్ధం చేయడానికి భారతదేశంలో వివిధ పండుగలతో ప్రేరణ చెంది ప్రోత్సహించే కాంపైన్ ఇది. దీక్షా ఖురానా, పూజా ముంద్రా, నిక్కీ మెహ్రా, అషీ ఖన్నా, సుఖమణి గంబీర్ వంటి పదిహేను మంది జాతీయ, ప్రాంతీయ ఇన్‌ఫ్ల్యుయెన్సర్స్‌తో బ్రాండ్ అనుసంధానం చేసింది.

## 'సెల్‌విడా వెల్‌నెస్‌ను ప్రారంభించిన డాక్టర్ రెడ్డీస్'

విజయవాడ, అక్టోబరు 26, ప్రభాతవార్త :గ్లోబల్ ఫార్మాస్యూటికల్ కంపెనీ డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లిమిటెడ్, తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధం సంస్థ స్వాస్ వెల్‌నెస్ లిమిటెడ్ ద్వారా మధుమేహ రోగుల కోసం తన మొదటి డైరెక్ట్ టు కన్స్యూమర్ ఇ-కామర్స్ వెబ్‌సైట్ సెల్‌విడా వెల్‌నెస్' ని ప్రారంభించామని ప్రకటించింది. టైప్2 దయాబెటిక్, ప్రీ దయాబెటిక్ వ్యక్తుల కోసం వ్యక్తిగతీకరించిన దయాబెటిక్ సంరక్షణ అందించేందుకు సెల్‌విడా వెల్‌నెస్ ఒనస్టాప్ పరిష్కారంగా మారాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## 29న ముస్లింల సింహగర్జన

కారంపూడి, అక్టోబరు 26 ప్రభాతవార్త: ఈ నెల 29న గుంటూరు ఆంధ్ర ముస్లిం కాలేజీ గ్రౌండ్‌లో ముస్లిం సింహ గర్జన మహాసభ నిర్వహించనున్నట్లు కారంపూడి నూరుబాషా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ సైదా, కార్యదర్శి నజీర్ అహ్మద్‌లు పేర్కొన్నారు. ఈ సింహగర్జనకు ముస్లిం సోదరులందరూ హాజరై సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు దూదేకుల వారికి చట్టసభల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, మైనార్టీ పదవుల్లో వర్గీకరణ దామాషా ప్రకారం దూదేకుల పదవులు, బడ్జెట్ తప్పనిసరిగా ఇవ్వాలని, ఏ రాజకీయ పార్టీ అయితే నూర్‌బాషా దూదేకుల ముస్లిం కులస్తులను చట్టసభలలో అవకాశం కల్పిస్తుందో వారికి సంపూర్ణ మద్దతు కల్పిస్తామన్నారు. కారంపూడి పట్టణ అధ్యక్షులు షేక్ రంజాన్, షేక్ జానీ, కాపర్తి అక్బర్‌వలి, ఎస్‌కే మస్తాన్, ఎస్‌కే మీరావలి, ఎస్‌కే హుస్సేన్, షేక్ ఖాసి పాల్గొన్నారు.

## సర్వాంగ సుందరంగా ఒప్పిచర్ల జడ్పీ స్కూల్ ఆటస్థలం

కారంపూడి, అక్టోబరు 26 ప్రభాతవార్త: మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ ఆటస్థలం గురువారం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. వైకాపా యువ నాయకులు చిరుమామిళ్ల శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ తనయుడు లాజరు విద్యార్థుల సౌకర్యార్థం ఆటస్థలం కావాలని, విద్యార్థులు అన్ని ఆటల్లో ముందుండాలని ఆలోచనతో నిర్ణయం తీసుకున్నారు. ఆటస్థలం ప్రాంగణాన్ని బాగు చేస్తుండగా విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమకు బాధ్యత ఉందంటూ వారు చేయిచేయి కలిపారు.

## ఘనంగా సాయిబాబా పుణ్యతిథి ముగింపు ఉత్సవం

విజయవాడ(గవర్నర్‌పేట), అక్టోబరు 26, ప్రభాతవార్త: లెనిన్ సెంటర్ లోని ఓం శ్రీ షిర్డి నాగసాయిబాబా-నాగసాయిబాబా మందిరంలో గురువారం సాయిబాబా పుణ్యతిధి, మహాసమాధి ముగింపు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మందిర వ్యవస్థాపకులు సుదాస్వామి అధ్వర్యంలో బాబాకు ప్రత్యేక పూజాదికాలు, అభిషేకాలను నిర్వహించారు. వేకువజామునే బాబాకు కాగడా



హారతి, పంచామృతాల అభిషేకాన్ని నిర్వహించారు. మహిళా భక్తులు వివిధ రకాల పూలతో స్వయంగా అభిషేకాన్ని నిర్వహించారు. హారతి అనంతరం సుధాస్వామి అధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అసంఖ్యాకంగా మహిళా భక్తులు పాల్గొన్నారు. వారికి సుధాస్వామి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

### పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా

## వ్యాసరచన పోటీలు

విజయవాడ క్రైం, అక్టోబరు 26, ప్రభాతవార్త: పోలీసు అమరవీరు సంస్మరణ దినోత్సవాలలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు పోలీస్ కమీషనరేట్ పరిధి లోని అన్ని పోలీస్ స్టేషన్ల లోని అధికారులు, సిబ్బంది, ఆయా పోలీస్ స్టేగషన్ పరిధి లోని



విద్యార్థినీ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలను నిర్వహించారు. పోలీస్ స్టేషన్ విధులు, రికార్డులు, పోలీసులు వినయోగించే ఆయుధాలు, వైర్‌లెస్ సెట్, యల్‌హెచ్‌ఎంఎస్, కెమేరాలు ,డ్రోన్ కెమేరాలు, డయల్ 112, 14400, 14500, 1930, దిశ యాప్, పోలీస్ అమరవీరుల త్యాగాలను గురించి ఫ్రెండ్లీ పోలీసింగ్ తదితరాల గురించి వివరించారు. అంతేకాక పలు పోలీస్ స్టేషన్‌లలో విద్యార్థినీ విద్యార్థులకు వాటిపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు.

## సిబ్బందికి, అధికారులకు అమ్మవారి ఫోటో బహూకరణ

విజయవాడ క్రైం, అక్టోబరు 26, ప్రభాతవార్త: దసరా శరన్నవరాత్రులలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బందోబస్తును నిర్వహించిన పోలీసు అధికారులు, సిబ్బందికి సిపి క్రాంతి రాణా టాటా హృదయ పూర్వక అభినందనలు తెలిపి, వారికి అమ్మవారి ఫొటో, శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందించారు. శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకలను పురస్కరించుకొని దసరా పర్వదినంతో పాటు మూల నక్షత్రం, విజయదశమి రోజులోల భక ్తుల రద్దీ దృష్ట్యా నగర ప్రజలకు ట్రాఫిక్‌ను



క్రమబద్ధీకరిస్తూ ఎక్కడా కూడ చోరీలు, అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అంకిత భావంతో విధులు నిర్వహించిన దేవాదాయ శాఖ, రెవిన్యూ, వివిధ ప్రభుత్వ శాఖల వారికి, ప్రజాప్రతినిధులకు, స్వచ్ఛంధ సంస్థల వారికి, భక్తులకు, భవానీలకు, మీడియా ప్రతినిధులకు, అన్ని విభాగాల వారికి వివిధ జిల్లాల నుండి వచ్చిన పోలీసు అధికారులకు, లోకల్ పోలీసు అధికారులు, సిబ్బందికి గురువారం కమాండ్ కంట్రోల్ రూం కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమలో డిసిపి విశాల్ గున్ని, వేజెండ్ల అజిత, సిఎస్‌డబ్ల్యూ డిసిపి ఏబిటిఎస్ ఉదయరాణి, అడ్మిన్ డిసిపి మోకా సత్తిబాబు, క్రైం ఎడిసైఇపి పి.వెంకటరత్నం, ఎస్‌బిఏడిసిపి సిహెచ్ లక్ష్మీపతి, ఏసిపిలు, ఇతర జిల్లాల నుండి వచ్చిన పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## 'ఖాదీ ఫర్ నేషన్'

నందిగామ, అక్టోబరు 26, ప్రభాతవార్త: ఖాదీ మహోత్సవం పురస్కరించుకొని నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఖాదీ ఫర్ నేషన్ ఖాదీ ఫర్ ఫ్యాషన్ కార్యక్రమంలో భాగంగా ఎంఈవో పద్మావతి పర్యవేక్షణలో జడ్పీహెచ్‌ఎం విజయలక్ష్మి ఆధ్వర్యంలో మండల స్థాయిలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ వ్యకృత్వ పోటీలు గురువారం నిర్వహించారు. వ్యాసరచనలో నందిగామ శ్రీ విద్యాస్కూల్ 9వ తరగతి విద్యార్థులు ఎన్ ప్రజ్ఞ, ఐ



భవ్య మొదటి రెండు స్థానాల్లో, నారాయణ ఈ టెక్నో సిహెచ్ జాహ్నవి మూడో స్థానంలో నిలిచారు. వ్యకృత్వ పోటీల్లో పదో తరగతి విద్యార్థినులు ఎం వరిషత పెమ్మసాని సత్య మొదటి రెండు స్థానాల్లోను నందిగామ జడ్పీ విద్యార్థిని సయ్యద్ నాగుల్ బి మూడో స్థానంలో నిలిచారు. క్విజ్ పోటీల్లో నందిగామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులు పి ప్రసన్నకుమార్, ఈ నాగప్రతిభ సయ్యద్ నాగుల్ బి మొదటి రెండు స్థానాల్లో నారాయణ ఇ టెక్నో స్కూలు విద్యార్థినులు పి.గాయత్రి సిహెచ్ జాహ్నవి, అనుష్కలు మూడో స్థానంలో శ్రీ విద్య స్కూల్ విద్యార్థులు ఎం మురళీధర్, బి పవన్‌కళ్యాణ్, జి చిన్నయ్య చౌదరీలు విజేతలుగా నిలిచారు. ఈ మూడు విభగాల్లో విజేతలు శుక్రవారం ఉదయం విజయవాడ బిషప్ హజరయ్య ఉన్నత పాఠశాలలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈవో పద్మావతి తెలిపారు. విద్యార్థులతో పాటు అధ్యాపకులకు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.


VAARTHA CLASSIFIEDS

SITUATION VACANT

★ Required Traveling Sales Representative and a Tele-Caller knowledge of English, Hindi and local Language in Vijayawada. Contact: 9810463010.

(Ro.No.32561)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవసలిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

పల్నాడు జిల్లా వార్త



# గణపవరంలో 'బాబుతో నేను' కార్యక్రమం



నాదెండ్ల,అక్టోబర్26,(ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామంలో బుధవారం రాత్రి బాబుతో నేను కార్యక్రమాన్ని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గంగా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ తదనంతర పరిణామాలను వివరిస్తూ వా ్యపార వాణిజ్య సముదాయల వద్ద కరపత్రాలను గంగా శ్రీనివాసరావు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ సర్కార్ ప్రజల పక్షాన పోరాడుతున్న చంద్రబాబును అక్రమంగా నిర్బంధించి 45 రోజులు అయిందని, ఎన్ని కుట్రలు పన్నినా అంతిమ విజయం న్యాయానిదే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపవరం మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి నేత జాఫర్ ఖాన్‌కు ప్రత్తిపాటి పరామర్శ

చిలకలూరిపేట,అక్టోబర్26,(ప్రభాతవార్త: టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్ తండ్రి జాఫర్‌ఖాన్ ఆరోగ్యనిమిత్తం నరసరావుపేట పట్టణంలోని మహాత్మాగాంధి ఆసుపత్రినందు



చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం నరసరావుపేట లోని మహాత్మాగాంధి ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆరోగ్యవిషయాలు అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు షేక్ కరిముల్లా, పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జి ముల్లా కరిముల్లా, పార్టీ సీనియర్ నాయకులు కమాల్‌భాష గారు పాల్గొని జాఫర్‌ఖాన్‌ను పరామర్శించారు.

# మంత్రులకు ఘనస్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు



చిలకలూరిపేట, అక్టోబర్ 26, (ప్రభాతవార్త: సామాజిక సాధికార యాత్రపేరిట వైఎస్ఆర్ సిపి తలపెట్టిన బస్‌యాత్రలో పాల్గొనేందుకు గురువారం గుంటూరు నగరంలోని ఐబి బంగ్లాకు విచ్చేసిన మంత్రివర్యులు జోగిరమేష్, ఆదిమూలపు సురేష్ గార్లకు వైసిసి గుంటూరు,కృష్ణ,ఎన్‌టిఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్, ఎంపి ఆళ్ల అయోధ్య రామిరెడ్డిలు పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు.

# పసుమర్రు హైస్కూల్‌కు ఇన్వర్టర్ బహూకరణ

చిలకలూరిపేట,అక్టోబర్26,(ప్రభాతవార్త: పసుమర్రు గ్రామంలోని మద్దికామయ్య జిల్లా పరిషత్ హైస్కూల్‌కు కీర్తిశేషులు కక్కెర రాఘవయ్య గారి మనువడు ముద్దన నరసింహారావు అమరాన్



బ్యాటరీ ఇన్వర్టర్‌ను గురువారం బహుకరించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ పాఠశాలకు చేయూతని వ్వాలని ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వై హనుమంతురావు, తల్లిదండ్రుల కమిటి చైర్మన్ యర్రం వెంకటసుబ్బయ్య,15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, 16వ వార్డు కౌన్సిలర్ షేక్ మస్తాన్‌వలి, పూర్వ విద్యార్ధి సంఘ నాయకులు గద్దె హరిబాబు, గోపాళం మధుసూధనరావు, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జంపని శ్రీహరిబాబుకు ఘననివాళి

చిలకలూరిపేట,అక్టోబర్26,(ప్రభాతవార్త: పట్టణంలోని పండరీపురంకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు జంపని శ్రీహరిబాబు (72) బుధవారం మృతిచెందారు. కాగా గురువారం సిపిఎం సీనియర్ నాయకులు శ్రీహరిబాబు నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాలవేసి



నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభు ్యలను పరామర్శించి తమ ప్రగాడ సానుభూతిని తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీహరిబాబు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుచున్నారని, వామపక్ష ఉద్యమాలలో వీరి కుటుంబం షుమారుగా 30 సంవత్సరాలు పనిచేశారన్నారు. పెదనందిపాడులో తేళ్ల విజ్ఞాన కేంద్రానికి, పాలపర్రులో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సహాయ పడ్డారన్నారు. జనవిజ్ఞాన వేదకలో ప్రారంభంనుంచి పనిచేశారన్నారు. హైదరాబాద్‌లోని బసవతారకం కాన్సర్ ఆసుపత్రికి హరిబాబు రూ25లక్షల విరాళం అందచేశారు. కాగా సుదూర ప్రాంతాలనుంచి బంధువులు రావలసి ఉన్నందున శు క్రవారం మద్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు బొల్లు శంకరరావు, పేరుబోయిన వెంకటేశ్వర్లు, తియ్యగూర ప్రతాప్‌రెడ్డి, దొప్పలపూడి రమేష్, ఎన్ కాళిదాసు, శ్రీనివాసరెడ్డి, ఎవి శివయ , దార్ల బుజ్జిబాబు, వివికె సురేష్, ముత్తవరపు రవీంద్రబాబు, పోపూరి సుబ్బారావు, మానుకొండ ఉపేంద్ర, జంపని రామారావు, తదితరులు పాల్గొన్నారు. పల్నాడుజిల్లా సిపిఎం కార్యవర్గ సభ్యులు వై రాధాకృష్ణ, శ్రీహరిబాబు, తదితరులు జంపని శ్రీహరిబాబు మృతిపట్ల తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# 11వ వార్డులో అభివృద్ధి పనుల పరిశీలన



చిలకలూరిపేట, అక్టోబర్ 26, (ప్రభాతవార్త: పట్టణంలోని 11వ వార్డు మానుకొండవారిపాలెం నందు రూ60లక్షల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్లు, డ్రైనేజి పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, మున్సిపల్ ఎఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ సిఐగా సీతారామయ్య పదవీ బాధ్యతల స్వీకారం



చిలకలూరిపేటటౌన్, అక్టోబర్26, (ప్రభాతవార్త: అర్బన్ సిఐగా సీతారామయ్య గురువారం పదవీ భాద్యతలు స్వీకరించారు. సీతారామయ్యకు ఎస్‌ఐలు మోహన్ లోకేష్,మాచర్ల, ఎఎస్‌ఐలు రమేష్, అనంతలక్ష్మి, పట్టణ పోలీస్‌స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు.

# గ్రానైట్ అవకతవకలపై బొప్పూడి క్వారీలను పరిశీలించిన మైనింగ్ అధికారి

చిలకలూరిపేట,అక్టోబర్26,(ప్రభాతవార్త: మండలంలోని బొప్పూడి గ్రామ సర్వేనెంబర్ 324పి లోగల సిహెచ్ చెంచుకుమారి గ్రానైట్ క్వారి వ్యవహారంలో జరిగిన పలు అవకతవకల



వ్యవహారంపై నార్నె హనుమంతురావు మైనింగ్ సేఫ్టీ ఉన్నతాధికారులకు పిర్యాదు చేశారు. ఈ పిర్యాదుమేరకు గురువారం డిఎంఎస్ రఘుపతి పెద్దిరెడ్డి, మైనింగ్ సేఫ్టీ అధికారి అప్పలనాయుడు, అసిస్టంట్ జియాలజిస్ట్ ఆనంద్, నెల్లూరు సంబందిత అధికారులు విచారణ చేశారు. ఈ కార్యక్రమంలో బొప్పూడి గ్రామ సర్పంచ్ రమేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. విచారణ చేసి తగుచర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# ఉచిత వైద్యశిబిరం

నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త : నెల్లూరు సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ ను నిర్వహిస్తున్నట్లు హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నెల్లూరి రమేష్ గురువారం తెలిపారు. స్థానిక హాస్పటల్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంప్ వివరాలను తెలియజేశారు. సత్తెనపల్లి రోడ్డులోని తమ హాస్పటల్‌లో అక్టోబర్ 29 ఆదివారం ప్రపంచ పక్షవాత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. మెదడు, నరముల పక్షవాతానికి సంబంధించిన వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు

# రొంపిచర్ల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి మృతి



నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త : రొంపిచర్ల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ గెల్లి సుబ్బారెడ్డి (తెల్ల అబ్బాయి) గుండెపోటుతో మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పార్టీ వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే గోపిరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

# అగ్ని ప్రమాదంలో ఇళ్ళు కోల్పోయిన కుటుంబాలకు ఎమ్మెల్యే సహాయం



వినుకొండ,అక్టోబర్26,(ప్రభాతవార్త: మండలంలోని అందుగుల కొత్తపాలెం గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగి ఇళ్ళు కోల్పోయిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పరామర్శించారు. నిత్యావసర సరుకులు, ప్రభుత ్వం నుంచి రూ. 5వేలు, పార్టీ నుంచి రూ. 5వేలుతోపాటు ఎమ్మెల్యే సొంత నిధుల నుంచి మరో రూ. 5వేలు మొత్తంగా రూ. 15వేలు చొప్పున ఒక్కో కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మండల తహశీల్దార్, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 'నవరత్నాలుతో గడప గడపలో కాంతులు నింపిన జగన్: ఎమ్మెల్యే 'బొల్లా'



వినుకొండ,అక్టోబర్26,(ప్రభాతవార్త: పేదలందరూ ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని, నవరత్నాలతో గడప గడపలో జగన్ కాంతులు నింపారని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 180వ రోజు పట్టణంలోని ఓబయ్యకాలనీ సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా కోటనాల్ల బజారు, ఓబయ్యకాలనీలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరినీ పలకరించి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగ ం చేసుకోవాలని కోరారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకువస్తే పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రజలకు మంచి చేసే సీఎం జగన్‌ను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. గతంలో ప్రభుత్వ పథకాలు అందాలంటే కమీషన్లు ఇవ్వాల్సిన పరిస్థితి ఉండేదని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. పదేళ్ళు ఎమ్మెల్యేగా పని చేసిన జీ.వీ పట్టణ ప్రజల తాగునీటి సమస్యను తీర్చలేకపోయారని ఎద్దేవా చేశారు. తాను అధికారంలోకి వచ్చిన 3 నెలల్లోనే పట్టణ తాగునీటి సమస్యను తీర్చామన్నారు. అలాగే కొండ ఘాట్ రోడ్డు, గిరి ప్రదక్షిణ రోడ్డు, దేవాలయ నిర్మాణం, ఎన్ఎస్‌పి కాలువ కట్ట ఆధునీకరణ, ఎన్ఎస్‌పి స్థలంలో షాపింగ్ కాంప్లెక్స్ సముదాయం ఇలా వినుకొండను గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పథంలో నడిపించామని ప్రజలు అండగా నిలవాలని కోరారు. తప్పుడు ప్రచారం చేస్తున్న టీడీపీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షకీలా దస్తగిరి, ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్ ప్రదర్శన

నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్‌ను గురువారం నిర్వహించారు. ఈ



కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, దర్యాప్తులో ఉపయోగించే ఆయుధాలు, సాంకేతిక పరికరాల గురించి విద్యార్ధులకు అవగాహన కల్పించేందుకు ఓపెన్‌హౌస్ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పోలీస్‌శాఖ మరియు దేశరక్షణ విభాగాలలో పని చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ప్రేరణగా ఉంటాయని తెలిపారు. అదే విధంగా పోలీస్‌శాఖలో ప్రముఖ పాత్ర పోషించే జాగిలాల ప్రదర్శనను ఈ కార్యక్రమంలో విద్యార్థులు వీక్షించారని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రామచంద్రరాజు, డిఎస్పీలు కె.వి.మహేష్, చిన్నికృష్ణ, ఆర్.ఐ. రవికిరణ్, రమణారెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తు కోసమే టిడిపిని గెలిపించుకోవాలి

నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త : యువత భవిష్యత్తు కోసమే టిడిపిని గెలిపించుకోవాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం స్థానిక పార్టీ



కార్యాలయ ఆవరణలో కార్యకర్తల సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చంద్రబాబును తలచుకుంటే కళ్ల వెంట నీరు వస్తున్నాయన్నారు. అందరం కలిసి పని చేస్తేనే కష్టాలను ఎదుర్కొనగల్గుతామని తెలిపారు. అవినీతి లేని కేసులో చంద్రబాబును అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు వెళ్ళాలన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసమే చంద్రబాబు పని చేశారని తెలిపారు. ఏపిని అగ్రస్థానంలో ఉంచేందుకు ఆయన కృషి చేశారని తెలిపారు. ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. అధికారంలోకి వచ్చాక అందరికీ అవకాశాలు ఉంటాయన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కన్వీనర్ నాసరయ్య పోలీస్‌స్టేషన్‌కు తరలింపు


మాచర్ల, అక్టోబర్ 26 ప్రభాతవార్తః బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నాసరయ్యను గురువారం పోలీసులు స్టేషన్‌కు తరలించారు. నరమాలపాడు-కారంపూడి రహదారి అధ్వాన్న స్థితికి చేరడంతో అందుకు నిరసిస్తూ బీజేపీ నేతలు గురువారం పాదయాత్రకు పిలుపునిచ్చారు. కాగా పాదయాత్రకు ఎటువంటి అనుమతి లేదని పోలీసులు బుధవారం రాత్రి బీజేపీ నేతలకు నోటీసులు అందించారు. అయితే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ఉదయం 6 గంటల సమయంలో పోలీసులు నారసయ్య గృహానికి చేరుకొని ఆయన్ను స్టేషన్‌కు తరలించారు. కాగా నాసరయ్యను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దుర్గి పోలీస్‌స్టేషన్లో ఉంచినట్లు సమాచారం.

# 29న చేతన ఫౌండేషన్ ఆధ్వర్యాన కృత్రిమ పాదాలు పంపిణీ

మాచర్ల, అక్టోబర్ 26 ప్రభాతవార్తః పట్టణంలోని కేసీపి సిమెంట్ ఫ్యాక్టరీ గేటు వద్ద గల వీఎల్ దత్తు ఆడిటోరియంలో దివ్యాంగులకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యాన కృత్రిమ పాదాలు పంపిణీ చేయనున్నారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ ప్రతినిధులు కోరారు.

# ఈ క్రాప్‌లో అభ్యంతరాలను సవరించుకోండి: ఏడీఏ జగదీశ్వరరెడ్డి

మాచర్ల, అక్టోబర్ 26 ప్రభాతవార్తః మాచర్ల సబ్ డివిజన్ పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో ఈక్రాప్ ముసాయిదా జాబితా అందుబాటులో ఉంచామని, అభ్యంతరాలుంటే రైతులు సవరించుకోవాలని ఏడీఏ



జగదీశ్వరరెడ్డి సూచించారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌కు ఇదే చివరి అవకాశమని, తుది జాబితా విడుదల తరువాత మార్పులు, చేర్పులకు అవగాహన ఉండదని చెప్పారు. ఇందుకు సంబంధించి గ్రామ సభలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో 42804 హెక్టార్లలో పంటల సాగు జరిగిందని, ఈ క్రాప్ కూడా పూర్తయిందని వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ జగదీశ్వరరెడ్డి కోరారు.

# మండాదిలో ఎస్‌ఈబీ అధికారుల దాడులు

మాచర్ల, అక్టోబర్ 26 ప్రభాతవార్తః వెల్దుర్తి మండలం మండాదిలో గురువారం ఎస్‌ఈబీ అధికారులు దాడులు నిర్వహించారు. గృహాల్లో ఉంచిన 30 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించి ఇరువురిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని రిమాండ్‌కు పంపామని తెలిపారు.

# గోవిందరెడ్డి సేవలు ప్రశంసనీయం : ఎస్‌ఐ శ్రీహరి

మాచర్ల, అక్టోబర్ 26 ప్రభాతవార్తః వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ గురజాల డివిజన్ సభ్యుడు మెట్టు గోవిందరెడ్డి సేవలు ప్రశంసనీయమని ఎస్‌ఐ శ్రీహరి అన్నారు. గోవిందరెడ్డి ఆధ్వర్యాన గురువారం మండల కేంద్రమైన వెల్దుర్తిలోని ఎస్సీ కాలనీలో పేదలకు బియ్యం, దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌ఐ శ్రీహరి మాట్లాడుతూ పేదల కోసం ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. కరోనా



సమయంలో కూడా గోవిందరెడ్డి భోజనం, మంచినీటి వసతి కల్పించారన్నారు. ఏతోడూ లేని తమను ఆశ్రయిస్తే తమ ఆశ్రమంలో ఆహారం, దుస్తులు వంటి సదుపాయాలను కల్పిస్తామని గోవిందరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమలో రాయనూతల సురేష్, ఎల్నోరమ్మ, ఆదిరాల యోహాన్, మాజీ ఎంపీటీసీ దాసరి సుందరరావు, మాణిక్యం, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# నివాస గృహాల మధ్య వరాహాల సంచారం

సత్తెనపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త : నివాస గృహాల మధ్య పందులు సంచరిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కొల్లా వెంకటేశ్వరరావు



గురువారం ప్రెస్‌నోట్ విడుదల చేశారు. సోషల్ మీడియాలో కొద్ది రోజులు ఈ సమస్యపై పోస్టులు రావడంతో అధికారులు స్పందించి ఇబ్బంది లేకుండా చేశారన్నారు. అయితే ఈ సమస్య మళ్ళీ మొదటికి వచ్చిందన్నారు. విద్యుత్‌శాఖ కార్యాలయం సమీపంలో పందులు సంచరిస్తున్నాయన్నారు. న్యాయమూర్తులు సైతం ఆ రహదారిలో వచ్చి వెళ్తుంటారని తెలిపారు. స్థానిక ప్రజలు పందుల సంచారంతో ఆందోళనకు గురవుతున్నట్లు కొల్లా వెంకటేశ్వరరావు తెలియజేశారు.

# రైతులను ఆదుకునే ఆలోచన ప్రభుత్వానికి లేదు : జనసేన



సత్తెనపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త : రైతులను ఆదుకునే ఆలోచన ప్రభుత్వానికి లేదని, రాష్ట్రం ఎడారిగా మారిందని జనసేన నాయకులు అన్నారు. ఆ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు సత్తెనపల్లిలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారపార్టీ ప్రభుత్వ సొమ్ముతో ఎన్నికల ప్రచారం చేస్తుందన్నారు. అంబటి రాంబాబుకు తన శాఖపై అవగాహన లేదన్నారు. ఆయనపై చెప్పులు విసిరే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. చివరకు మురుగునీటిపై ఆధారపడి రైతులు పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. పొలాలు ఎండిపోతే మట్టి తవ్వుకోవాలని మానసిక స్థితి సరిగా లేని అంబటి అనుకుంటున్నారని ఎద్దేవ చేశారు. నియోజకవర్గంలో చేస్తున్న సంకల్పయాత్రపై ఒక జిల్లా అధ్యక్షునిగా జనసేనలో ఉన్న ఒక వర్గం తనకు సమాచారం ఇవ్వలేదన్నారు. ఆ వర్గం కేవలం స్వలాభం కోసం ఆ కార్యక్రమం చేస్తున్నారని తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేసే వారిపై అధిష్ఠానం చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వరరావు హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు శిరిగిరి శ్రీనివాసరావు, తిరుమలశెట్టి మల్లేశ్వరి, పసుపులేటి వెంకటస్వామి, అనీష్, బత్తిన శ్రీనివాసరావు, బి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి కళాశాలలో యూనివర్శిటీ కబడ్డీ పోటీలు



నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త : కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఆచార్య నాగార్జున యూనివర్శిటీ అంతర్ కళాశాలల పురుషుల కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు గురువారం తెలియజేశారు. కళాశాలలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు తెలిపారు. ఈ నెల 31వతేదీ నుండి నవంబర్ 1వతేదీ వరకు పోటీలు జరుగుతాయన్నారు. యూనివర్శిటీ పరిధిలోని అన్ని కళాశాలల నుండి విద్యార్థులు పోటీలలో పాల్గొనవచ్చున్నారు. విద్యార్థులు టెన్త్ మార్క్‌లిస్ట్, ఆధార్‌కార్డు, ఐడీ కార్డు తీసుకురావాలన్నారు. ఈ నెల 30వ తేదీ లోపు టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఈదర ఆదిబాబు 9985373066 అనే ఫోన్ నెంబర్‌లో సంప్రదించి తమ జట్ల పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. నాకౌట్ కమ్ లీగ్ పద్ధతిలో పోటీలు జరుగుతాయని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా తెలియజేశారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు శివశక్తి ఫౌండేషన్ సహాయం



వినుకొండ,అక్టోబర్26,(ప్రభాతవార్త: అగ్ని ప్రమాదం జరిగి ఇళ్ళు కోల్పోయి నిరాశ్రయులైన మండలంలోని అందుగుల కొత్తపాలెం గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలకు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ద్వారా జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు నిత్యవసర వస్తువులు, బియ్యం, బట్టలు, వంటసామాగ్రితో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు వెంటనే పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కర్నాటి వెంకటరెడ్డి, మాదాల చిరంజీవి, ఆకుమల్ల కాశిం, చల్లా ప్రసాద్, ఎంపిటిసి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేసానుపల్లిలో రూ.22.85 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం



నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త : మండలంలోని కేసానుపల్లి గ్రామంలో రూ.22.85 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అద్భుతమైన పథకాలలో జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంప్ ఒకటని తెలిపారు. పేదల ఆరోగ్య రక్షణే లక్ష్యంగా ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. సురక్ష క్యాంప్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో పేదలకు అందిస్తున్న వైద్యసేవలు, ఉచిత వైద్య పరీక్షలు తప్పనిసరిగా గ్రామస్తులు, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయం, వాలంటీర్ల ద్వారా తెలుసుకొని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొత్తం ఏడు రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి నాణ్యమైన మందులను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను నాడు - నేడుతో కార్పోరేట్ ఆసుపత్రులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికీ మెరుగైన ఆరోగ్యాన్ని అందించేందుకు ప్రభుత్వం విప్లవాత్మకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. ఇంటి వద్దకే వచ్చిన ఇటువంటి సౌకర్యాన్ని వినియోగించుకునే అవకాశం అందరి ముందు ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తులకు వైద్యసేవలు అందే విధంగా చూడాలని అధికారులకు, సిబ్బందికి ఎమ్మెల్యే గోపిరెడ్డి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నేతల పూజలు



నరసరావుపేట టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త : పట్టణంలోని యోగానంద శ్రీలక్ష్మీ నృశింహస్వామి ఆలయాన్ని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సందర్శించారు. స్థానిక 2వ వార్డులోని పులుపులవారివీధిలో వేంచేసియున్న యోగా నంద శ్రీలక్ష్మీ నృశింహస్వామి దేవాలయం నిర్మిస్తున్న గుడిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ దేవాలయ కమిటీ ఆహ్వానం మేరకు నిర్మాణంలో ఉన్న ఆలయాన్ని సందర్శించడం జరిగిందన్నారు. దేవాలయ నిర్మాణానికి సంబంధించి రూ.9 లక్షలను కాంట్రాక్టర్‌కు ఈ సందర్భంగా అందజేసినట్లు తెలిపారు. దేవాలయ నిర్మాణం వేగవంతంగా, నాణ్యతగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఆయన వెంట పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.



# తిన్న వెంటనే ఇలా చేస్తున్నారా?..

భోజనం చేసిన వెంటనే ఓ కప్పు కాఫీ/టీ తాగడం.. నిద్ర పోవడం.. ఇలాంటి అలవాట్లు ఎంతోమందికి ఉంటాయి. మీరూ అంతేనా? అయితే ఈ అలవాట్లను ఎంత త్వరగా మానుకుంటే ఆరోగ్యానికి అంత మంచిదంటున్నారు నిపుణులు. తెలిసో, తెలియకో చాలామంది చేసే ఈ పొరపాట్ల కారణంగా జీర్ణ వ్యవస్థ పనితీరుపై ప్రతికూల ప్రభావం పడుతుందని, తద్వారా కొంతమందిలో లేనిపోని అనారోగ్యాలకు ఇది దారి తీస్తుందని అంటున్నారు. మరైతే భోజనం చేసిన వెంటనే చేయకూడని ఆ పనులేంటో మనమూ తెలుసుకుందాం...

**స్నానం చేస్తున్నారా ?**
తిన్న వెంటనే స్నానం చేయడం కొంతమందికి అలవాటు. అలాంటి వారు ఈ అలవాటును మానుకోవడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. సాధారణంగా తీసుకున్న ఆహారం జీర్ణం కావడానికి ఎక్కువ శక్తి, పొట్టకు సరైన మొత్తంలో రక్తప్రసరణ అవసరం. అయితే స్నానం వల్ల ఆ రక్తం చర్మం వైపు ప్రసరించి శరీర ఉష్ణోగ్రతను అదుపు చేస్తుంది. ఫలితంగా ఆహారం జీర్ణం



కావడానికి మరింత ఎక్కువ సమయం పడుతుంది. దీని కారణంగా అజీర్తి వంటి జీర్ణ సంబంధిత సమస్యలు తలెత్తుతా యంటున్నారు నిపుణులు. అందుకే భోంచేశాక 30 లేదా 40 నిమిషాల తర్వాతే షవర్ చేయమంటున్నారు.

**గంట తర్వాతే ఇవి !** భోజనం చేసిన వెంటనే కొంతమందికి టీ/కాఫీ తాగే అలవాటుంటుంది. అయితే దీనివల్ల మనం తీసుకున్న ఆహారంలోని పోషకాలు, ఐరన్.. వంటివి గ్రహించే శక్తి శరీరానికి క్రమంగా తగ్గుతుందని చెబుతోంది ఓ అధ్యయనం. ఇందుకు వీటిలోని ఫినోలిక్ సమ్మేళనాలే కారణమట! కాబట్టి తిన్న వెంటనే కాకుండా గంటయ్యాక అదీ తక్కువ మోతాదులో తాగితే ఎలాంటి సమస్యా ఉండదట!

ఇక తిన్న వెంటనే గడగడా నీళ్లు తాగేసే వారే లేకపోలేదు. ఇలా చేస్తే తీసుకున్న ఆహారం జీర్ణం కావడానికి పొట్టలో ఉత్పత్తయ్యే ఎంజైమ్స్, జీర్ణ రసాలు.. తక్కువగా విడుదలవుతాయట! ఫలితంగా ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. కాబట్టి భోజనం చేసిన వెంటనే కాకుండా గంటయ్యాక ఓ గ్లాసు నీళ్లు తాగమంటున్నారు నిపుణులు.

**పండ్లు అప్పుడైతే మరీ మంచిదట !...** తిన్న వెంటనే ఏదో ఒక పండు తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది అని నిపుణులు చెబుతుంటారు. ఇది నిజమే అయినా భోంచేశాక తీసుకునే కంటే అల్పాహార సమయంలో/పరగడుపున తీసుకున్నట్లయితే వాటిలోని పోషకాలను శరీరం మరింత సమర్థంగా గ్రహిస్తుందని చెబుతున్నారు. మరికొంత మంది నిపుణులు. ఒకవేళ భోజనం తర్వాత తీసుకుంటే ఇతర పదార్థాలతో అది కలిసిపోయి వాటిలోని



సంపూర్ణ పోషకాలు శరీరానికి అందవన్నది వారి అభిప్రాయం! కాబట్టి పండు తినాలనుకుంటే బ్రేక్‌ఫాస్ట్‌గా, మిడ్‌మీల్‌గా (అల్పాహారం, లంచ్‌కి మధ్యలో), అదీ కాదంటే సాయంత్రం స్నాక్‌గా తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందంటున్నారు. అయితే ఒక్కొక్కరి ఆరోగ్య స్థితి, శరీర తత్వం ఒక్కోలా ఉంటుంది. కాబట్టి ఈ సమస్యలన్నీ అందరిలో తలెత్తాలని లేదు. అందుకే ఈ అలవాట్ల కారణంగా మీ ఆరోగ్యంలో ఏదైనా అసౌకర్యం కలిగినట్లనిపిస్తే వెంటనే వాటిని ఆపేసి.. డాక్టర్ సలహా తీసుకోవడం మంచిదన్నది నిపుణుల అభిప్రాయం. ❑

# ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో..

పారిశుద్ధ కార్మికుల తరపున పోరాడి.. న్యాయవాదిగా తనేంటో నిరూపించుకున్నారు ఇషాసింగ్. కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్ పరీక్షలో ఆల్ ఇండియాలో ఆరో ర్యాంకు సాధించిన ఘనత సిమ్రన్‌ది. కృత్రిమమేథ, మెషిన్‌లెర్నింగ్‌లో తనేంటో నిరూపించుకున్న అమ్మాయి అనుష్త. ఐపిఎస్ అయితే ప్రజలకు మరింత సేవ చేయొచ్చన్న లక్ష్యంతో పోలీస్ వృత్తిలో అడుగుపెట్టి తాజాగా శిక్షణ పూర్తిచేసుకున్నారు వీరంతా మరి గూర్చి మనం తెలుసుకుందాం...

**కమాండ్ పరేడ్‌కు సారథ్యం.. అనుష్తా కాలియా....** నా విద్యా



భ్యాసమంతా ఢిల్లీలోనే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బిటెక్ పూర్తి చేశా. తర్వాత డేటా సైంటిస్ట్‌గా ఉద్యోగంలో చేరి మెషిన్‌లర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో పనిచేశా. పోస్ట్‌గ్రాడ్యుయేషన్ కోసం సైకాలజీని ఎంచుకొన్నా. అయితే సామాజిక సేవపై ఇష్టంతో పిజి చదువుతూనే, సివిల్స్‌పై దృష్టి సారించా. తొలి ప్రయత్నంలోనే 143వ ర్యాంకు సాధించి ఐపిఎస్‌కు ఎంపికయ్యా. అకాడమీలో ఇండోర్, ఔట్‌డోర్ శిఓణలో చాలా కష్టపడ్డా. శారీరకంగా, మానసికంగా ఎన్నో సవాళ్లను అధిగమించా. గ్రేహౌండ్స్ శిక్షణలో.. నెలరోజుల జంగిల్ వార్‌ఫేర్ శిక్షణలో భాగంగా అడవిలోనే ఉన్నాం. శిక్షణ మొత్తంలో అది నాకు చాలా క్లిష్టమైన సమయం. శిక్షణలో రోజువారీ షెడ్యూల్ తీరిక లేకుండా ఉండేది. సాయంత్రం కొంత సమయం లభించేది. ఆ సమయాన్నీ వదలకుండా కష్టపడ్డా. ఆ కష్టం ఎక్కడికీ పోలేదు. మొత్తం శిక్షణలో బెస్ట్ ఔట్‌డోర్ ప్రొబెషనర్‌గా ఎంపికయ్యా. ప్రతిష్ఠాత్మకమైన 'ది ఐపిఎస్ ఆఫీసర్స్ స్వార్డ్ ఆఫ్ ఆనర్ దక్కించుకున్నా. దీక్షాంత్ పరేడ్‌కు కమాండర్‌గా వ్యవహరించబోతున్నా. ఇకపై ఎజిఎంయూటీ కేడర్‌లో పనిచేస్తు. పోలీస్ వృత్తి పట్ల మహిళల్లో చాలా అపోహలున్నాయి. కానీ మహిళల సమస్యలు తోటి మహిళలకే అర్థమవుతాయి. అందుకే అమ్మాయిలకు ఈ రంగంపై దృష్టి పెట్టాలని సలహానిస్తుంటా.

**న్యాయవాదిగా.. ఐపిఎస్‌గా.... - ఈషాసింగ్....**
మాది ఉత్తర్‌ప్రదేశ్ అయినా నాన్న వైపి సింగ్ మహారాష్ట్ర కేడర్ ఐపిఎస్ కావడంతో అక్కడే స్థిరపడ్డాం. నా చదువంతా ముంబయిలోనే సాగింది. అక్కడే నేషనల్ లా స్కూల్‌లో న్యాయవిద్య పూర్తిచేసి బాంబే హైకోర్టులో న్యాయవాదగా ప్రాక్టీస్ చేశాను. పారిశుద్ధ్య కార్మికులు విధి నిర్వహణలో మరణిస్తే రూ.10లక్షలు పరిహారం ఇవ్వాలంటూ వాళ్ల తరపున వాదించి కేసు గెలవడం నా జీవితంలో మరిచిపోలేని అనుభూతి. కానీ నాన్న ప్రభావం నాపై ఎక్కువ. అందుకే న్యాయవాదిగా కన్నా ఐపిఎస్‌గా ప్రజలకు ఎక్కువ సేవ చేయగలనని అనిపించింది. నా దృష్టిలో ప్రజలకు సేవ చేసే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థ ప్రభుత్వమే. ప్రజలకు ఏదైనా అవసరమైతే ప్రభుత్వం దగ్గరికే వస్తారు. నేరరహిత అంశమైనా సరే పోలీసులనే ఎక్కువగా ఆశ్రయిస్తారు కాబట్టి పోలీస్‌శాఖలో చేరాలనుకున్నా. న్యాయవాద నేపథ్యముండటం నా సివిల్స్ సన్నద్ధతకు కలిసి వచ్చింది. తొలి





ప్రయత్నంలోనే ఐపిఎస్ సాధించా. విధి నిర్వహణలో క్రిమినల్ జస్టిస్ సిస్టమ్‌ను సమర్థంగా అమలు చేయడంపైనే దృష్టి సారిస్తా. ప్రస్తుతం సంప్రదాయ పద్ధతిలో చేసే నేరాలు తగ్గిపోయాయి. సైబర్‌క్రైమ్ నేరాలు పెరిగాయి. కానీ దర్యాప్తులో ఆ కేసుల పెండెన్సీ 95 శాతం వరకుంది. దాన్ని తగ్గించడమే నా ముందున్న లక్ష్యం.

**ఆర్మీ నుంచి ఐపిఎస్‌కు..... - సిమ్రన్ భరద్వాజ్**
మా స్వస్థలం హరియాణా. నాన్న ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో పనిచేశారు. ఆయన ఉద్యోగరీత్యా నా చదువంతా వివిధ ప్రాంతాల్లో సాగింది. ఇంటర్ జమ్మూకశ్మీర్‌లో చదివిన నేను ఢిల్లీలోని కమలానెహ్రూ కళాశాలలో జర్నలిజం చేశా. అక్కడ ఉండగానే సివిల్స్‌పై దృష్టి సారించా. ప్రజలకు సేవ చేసేందుకు అదే మంచి మార్గమనిపించింది. 2021లో తొలుత కంబైన్డ్ డిఫెన్స్ సర్వీస్(సిడిఎస్) పరీక్షకు హాజరయ్యా అఖిల భారత స్థాయిలో 6వ ర్యాంకు సాధించా. అలాగని సివిల్స్‌ని వదిలేయలేదు. పట్టుదలగా చదివేదాన్ని. కొవిడ్ లాక్‌డౌన్ సమయంలో యూపిఎస్సీ టాపర్ల వీడియోలను చూస్తూ, ప్రణాళికను రూపొందించుకున్నా. తొలి ప్రయత్నంలోనే విజయం సాధించా. 2021లో వెలువడిన సివిల్స్ ఫలితాల్లో 172వ ర్యాంకుతో ఐపిఎస్‌కు ఎంపికయ్యా. గుజరాత్ కేడర్ ఐపిఎస్‌గా అక్కడి పోలీసింగ్‌లో సమర్థురాలిగా పేరు తెచ్చుకోవాలనేదే నా ఉద్దేశం. అంతర్గత భద్రత అంశాలైన నక్సలిజం, తీరప్రాంత రక్షణపై దృష్టి సారిస్తా. ❑

# జుట్టు సన్నగా ఉందా ?

మన శరీరంలో ఐరన్ తక్కువగా ఉన్నప్పుడు జుట్టు రాలే సమస్య ఎక్కువవుతుంది. కాబట్టి మీరు తీసుకునే ఆహారంలో ఐరన్ ఎక్కువగా లభించే తోటకూర, బీట్‌రూట్, క్యారట్, బెల్లం.. వంటివి భాగం చేసుకోండి. అలాగే మీరు తరచూ పెట్టుకునే హెన్నాలో గుడ్డులోని తెల్లసొనని జత చేయండి. ఒకవేళ మీరు గుడ్డు వాసన వచ్చినా పర్లేదనుకుంటే పూర్తి గుడ్డుని (తెల్లసొన+పచ్చసొన) కూడా కలుపుకోవచ్చు. గుడ్డులో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇలా గుడ్డుని హెన్నాలో భాగం చేసుకోవడం వల్ల జుట్టుకు ప్రొటీన్లు అందుతాయి. తద్వారా కురులు దృఢంగా మా తాయి. కొంతమంది మార్కెట్‌లోని దొరికే హెన్నా ఉత్పత్తుల్ని వాడడానికి సంశయిస్తుంటారు. అలాంటి వారు ఇంటి దగ్గరే హెన్నాని తయారుచేసుకోవచ్చు. అదెలాగో అంటే హెన్నాకోసం ముందుగా.. గోరింటాకు పొడి, మెంతి పొడి, మందార పూరేకల పొడి.. ఈ మూడింటినీ సమపాళ్లలో తీసుకోవాలి. వీటన్నింటినీ కలుపుకొని ఒక డబ్బాలో భద్రపరచుకోండి.

మీరు హెన్నా పెట్టుకోవాలనుకున్న ముందు రోజు రాత్రి ఒక కప్పు పొడిని ఇనుప పాత్రలోకి తీసుకోండి. దానిలో సరిపడినన్ని నీళ్లు పోసి పేస్ట్‌లా కలుపుకోండి. మరునాడు ఉదయం హెన్నా పెట్టుకునే అరగంట ముందు.. ఒక కప్పు పెరుగు, ఒక గుడ్డుని ఈ మిశ్రమానికి జత చేయండి. ఆపై దీన్ని జుట్టుకి పట్టించి అరగంట పాటు అలాగే ఉంచిన తరువాత చన్నీళ్లతో తలస్నానం చేయండి. మరుసటి రోజు షాంపూతో రుద్దుకుంటే సరిపోతుంది. ఇలా వారానికి ఒకసారి చేస్తే కొద్దిరోజుల్లోనే చక్కటి ఫలితాన్ని



పొందుతారు. దీంతోపాటు మీకు సమయం ఉంటే ఒక కప్పు కొబ్బరినూనె, అరకప్పు ఆలివ్ ఆయిల్, అరకప్పు ఆముదం నూనెని కలుపుకొని పెట్టుకోండి. ఈ నూనెను వారానికి రెండు నుంచి మూడు సార్లు జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల దాకా పట్టిస్తే జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరిగే అవకాశం ఉంటుంది. ❑


# మెరిసే మేనికి పచ్చ కర్పూరం..

ప్రసాదాలు, మిఠాయిల్లో కాస్త పచ్చకర్పూరం వేస్తే వచ్చే సువాసనే వేరు. ఆరోగ్యాన్నీ అందించే దీన్ని అందం పరిరక్షణ లోనూ వాడతారని తెలుసా?



- ముఖంపై మచ్చలు, మొటిమలుంటే.. చెంచా నిమ్మ రసంలో కాస్త పచ్చ కర్పూరం కలిపి సమస్య ఉన్నచోట రాయండి. ఆరాక చల్లటి నీటితో కడిగితే ఫలితం కనిపిస్తుంది.
- కొబ్బరినూనెలో ఈ పొడిని కలిపి, మాడుకు మృదువుగా మర్దనా చేయాలి. గంట తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో తలస్నానం చేస్తే చుండ్రు తగ్గుతుంది. రక్తప్రసరణ బాగా జరిగి, జుట్టు రాలే సమస్యా దూరమవుతుంది. చిటికెడు పచ్చర్పూరం పొడి కలిపిన నీటితో తరచూ స్నానం చేస్తే.. చర్మ సమస్యలు దూరమవుతాయి.
- గోళ్లకు ఇన్‌ఫెక్షన్ సోకినా పచ్చకర్పూరంతో చెక్ పెట్టొచ్చు. కొబ్బరినూనెను గోరువెచ్చగా వేడి చేసి దానికి కాస్త పచ్చ కర్పూరం పొడి కలపాలి. ఆ నూనెలో గోళ్లను మునిగేలా ఉంచి, తర్వాత కడిగేస్తే సరి. ఇలా తరచూ చేస్తే ఇన్‌ఫెక్షన్లు దూరమవుతాయి.
- చర్మంపై అలర్జీలు వచ్చినా, వాటి వల్ల కలిగే దురద నుంచి ఉపశమనం కావాలన్నా కొబ్బరి నూనెలో పచ్చ కర్పూరం కలిపి రాయొచ్చు. త్వరిత ఉపశమనం కలుగుతుంది. మచ్చల్లాంటివీ ఉండవు. ❑

## చెలిచిట్కా



నెయిల్ పాలిష్ రిమూవర్‌ను తరచూ వాడటం వల్ల గోళ్లు నునుపూ.. మరుపూ కోల్పోయి రంగుమారినట్లు కనిపిస్తున్నాయా. ఈ సారి గోళ్లకు రంగువేయకుండా నాలుగైదు రోజుల పాటు ఆలివ్ అయిల్‌తో గోళ్ల చుట్టూ మెల్లగా మర్దన చేసి చూడండి. ❑

# సెల్ రోటి

**కావలసినవి :** బియ్యం : 2 కప్పులు, పంచదార : 3 టేబుల్ స్పూన్లు, నెయ్యి : 3 టేబుల్ స్పూన్లు, పాలు : అరకప్పు, బియ్యప్పిండి : టేబుల్‌స్పూను (అఇవసరమైతేనే), నూనె : వేయించడానికి సరిపడా

**తయారుచేసే విధానం :**
బియ్యం 8 గంటల పాటు నాన బెట్టాలి. నీళ్ల వంపేసి మిక్సీలో వేసి మెత్తగా రుబ్బాలి. అందులోని పంచదార, నెయ్యి, పాలు కూడా పోసి మరోసారి పేస్టులా మెత్తగా అయ్యేవరకూ రుబ్బాలి. పిండి మరీ జారుగా కాకుండా కాస్త గట్టిగానే ఉండాలి. రుబ్బిన తరవాత ఇంకా పలుచగా అనిపిస్తే బియ్యప్పిండి వేసి కలపాలి. 2. ఇప్పుడు పిండిని ప్లాస్టిక్ కవర్‌లో వేసి దానికి రంధ్రం పెట్టి కాస్త పెద్ద సైజు చెగోడీ మాదిరిగా గుండ్రంగా చుట్టినట్లుగా కాగిన నూనెలో వేసి బంగారువర్ణంలోకి మారే వరకూ వేయించి తీయాలి. ❑



## యోగముద్రలో అమ్మవారు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో కంచి ఒకటి. కాంచీపురం, కాంజీవరం పేర్లతోనూ పిలుచుకుంటాం. మధురైలోని మీనాక్షి అమ్మవారి ఆలయం, తిరుచిరాపల్లి సమీపంలోని తిరువనైకవిల్ అఖిలాండేశ్వరి అమ్మవారి ఆలయం. కంచి కామాక్షమ్మ దేవాలయం తమిళనాట పేరు పొందిన అమ్మవారి ఆలయాలు. అమ్మవారి అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన కంచిలో అమ్మవారు పద్మాసనంలో యోగముద్రలో ఉండటం ప్రత్యేకత. ఈ ఆలయం ఐదెకరాల స్థలంలో ఉంది. ఆవరణలో పెద్ద తటాకం కూడా ఉంది. ఈ ఆలయ సమీపంలో వరాహ దేవాలయం (తిరు కాల్వనూర్ దివ్యదేశ) ఉండేది. గుడి శిథిలమవటంతో మూల విగ్రహాన్ని అమ్మవారి ఆలయంలో పునఃప్రతిష్ఠించారు. గర్భగుడి ఎదుట గాయత్రీ మండపం, అరూపలక్ష్మి, స్వరూపలక్ష్మి విగ్రహాలున్నాయి. అమ్మవారి ఉగ్రరూపాన్ని శాంతపరచటానికి, ఆదిశంకరాచార్యులు స్థాపించిన శ్రీచక్ర యంత్రం ఉంది. కామాక్షి అమ్మవారిని పరబ్రహ్మ స్వరూపిణిగా పూజిస్తారు. చేతుల్లో చెరకుగడ, చిలుక, పాశ, అంకుశాలను ధరించి దర్శనమిస్తుంది. అమ్మవారు ఇసుకతో చేసిన శివలింగంతో మామిడిచెట్టు కింద తపస్సు చేయగా శివుడు ప్రత్యక్షమై కామాక్షి దేవతను వివాహం చేసుకున్నాడు. కంచిలో ఏటా రథోత్సవం, తెప్పోత్సవం, శంకర జయంతి, వసంత ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ❑



ఆధ్యాత్మికం

# సరైన సమాధానంతోనే..

కొందరు అమ్మాయిలు వెళ్లిన ఇంటర్వ్యూలో పాత కొలువు నుంచి బయటకెందుకు రావాలని అనుకుంటున్నావని అడిగితే, సరైన సమాధానం ఇవ్వలేకపోతారు. ఇది వాళ్ల అర్హతలను తారుమారు చేస్తుంది. దాంతో కొత్త కొలువును దక్కించుకోలేకపోయితారు. అందుకు ఇలాంటి ప్రశ్నలు ఎలా ఎదుర్కోవాలో నిపుణులు చెబుతున్నారు.

కొత్త చోటకు ఇంటర్వ్యూ కెళ్లినప్పుడు పాత కొలువును వదిలి రావడానికి కారణాన్ని చెప్పాల్సి ఉంటుంది. ఈ రెండింటికీ సరైన సమాధానం చెప్పడం అత్యంత ముఖ్యం లేదంటే ఆశించింది దక్కదు. అందుకే సరైన సమాధానం చెప్పడానికి సిద్ధం కావాలి. పాత సంస్థ గురించి తక్కువగా మాట్లాడకూడదు. అలాగే అక్కడి బాధ్యతల్లో అసంతృప్తి కలిగిన కారణమే. ఈ కొత్త కొలువుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పడమూ సరికాదు. ఆచితూచి చెప్పే సమాధానాలే కొత్తచోట అర్హత సాధించేలా చేస్తాయి.

**ఇలా చెప్పొచ్చు.** గత సంస్థ నుంచి బయటకు రావడానికి కారణాన్ని పలు రకాలుగా చెప్పొచ్చు. పాత సంస్థలో చాలా ఏళ్లగా చేస్తుండటంతో ఎదుగుదల కనిపించడం లేదనొచ్చు. ఆ అనుభవంతో వేరేచోట స్థానాన్ని దక్కించుకొని పెరగనున్న ఆదాయంతో ఆర్థికంగానూ ఎదుగుదల ఉంటుందనే ఆలోచనే ఈ అడుగువేసేందుకు కారణమైందనాలి. చదువు పూర్తయ్యాక, తెలిసిన వాళ్ల చెప్పడంతో చేరానని, అయితే అనుకున్న కెరియర్‌కు సంబంధించిన అవకాశాలు ఇక్కడ ఉండటంతో ఇంటర్వ్యూకి వచ్చానని చెప్పాలి. కలలు కన్న లక్ష్యాన్ని సాధించాలంటే ఈ తరహా సంస్థలో అవకాశాలుంటాయన తెలిసిందనాలి. నా నైపుణ్యాలన్నింటినీ వినియోగించే అవకాశం ఉండని పాత ఉద్యోగంలోకన్నా, సవాళ్లను ఎదుర్కొంటూ పనిచేయాలనే అభి.ప్రాయమే ఈ కొత్త ప్రయత్నమని చెబితే చాలు. ❑

కొత్త లక్ష్యాలతో ముందు కెళ్లొచ్చని భావస్తున్నట్లు చెప్పడం బాగుంటుంది. మీ రంగంలో ఆధునిక సాంకేతికతను తెలుసుకొనే అవకాశం కోసం ఎదురు చూస్తున్నానని చెప్పినా ఫర్వాలేదు.



# దీపావళికి 'గేమ్ ఛేంజర్' తొలి పాట

రామ్‌చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ పాన్‌ఇండియా మూవీ గేమ్ ఛేంజర్.. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేసన్స్ బ్యానర్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. భారీబడ్జెటన నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తునానరు. సౌత్ ఇండియన్ సినిమా రేంజ్‌ను నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లిన శంకర్ మేకింగ్ ఎలా ఉంటుందో తెలిసిందే.. ప్రస్తుతం సినిమా శరవేగంగా పూర్తవుతోంది.. ఈ నేపథ్యంలో దసరా సందర్భంగా మేకర్స్ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.. దీపావళి సందర్భంగా ఈచిత్రం నుంచి తొలి సాంగ్‌ను విడుదల అవుతుందని ప్రకటించారు.. తమన్ సంగీతం అందిస్తున్నారు. కియారా ఆద్వానీ హీరోయిన్‌గా నటిస్తోంది.. అంజలి, సముద్రఖని, ఎస్‌జె సూర్య, శ్రీకాంత్, సునీల్, నవీన్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.




# సందీప్ కిషన్ 'ఊరు పేరు భైరవ కోన'

ప్రామిసింగ్ హీరో సందీప్ కిషన్, టాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ ఫాంటసీ అండ్ అడ్వెంచరస్ యాక్షన్ థ్రిల్లర్ ఊరు పేరు భైరవ కోన.. విడుదలకు సిద్ధమైంది.. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర సమర్పిస్తునానరు. బాలాజీ గుత్తా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన



ప్రమోషన్ కంటెంట్‌కు మంచి స్పందన వచినచంది.. ఫస్ట్ సింగిల్ నిజమే చెబుతున్న చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. తాజాగా మేకర్స్ రెండో సింగిల్ అప్‌డేట్‌తో వచ్చారు.. సెకండ్ సింగిల్ హమ్మా..హమ్మా ఈనెల 28న విడుదల కానుంది.. ఈసందర్భంగా అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశారు.. వర్ష బొల్లమ్మ, కావ్యథాపర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు.

# 'కీడా కోలా' సెకండ్ సింగిల్ రిలీజ్

తన తొలి రెండు చిత్రాలతో బ్లాక్‌బస్టర్ విజయాలను అందించిన యంగ్ టాలెంటెడ్ దర్శకుడు తరుణ్‌భాస్కర్ దాస్యం తన మూడోచిత్రంగా యూనిక్ క్రైమ్ కామెడీ మూవీ కీడా కోలాతో వస్తున్నారు. హీరో రానా దగ్గుబాటి సమర్పిస్తున్న ఈచిత్రంట్రైలర్ ఇటీవల విడుదలైన సినిమాపై అంచనాలను పెంచేసింది.. ఫస్ట్‌సింగిల్ డిపిరి డిపిరికు మంచి స్పందన వచ్చింది. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం నుంచి సెకండ్ సింగిల్ కయ్యాల చిందాట.. పాటను ఇపుడు విడుదల చేశారు.. ఈపాట చిత్రపై మరింత క్యూరియాసిటీని పెంచేసింది.. విజి సైన్మా బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం1గా రూపొందుతోంది.. ఈచిత్రాన్ని కె.వివేక్ సుదాంషు, సాయికృష్ణ గద్వాల్, శ్రీనివాస్ కౌశిక్, శ్రీపాద్ నిర్మిస్తున్నారు. కీడా కోలా చిత్రం నవంబర్ 3న ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.



# సూర్య 43వ చిత్రం కోసం..



సూరారై పొట్రు (ఆకాశం నీ హద్దురా) కి దర్శకత్వం వహించిన సుధా కొంగర, హీరో సూర్య 43వ చిత్రం కోసం మరోసారి కలిసి పనిచేస్తున్నారు. ఈచిత్రానికి జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఆసక్తికర విషయం ఏంటంటే.. ఈచిత్రం సంగీత దర్శకుడు జివికి ఇది 100వ చిత్రం... సూరారై పొట్రు సూర్య నటనా జీవితంలో ముఖ్యస్థానాన్ని కలిగిన విశేషమైన చిత్రం.. ఈచిత్రాన్ని రూపొందించిన అసాధారణమైన కోర్ టీం జాతీయ అవార్డులను గెలుచు కుంది.. సూర్య 43వ చిత్రం చేయటానికి ఆ టీం మళ్లీ కలిసి రావటం అతని అభిమానులను థ్రిల్ చేయటం ఖాయం అని అంటున్నారు.. ఈచిత్రంలో స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. సూర్య, దుల్కర్ ఇద్దరూ అద్భుతమైన పెర్ఫామెర్స్. ఈ ఇద్దరినీ తెరపైచూడటం అభిమానులు, ప్రేక్షకులకు ఫీస్ట్‌లా ఉండబోతోంది.. నజ్రియా ఫహద్, విజయ్ వర్మ కూడ స్టార్ కాస్ట్‌లో భాగం కానున్నారు.. సూర్య సొంత నిర్మాణ సంస్థ , 2డి ఎంటర్‌టైన్‌మెంట్‌పై జ్యోతిక, సూర్య, రాజశేఖర్ కర్పూర సుందరపాండియన్ పాన్‌ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో నిర్మించనున్నారు.

# సరికొత్త ప్రయోగాత్మక చిత్రంగా 'ప్లాట్'



వికాస్ ముప్పాల, గాయత్రి గుప్తా ,సాజ్వి పసల , సంతోష్ నందివాడ, కిశోర్ ప్రధాన పాత్రల్లో బిబిటి ఫిల్మ్స్ బ్యానర్‌పై భాను భవ తారక దర్శకత్వంలో కార్తీక్ సేపురు భాను భవ తారక, తరుణ్ విఘ్నేశ్వర్ నిర్మిస్తున్న చిత్రం ప్లాట్.. దర్శకుడు వేణు ఉడుగుల ముఖ్యఅతిథిగా పాల్గొని ట్రైలర్‌ను విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్లాట్ టీం ఏడాది క్రితం తన వద్దకు వచ్చిందని, పోస్టర్‌ను రిలీజ్ చేశానని తెలిపారు.. ఎంతోకొత్తగా వైవిధ్యంగా ప్రయత్నించారని అన్నా రు. ఇదొక ప్రయోగాత్మక చిత్రమని, క్యారెక్టర్లు, కాస్ట్యూమ్స్, మాటలు, శబ్దాలు ఎంతో సహజంగా ఉంటాయన్నారు. ట్రైలర్‌నుచూస్తే కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లినట్టుగా ఉందన్నారు. భాను గురించి భవిష్యత్తులో అందరూ మాట్లాడతారని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు హర్ష, డైరెక్టర్ ఉదయ్, దర్శక, నిర్మాత భాను భవతారక, నిర్మాత తరుణ్ విఘ్నేశ్వర్, సంగీత దర్శకుడు కార్తీక్, వికాస్ ముప్పల, గాయత్రీ గుప్తా, రమణ్ తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటోషూట్: మాళవిక మోహనన్

# రామ్ పోతినేనిచే 'దీపావళి' ట్రైలర్

ప్రముఖ నిర్మాత, శ్రీ స్రవంతి మూవీస్ అధినేత స్రవంతి రవికిశోర్ నిర్మించిన చిత్రం దీపావళి.. కృష్ణ చైతన్య చిత్ర సమర్పకులు.. ఆర్ఏ వెంకట్ దర్శకత్వం వహించారు.. పూరాము, కాళీ వెంకట్ ప్రధాన పాత్రల్లో నటించారు. స్రవంతి రవికిశోర్ నిర్మించిన తొలి తమిళ సినిమా కిడకు తెలుగు అనువాదం ..ఈ దీపావళి... ఈసినిమా పలు జాతీయ, అంతర్జాతీయల చలనచిత్రోతనసవాల్లో ప్రశంసలు అందుకుంది.. నవంబర్ 11న తెలుగు, తమిళ, భాషల్లో విడుదల చేస్తున్నారు.. తాజాగా ఉస్తాద్ రామ్ పోతినేని ట్విట్టర్ ద్వారా ట్రైలర్‌ను విడుదల చేశారు. పల్లెటూరి నేపథ్యంలో ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. పల్లెలో పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలను



సహజంగా ఆవిష్కరించారు. తాత, మనవడు, మేక మధ్య బంధాన్ని బలంగా చూపించారు. దీపావళి పండక్కి కొత్త డ్రెస్ కొని ఇవ్వమని మనవడు అడగటంతో మేకను అమ్మడానికి తాతయ్య సిద్ధపడతాడు.. మొక్కుబడి మేక కావటంతో ఊరి జనాలుదాన్ని కొనటానికి ముందుకు రారు. అయితే కొత్త మటన్ స్టాల్ పెట్టుకోవాలని వీరబాబు ఆ మేకను కొనటానికి రెడీ అవుతాడు.. ఆ తర్వాత మేకను మరొకరు దొంగతనం చేస్తారు. తర్వాత ఏమైందనేది వెండితెరపైచూడాలని మేకర్స్ తెలిపారు. నిర్మాత మాట్లాడుతూ, తెలుగు, తమిళ భాషల్లో నవంబర్ 11న విడుదల చేస్తున్నామని తెలిపారు. నేటివిటీకి పెద్దపీట వేస్తూ తీసిన చిత్రమన్నారు.ప్రతిఫ్రేమ్‌లోసహజత్వం ఉంటుందన్నారు. పూ రాము,కాళీ వెంకట్, దీపన్, పాండియమ్మ, విజయ, కమలి తదితరులు నటిస్తున్నారు.

# వచ్చే నెల్లో 'కాలింగ్ సహస్ర'



బుల్లితెర స్టార్ నటుడు సుడిగాలి సుధీర్ ఇపుడు సిల్వర్‌స్క్రీన్‌పై కూడ ఆడియెన్స్‌ను మెప్పిస్తు న్నారు. గాలోడు చిత్రంతో బ్లాక్‌బస్టర్ సాధించిన సుధీర్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కాలింగ్ సహస్ర' షాడో మీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కి రాలా దర్శక త్వంలో విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి నిర్మిస్తున్నారు. సుధీర్ సరసన డాలీషా హీరోయిన్‌గా నటిస్తోంది.. పోస్ట్‌ప్రొ డక్షన్ పనులు పూర్తిచేసుకుంది.. చిత్ర నిర్మాత వెంకటేశ్వర్లు కాటూరి మాట్లాడారు.. నిర్మాతలుగా ఈచిత్రం మా తొలి అడుగు అన్నారు. మాకు ఇదొక స్వీట్ మెమొరీ అన్నారు. అంద రూ సపోర్ట్‌తో పూర్తిచేయటం జరిగిందని, అవుట్‌పుట్ బాగా వచ్చింద న్నారు. ఇందులో సరికొత్త సుధీర్‌ను చూస్తారని తెలిపారు. అంతేకాకుండా థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో మాసీగా ఉంటుం దన్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు పూర్తయ్యాయని, నవంబర్‌లో ప్రేక్షకుల ముందుకు సినిమా రాబో తోందని తెలిపారు .

# 'మహర్ యోధ్ 1818' ప్రారంభం

తెలుగు సినిమాల్లో ప్రేక్షకులు ఎపుడూ వైవిధ్యం కోరుకుంటారు. ఈ క్రమంలోనే సినిమాపై ఉన్న ఇష్టంతో సరికొత్త అనుభూతిని ఇచ్చేలా ఔత్సాహికులైన దర్శక, నిర్మాతలు శ్రీకారంచుట్టారు..



డిఎస్‌ఆర్ ఫిలిమ్స్ బ్యానర్‌పై చార్మింగ్ హీరో రజత్ రాఘవ్, ముంబై అందాల భామ ఐశ్వర్య రాజ్ బకుని హీరోయిన్‌గా రాజు గుడిగుంట్ల దర్శకత్వంలో సువర్ణరాజు దాసరి నిర్మిస్తున్న చిత్రం మహర్ యోధ్ 1818.. ఈచిత్రం పూజా కార్యక్రమాలు భద్రకాళీ పీఠం పీఠాదీశ్వరి శ్రీశ్రీశ్రీ డాక్టర్ సింధు మాతాజీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సారథి స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభమైంది.. ఎపి ఎస్సీ సెల్ కమీషనర్ విక్టర్ ప్రసాద్ హీరో, హీరోయిన్లపై తొలి సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ దామోదర్ ప్రసాద్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. అగ్ర దర్శకుడు నక్కిన త్రినాధరావు గౌరవ దర్శకత్వం వహించారు.

# పంజా వైష్ణవ్, శ్రీలీల 'ఆదికేశవ' సాంగ్

మాస్ ప్రేక్షకలకు, అభిమానులకు సరికొత్త ట్రీట్ ఇవ్వటానికి ప్రముఖ నటీనటుల పేర్లను పాటల సాహిత్యంలో ఉపయోగించటం చూస్తుంటాం... ఇపుడు ఆదికేశవ యూనిట్ కూడ అదే ట్రెడ్‌న ఫాలో అవుతోంది.. మాస్ మెచ్చే లీలమ్మో, అంటూ.. సాగే మూడో పాటను విడుదల చేసింది.. లీలమ్మో.. పాట విడుదల వేడుక హైదరాబాద్‌లోని పార్క్‌హయత్‌లో జరిగింది.. అభిమానులు, మీడియా సమక్షంలో విడుదల చేశారు. హీరో పంజా వైష్ణవ్ తేజ్ మాట్లాడుతూ, ప్రతిరోజు సెట్ కళకళలాడుతూ ఉండేదని, శ్రీలీల, సుదర్శన్‌గారు సెట్‌కి వస్తే ఇంకా ఎక్కువ కళకళలాడేదని



అన్నారు. షూటింగ్ అంతా సరదాగా జరిగిందన్నారు.. శ్రీలీల మాట్లాడుతూ, నవంబర్ 19న శివుడు పేరుతో మా ఆదికేశవ వస్తుందన్నారు. లీలమ్మో నాకు ఎంతో ఇష్టమైన పాట అన్నారు. పైగా నాపేరుతో ఉన్న మొదటి పాట అందుకే ఇది నాకు మరింత ప్రత్యేకమైన సాంగ్ అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు శ్రీకాంత్ ఎస్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. శ్రీకాంత్ ఎస్.రెడ్డి ఈసినిమాతో దర్శకుడివగా పరిచయం అవుతున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ . సాయిసౌజన్య భారీస్థాయిలో ఆదికేశవ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. నవంబర్ 19న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది.

# కొవ్వూరు గోదావరి ఒడ్డున ప్రారంభమైన 'పవర్‌స్టార్'

నూతన నటుడు కళ్యాణ్ రాజా కరుటూరి హీరోగా నటిస్తూ, కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్న పవర్‌స్టార్ ఫ్యాన్స్ మూవీ ముహూర్తపు షాట్ విజయదశమి పర్వదినాన స్టార్ట్ చేశారు. కొవ్వూరు బ్రాహ్మణరేవు శివాలయంలో నటుడు భానుచందర్, మాజీ ఎమ్మెల్యే టివి రామారావు క్లాప్ ఇచ్చి. కెమెరా స్విచ్చాన్ చేశారు.. శ్రీ వారాహి సినీ ప్రొడక్షన్స్ పతాకంపై వి.షర్మిలా నాయుడు నిర్మిస్తున్నారు. మైధిలి మిత్ర నూతన పరిచయంతో హీరోయిన్‌గా



నటిస్తోంది.. ఈసందర్భంగా మీడియా సమావేశంలో సీనియర్ నటుడు భానుచందర్ మాట్లాడుతూ, పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ అంటేనే మంచి క్రేజ్ అని, ఆయన పెటల్టిన పార్టీకి సపోర్టుగా తీస్తున్న ఈసినిమా విజయవంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. చిత్ర హీరో, దర్శకుడు కళ్యాణ్ రాజా కరుటూరి మాట్లాడుతూ, రెండేళ్ల క్రితం కథను రాసుకున్నానని, అప్పటి నుంచి చేస్తున్న ప్రయత్నం ఇపుడు ఫలించిందనానరు. కార్యక్రమంలో నిర్మాత షర్మిలానాయుడు మాట్లా డుతూ, నవంబర్ 15 నుంచి రెగ్యులర్ షూటింగ్ జరుగుతుందని, జనవరిలో రిలీజ్ చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జనసేన నేత బొలిశెట్టి శ్రీనివాసరావు, హీరోయిన్ మైథిలి మిత్ర, దొరబాబు, హైపర్ ఆది, ఎంపిపిఎన్ చంద్ర, పీలా పొట్టి మూర్తి, ధర్మతేజ తదితరులు మాట్లాడారు.

# 'తలకోన' ట్రైలర్ లాంచ్

అక్షర క్రియేషన్స్ పతాకంపై శ్రీమతి స్వప్న శ్రీధర్‌రెడ్డి సమర్పణలో నగేష్ నారదాసి దర్శకత్వంలో దేవర శ్రీధర్‌రెడ్డి నిర్మాతగా, అప్సరాణి ప్రధాన పాత్రలో రూపొందిన చిత్రం తలకోన... నవంబర్ రెండో వారంలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. సంచలన దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ, నటుడు శివాజీరాజా, ప్రముఖ నిర్మాత రామారావు పాటలు, ట్రైలర్‌ను విడుదల చేశారు. రామ్‌గోపాల్‌వర్మ



మాట్లాడుతూ, నాకు అందమంటే మహా ఇష్టమని, అడవి కూడ చాలా అందంగా ఉంటుందన్నారు.. మరి అందమైన అడవిలో అందమైన అప్సరరాణి డ్యాన్సులు చేస్తూ ఫైట్స్ చేస్తుంటే చూడటానికి చాలా అద్భుతంగా ఉందన్నారు. ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయని తెలిపారు. ఈసినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో శివాజీరాజా, అజయ్‌ఘోష్, నిర్మాత దేవర శ్రీధర్‌రెడ్డి (చేవెళ్ల), దర్శకుడు నగేష్ నారదాసి, హీరోయిన్ అప్సరరాణి తదితరులు మాట్లాడారు.

# జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలి



**రాష్ట్ర మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్**

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ, ఆయన ప్రభుత్వంపై జమ్మూకాశ్మీర్ మాజీ గవర్నర్, బిజెపి మాజీ నేత సత్యపాల్ మాలిక్ మళ్లీ ధ్వజమెత్తారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని, అక్కడి అసెంబ్లీకి ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ రెండింటినీ నెరవేరుస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పార్లమెంట్‌లో హామీ ఇచ్చారన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో ముఖాముఃలో సత్యపాల్ మాలిక్ అనేక అంశాలను ప్రస్తావించారు. ఈ విడియోను రాహుల్ గాంధీ తన సామాజిక మాధ్యమం ఛానెల్‌లో పోస్టు చేశారు. అధికరణం 370 రద్దు కన్నా జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను తొలగించడమే స్థానికుల మనసులను అధికంగా గాయపరించిందని సత్యపాల్ మాలిక్ తెలిపారు. ఆ అభిప్రాయంతో ఏకీభవించిన రాహుల్ గాంధీ.. భారత్ జోడో యాత్రలో ఈ విషయాన్ని గుర్తించానని అన్నారు. జమ్మూకశ్మీర్ సమస్యను సైనిక బలంతో పరి ష్కరిం చలేదని, ప్రజల విశ్వాసాన్ని పొందితే ఏదైనా సాధించగలరని మాలిక్ అన్నారు. 2019లో పుల్వామాలో సిఆర్ పిఎఫ్ జవాన్లపై జరిగిన ఉగ్రదాడిని మోడీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజ నాలకు వినియోగించుకుందని ఆరోపిం చారు. ప్రధాని మోడీ అధికార వ్యామో హంతో ఉన్నారని, ప్రతి చిన్న విషయాన్ని ప్రచారం కోసం వినియోగించు కుంటున్నారని ఆక్షేపించారు.



# గెహ్లాట్ కుమారుడికి ఇడి సమన్లు

**జైపూర్, అక్టోబరు 26:** మరో నెల రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాజస్థాన్‌లో ఈడీ సోదాలు కలకలం రేపుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ సింగ్ దోటాస్రా, మహువా నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు గురువారం తనిఖీలు చేపట్టారు. మరోవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ కుమారుడు వైభవ్‌కు ఈడీ సమన్లు జారీచేసింది. ఫెమా నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించిన కేసులో వైభవ్‌కు ఈ సమన్లు అందినట్లు తెలిసింది. ఈ కేసులో వైభవ్‌ను ప్రశ్నించేందుకు అక్టోబరు 27న దర్యాప్తు సంస్థ ఎదుట హాజరుకావాలని ఈడీ పేర్కొన్నట్లు అధికారులు వెల్లడించారు. ఇక పరీక్షా పత్రం లీక్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసు దర్యాప్తులో భాగంగా కాంగ్రెస్ నేతల ఇళ్లల్లో గురువారం సోదాలు చేపట్టింది. సీకర్, జైపూర్‌లో గోవింద్ సింగ్‌కు చెందిన ఇళ్లు, కార్యాలయాలు, మహువా కాంగ్రెస్ అభ్యర్థి ఓం ప్రకాశ్ హుడ్లా నివాసంతో సహా పలు ప్రాంతాల్ల గురువారం తెల్లవారుజాము నుంచి ఈడీ తనిఖీలు కొనసాగుతున్నాయి. మొత్తం ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ సోదాలు చేపట్టినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. అయితే ఎన్నిలకు కొద్ది రోజుల ముందు ఈడీ ఇలా సోదాలు చేపట్టడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గహ్లోత్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ కేంద్రంపై ధ్వజమెత్తారు. ‘ అక్టోబరు 25న, రాజస్థాన్ మహిళల కోసం కాంగ్రెస్ హామీలు ప్రకటించింది. ఆ మరుసటి రోజు అక్టోబరు 26న రాజస్థాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ సింగ్‌పై ఈడీ దాడులకు దిగింది. నా కుమారుడు వైభవ్‌కు సమన్లు జారీచేసింది. రాష్ట్రంలో మహిళలు, రైతులు, పేదలు కాంగ్రెస్ ఇచ్చిన హామీల ప్రయోజనాలను పొందాలని బిజెపి కోరుకోవడం లేదు. అందుకే ఇలా ఈడీతో ‘ఎర్ర గులాబీలు’ పంపిస్తోందని నేను చాలా సార్లు చెప్పాను. నా మాటలు ఇప్పుడు మీకు అర్థమయ్యే ఉంటాయి’ అని గహ్లోత్ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. 200 శాసనసభ స్థానాలున్న రాజస్థాన్‌లో నవంబరు 25న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబరు 3న ఫలితాలను ప్రకటించనున్నారు.

# అమెరికాలో కాల్పుల కలకలం - 22 మంది మృతి

**వాషింగ్టన్, అక్టోబరు 26:** కాల్పుల మోతతో అగ్రరాజ్యం అమెరికా ఉలిక్కిపడింది. మైనేలోని లెవిస్టన్ ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో 22 మంది మృతి చెందగా, మరో 60 మంది వరకు గాయపడ్డారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. లెవిస్టన్‌లోని ఓ బార్ అండ్ రెస్టారెంట్, బౌలింగ్ అలే వద్ద ఈ కాల్పులు చోటు చేసుకున్నాయి. రద్దీగా ఉన్న ఈ ప్రాంతాల్లో దుండగుడు విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. కాల్పుల నుంచి ప్రాణాలు కాపాడుకొనేందుకు పరుగులు తీశారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించారు. నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. కాల్పులు జరిపినట్లు భావిస్తున్న అనుమానితుడి ఫోటోను పోలీసులు సోషల్ మీడియాలో విడుదల చేశారు. అందులో అతడు సెమీ ఆటోమేటిక్ రైఫిల్‌తో కనిపించాడు. గతంలో యుఎస్ ఆర్మీలో పనిచేసిన ఓ రిజర్వ్ సభ్యుడిగా అతడిని అనుమానిస్తున్నారు. నిందితుడిని రాబర్ట్ కార్డ్‌గా గుర్తించారు. ఇతడు మైనేలోని యుఎస్ ఆర్మీ రిజర్వ్ ట్రైనింగ్ సెంటర్‌లో ఫైర్‌ఆర్మ్స్ ఇన్‌స్ట్రక్టర్‌గా పనిచేసి రిటైర్ అయినట్లు పోలీసులు తెలిపారు. 40యేళ్ల మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో మైనే ప్రాంతంలోని ఓ మానసిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కాల్పులు జరిగిన ప్రాంతంలో అతడి కోసం గాలింపు కొనసాగుతోంది. నిందితుడి ఆచూకీ తెలిస్తే సమాచారమివ్వాలని పోలీసులు ప్రజలను కోరారు. నిందితుడి వద్ద ఆయుధం ఉందని, అతడు అత్యంత ప్రమాదకర వ్యక్తి అని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సూచించారు. మరోవైపు కాల్పులు జరిగిన ప్రాంతానికి 8 మైళ్ల దూరంలోని లిస్బన్ ప్రాంతంలో ఓ అనుమానాస్పద కారును పోలీసులు గుర్తించారు. అది నిందితుడిదే అయి ఉంటుందని భావిస్తున్నారు. కాల్పుల ఘటనపై అధ్యక్షుడు జో బైడెన్‌కు సమాచారం అందినట్లు వైట్‌హౌస్ వెల్లడించింది. మైనే గవర్నర్ జానెత్ మిల్స్, అక్కడి సెనెటర్లతో బైడెన్ ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపింది. ఈ విపత్కర పరిస్థితుల్లో మైనేకు అండగా ఉంటామని అధ్యక్షుడు హామీ ఇచ్చినట్లు పేర్కొంది.

# బిజెపి డర్టీ గేమ్ ఆడుతోంది

## పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

**కోల్‌కతా, అక్టోబర్ 26:** ఎన్నికలకు ముందు దేశవ్యాప్తంగా ప్రతిపక్ష పార్టీల నేతలపై ఇడి దాడులు నిర్వహించి బిజెపి డర్టీ గేమ్ ఆడు తోందని మండిపడ్డారు. కేవలం విపక్ష పార్టీల నేతలపైనే దాడులు జరుగు తున్నాయని, బిజెపి నాయకుల ఇళ్లపై మాత్రం దాడులు జరగడంలేదని, అసలు బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఈ కేంద్ర దర్యాప్తు సంస్థలు అడుగు పెట్టడం లేదన్నారు. ఒక్క బిజెపి నాయకుడి ఇంటిపైనా అయినా ఐటి దాడులు జరిగాయా? అని ఆమె ప్రశ్నించారు. తనకు అడ్డుగా ఉన్న రన్న నెపంతో ప్రతి పక్ష పార్టీల్ని దెబ్బతీసేందుకుబిజెపి ఈ దాడులు చేయిస్తోందంటూ ఆమె ధ్వజ మెత్తారు. పాఠ్యపుస్తకాల్లో ఇండియా పేరును భారత్‌గా మార్చాలని ఎన్‌సిఇఆర్‌టి కమిటీ సిఫార్సుపై కూడా మమతా బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. హఠాత్తుగా ఈ అంశాన్ని ఎందుకు తెరమీదకు తీసుకొచ్చారని నిలదీ శారు. నోట్ల రద్దు, జిఎస్టీ గురించి ప్రస్తావిస్తూ చరిత్రను మార్చాలనుకునే మహ్మద్ బిన్ తుగ్లక్‌లా బిజెపి మారిందన్నారు. సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ కావాలని బిజెపి చెబుతోందని అయితే వాస్తవానికి దానర్థం సబ్కా సాథ్‌సబ్‌కా వినాశనం అని అభివర్ణించారు. విశ్వభారతి ఠాగూర్‌దేనని, అయితే ఆ యూనివర్సిటీకి యునెస్కో వారసత్వ హోదా లభించినప్పుడు ఫలకాల్లో ఆయన పేరు లేదని గుర్తుచేశారు. ఆయన్ను అవమానపరచడమేనన్నారు.

# కొత్తసవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి

## వైమానిక దళాలకు, కమాండర్లకు రాజ్‌నాథ్ సింగ్ పిలుపు

**న్యూఢిల్లీ,అక్టోబరు 26 :**కొత్త సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని



వైమానిక దళ కమాండర్లకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు నిచ్చారు. రెండు రోజులపాటు జరిగే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్)కమాండర్ల కాన్ఫరెన్స్‌ను గురువారం ఆయన ప్రారంభించారు.కొత్త సవాళ్లను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండాలని వైమానిక దళ కమాండర్లకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపు నిచ్చారు. రెండు రోజులపాటు జరిగే ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ (ఐఏఎఫ్) కమాండర్ల కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ వేగంగా మారుతున్న ప్రపంచ భౌగోళిక, రాజకీయ పరిస్థితులను పరిశీలించాలని తెలిపారు. భారత్ రక్షణపరంగా వాటిని అంచనా వేయాలని, ఆ మేరకు కార్యాచరణ సంసిద్ధతను పెంపొందించుకోవాలని అన్నారు. భారత వైమానిక రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు డ్రోన్ విభాగంపై దృష్టి సారించాలని ఎయిర్ ఫోర్స్ ఉన్నతాధికారులకు సూచిం చారు. అయితే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, హమాస్- ఇజ్రాయెల్ మధ్య ఘర్షణ నేపథ్యంలో వివిధ వైమానిక వేదికల వినియోగాన్ని భారత్ ఎయిర్ ఫోర్స్ కమాండర్లు విస్తృతంగా విశ్లేషిస్తున్నారని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. అలాగే ప్రపంచ వ్యాప్తతంగా నెలకొన్న అనిశ్చితి, గ్లోబల్ సెక్యూరిటీ దృష్ట్యా కొత్త సవాళ్ళు ఉత్పన్నమవుతున్నాయని అన్నారు. వాటిని ఎదుర్కొవడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలని భారత వైమానిక దళ కమాండర్లకు సూచించారు. త్రివిధ దళాలు ఉమ్మడిగా ప్రణాళికలు, కార్యకలాపాలు అమలు చేయాలన్నారు. మరోవైపు ఛీఫ్ ఆఫ్ డిఫెన్స్‌స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఎయిర్ స్టాఫ్ చీఫ్‌ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి, ఇతర కమాండర్లతో కలసి చైనా, పాకిస్థాన్ సరిహద్దుల్లో భద్రతా పరిస్థితిని రాజ్‌నాథ్ సింగ్ సమీక్షించారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌ఫోర్స్ డే పరేడ్ వైమానిక ప్రదర్శనను విజయవంతగా నిర్వ హించినందుకు ఐఏఎఫ్‌ను అభినందించారు. అలాగే హిమాచల్ ప్రదేశ్ సిక్కిం, ఇతర వరద ప్రభావిత ప్రాంతాల్లో మానవతా సహాయం, విపత్తు సహాయ మిషన్లలో ఐఏఎఫ్ పాత్రను ప్రశంచారు.

# హమాస్‌ను ఉగ్రసంస్థగా భారత్ గుర్తించాలి: ఇజ్రాయెల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** హమాస్‌తో పోరువేళ, తమ కార్యకలాపాలకు భారత్ అందిస్తోన్న మద్దతుపై ఇజ్రాయెల్ హర్షం వ్యక్తం చేసింది. అదే సమయంలో భారత్ కూడా హమాస్‌పై కఠిన వైఖరి అనుసరించాలని కోరుకుంటోంది. ఇతర దేశాల మాదిరిగానే భారత్ కూడా హమాస్‌ను ఉగ్ర సంస్థగా గుర్తించాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించింది. ఈ మేరకు మనదేశంలోని ఇజ్రాయెల్ రాయబారి నవోర్ గిలాన్ కీలక వ్యాఖ్యలు చేశారు.‘ ముఖ్యమైన దేశాలు మనతోనే ఉన్నాయి. అవి ప్రజాస్వామ్యాలు. ఇక భారతదేశం హమాస్‌ను ఉగ్రసంస్థగా గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని నేను భావిస్తున్నాను’ అని మీడియాతో మాట్లా డుతూ గిలన్ వ్యాఖ్యా నించారు. ఇప్పటికే అమెరికా, కెనడా, ఐరో పా సమాఖ్య వంటివి హమాస్‌ను ఉగ్రసంస్థగా ప్రకటించాయని చెప్పా రు. దీనికి సంబం ధించి తాము ఇప్పటికే సం బంధిత అధికా రులతో మాట్లాడామన్నారు. ‘ హమాస్ దాడి తర్వాత దాని గురించి ఇక్కడి అధికారులతో మేం మాట్లాడడం ఇదే తొలిసారి కాదు. ఇప్పటికే సంప్రదింపులు జరుగు తున్నాయి. ఆ చర్చ స్నేహ పూర్వకంగా ఉంది. నా అంచనా ప్రకారం మన రెండు దేశాలు ఉగ్ర ముప్పును అర్థం చేసుకున్నాయి. అయినా, ఇది ఒకరు ఒత్తిడి తెచ్చే అంశం కాదు. ఉగ్రవాద వ్యతిరేకన కార్యకలాపాలు, ఇతర వ్యూహాత్మక విషయాల్లో మేం ఒకే రకమైన అభిప్రాయాలతో ఉన్నాం’ అని అన్నారు. అక్టోబరు 7న తమ దేశంలోకి చొరబడి మారణహోమం సృష్టించిన హమాస్‌ను తుడిచిపెట్టేందుకు ఇజ్రాయెల్ సైన్యం భీకర పోరు కొనసాగిస్తోంది. ఈ సమయంలో కొద్దిరోజుల క్రితం ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రధాని మోడీకి ఫోన్ చేసి మాట్లాడారు. ఆ సందర్భంగా ఇజ్రాయెల్‌కు అన్నివిధాల అండగా ఉంటామని మోడీ హామీ ఇచ్చారు. ఉగ్రదాడుల్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. అదే సమయంలో ఇజ్రాయెల్-పాలస్తీనా విషయంలో తమ వైఖరి చాలా కాలంగా స్థిరంగా ఉందని భారత్ ఇటీవల స్పష్టం చేసింది. పాలస్తీనా స్వతంత్ర దేశంగా గుర్తింపు పొందడాన్ని సమర్థిస్తున్నట్లు తెలిపింది. ఇజ్రాయెల్, గాజాలో మానవతా పరిస్థితులపై స్పందిస్తూ, ఇరు వర్గాలు అంతర్జాతీయ మానవతా చట్టాలను పాటించాలని కోరింది. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఉపేక్షించొద్దన్నారు.



### ఇజ్రాయెల్‌పై దాడికి ముందు..

### 500 మంది హమాస్ ఉగ్రవాదులకు ఇరాన్ శిక్ష!

ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి వెనుక ఇరాన్ పాత్ర ఉందని బలపర్చేలా తాజాగా ఓ కథనం బయటికొచ్చింది. ఆ దాడికి ముందు కొంతమంది హమాస్ ఉగ్రవాదులకు ఇరాన్ ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చినట్లు తెలిసింది. తమ దేశంపై హమాస్ మిలిటెంట్ల బీకర దాడి వెనుక ఇరాన్ హస్తం ఉందని ఇజ్రాయెల్ గట్టిగా ఆరోపిస్తున్న విషయం విదితమే. ఈ ఆరోపణలకు సంబంధించి తాజాగా మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ఈ నెల 7వ తేదీ నాటి దాడికి కొద్ది రోజుల ముందే.. వందలాది హమాస్, పిఐజె ఉగ్రవాదులకు ఇరాన్ స్వయంగా శిక్షణ ఇచ్చినట్లు తాజాగా ఓ వార్తా కథనం వెలువడటం చర్చనీయాంశంగా మారింది. ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీయ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి).. సెప్టెంబరులో దాదాపు 500 మంది హమాస్, పాలస్తీనియన్ ఇస్లామిక్ మిలిటెంట్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు‘ ది వాల్‌స్ట్రీట్ జర్నర్) కథనం వెల్లడించింది. నిఘా సంస్థలకు చెందిన విశ్వసనీయర వర్గాలను ఉటంకిస్తూ ఈ కథనం ప్రచురించింది. ఇరానియన్ బ్రిగేడియర్ జనరల్ ఇస్మాయిల్ ఖానీ కూడా ఈ శిక్షణ కార్యకలాపాలను పర్యవేక్షించినట్లు సదరు కథనం పేర్కొంది. అంతేగాక, (అక్టోబరు 7 నాటి) దాడికి ఐదు రోజుల ముందు లెబనాన్ రాజధాని బీరట్‌లో జరిగిన ఓ సమావేశంలో ఇజ్రాయెల్‌పై హమాస్‌‘ ఆపరేషన్’కు ఇరాన్ భద్రతా అధికారులు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు ది వాల్‌స్ట్రీట్ జర్నల్ మరో కథనంలో వెల్లడించింది. బీరట్‌లో జరిగిన పలు సమావేశాల్లో హమాస్, హెజ్‌బొల్లా ప్రతినిధులు, ఇరాన్ భద్రతా అధికారులు ఈ దాడి గురించి చర్చించినట్లు పేర్కొంది. ఆగస్టు నుంచి జరిగిన ఈ సమావేశాల్లో కనీసం రెండింటికి ఇరాన్ విదేశాంగ మంత్రి కూడా హాజరమైనట్లు సదరు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. తమ దేశంపై హమాస్ దాడిలో ఇరాన్ కీలక పాత్ర పోషించిందని ఇజ్రాయెల్ ఆరోపిస్తోంది. ఈ కథనం వెలువడడానికి కొద్ది గంటల ముందు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ మాట్లాడుతూ.. ‘ ఈ యుద్ధానికి ముందు శిక్షణ, ఆయుధాల సరఫరా, ఆర్థికంగా, సాంకేతికంగా హమాస్‌కు ఇరాన్ సహకారం అందించింది. ఇప్పటికీ హమాస్‌కు ఇరాన్ సాయం కొనసాగుతూన్ ఉంది’ అని ఆరోపించారు. అటు, అమెరికా దీనిపై గతంలో స్పందిస్తూ.. హమాస్‌కు ఇరాన్ మద్దతు ఉందనడంలో ఎలాంటి రహస్యం లేదని పేర్కొంది. అయితే, హమాస్ తాజా దాడిలో ఇరాన్ అధికారులకు నేరుగా సంబంధం ఉందని చెప్పేందుకు స్పష్టమైన ఆధారాలు మాత్రం లేవని వెల్లడించింది. మరోవైపు, ఇజ్రాయెల్‌పై హమాస్ దాడిని ఇరాన్ స్వాగతించింది. అయితే, ఉగ్ర సంస్థకు ఇరాన్ నిధులు సమకూర్చుతోందన్న ఇజ్రాయెల్ వాదనలను మాత్రం ఆ దేశం కొట్టిపారేసింది. ఇక, దాడి సమయంలో హమాస్ ప్రయోగించిన రాకెట్లు, వినియోగించిన ఇతర ఆయుధాల్లో చాలావరకు ఇరాన్ నుంచి వచ్చినవే అనే అనుమానాలు కూడా ఉన్నాయి.



### సురక్షిత ప్రాంతంలో జర్నలిస్టు కుటుంబం దుర్మరణం!

హమాస్ జరిపిన ఉగ్రదాడికి ప్రతీకారంగా గాజాపై ఇజ్రాయెల్ జరుపుతోన్న వైమానిక దాడులతో సామాన్య పౌరుల బతుకులు దారుణంగా తయారయ్యాయి. ఓ పాత్రికేయుడు తన కుటుంబాన్ని కోల్పోయారు. కతర్‌కు చెందిన అంతర్జాతీయ మీడియా సంస్థ‘ అల్‌జజీరా’ గాజా బ్యూరో చీఫ్ వాయెల్ దాహ్‌దౌ భార్య, కుమారుడు, కుమార్తె, మనవడు వైమానిక దాడుల్లో మృతి చెందినట్లు ఆ ఛానెల్ వెల్లడించింది. ఈ మృతికి సంబంధించిన దృశ్యాలు‘ అల్‌జజీరా’ ప్రసారం చేసింది. అల్ జజీరా సంస్థలో దాహ్‌దౌ ప్రముఖ పాత్రికే యుడు. ఆయన గాజాలో సాయుధ ఘర్షణను కవర్ చేస్తున్నారు. తనకు జరిగిన నష్టంపై మీడియాతో మాట్లాడుతూ,‘ పెద్ద సం ఖ్యలో ప్రజల ఇళ్లపై బాం బుల వర్షం కురుస్తోంది. మహిళలు, పిల్లలపై జరుగు తోన్న ఈ విషాదం, ఏ విపత్తు కంటే తక్కువ కాదు’ అని వాపోయారు. అల్-అక్సా ఆసుపత్రిలో మృతి చెందిన తనవారి కోసం ఆయన కుమిలిపోతున్న దృశ్యాలను అల్‌జజీరా ట్విట్టర్ ఖాతాలో పోస్టు చేసింది. ఆయన కుటుంబానికి చెందిన మరికొందరు ఈ దాడి నుంచి బయటపడ్డారని పేర్కొంది. అయితే ఇజ్రాయెల్ సైన్యం ఈ మరణాలను ధ్రువీకరించలేదు. గాజాపై ఇజ్రాయెల్ చేస్తోన్న దాడులతో లక్షలాది మంది ఇళ్లను వదిలి దక్షిణ ప్రాంతంలోని శిబిరాలకు వెళ్లి తలదాచుకుంటున్నారు. మధ్య, దక్షిణ గాజాలోనూ దాడులు చేస్తుండడంతో మరణాల సంఖ్య తీవ్రంగా ఉంటోంది. కానీ తాము హమాస్ కమాండర్లే లక్ష్యంగా దాడులు చేస్తున్నామని ఇజ్రాయెల్ అంటోంది. ఈ యుద్ధం కారణంగా మధనయ గాజాలోని ఐక్యరాజ్యసమితి గుర్తించిన నుసీరత్ శరణార్థి శిబిరంలో ఈ పాత్రికేయుడి కుటుంబం తలదాచుకున్నట్లు తెలుస్తోంది. దీనిని ఇజ్రాయెల్ దళాలు సురక్షిత ప్రాంతంగా పిలుస్తాయి. కానీ అక్కడే ఈ మరణాలు సంభవించడం విశేషం. ప్రస్తుతం గాజాలో విధులు నిర్వహిస్తున్న పాత్రికేయులు ప్రాణభయంతోనే పనిచేస్తున్నారని, గాజా సిటీ నుంచి దక్షిణ ప్రాంతం వైపు వెళ్తున్నారని కొన్ని కథనాలు పేర్కొన్నాయి. ఆసుపత్రి ప్రాంగణంలో వేసుకున్న టెంట్లు పగటిపూట న్యూస్‌రూమ్‌లుగా, రాత్రి పూట డార్మెటరీలుగా మారుతున్నాయని తెలిపాయి. వలసవెళ్లిన 30వేల మంది నాస్సర్ ఆసుపత్రిలో ఆశ్రయం పొందుతున్నారు. దాంతో కనీస సదుపాయాలు అందడం గగనమైపోతోంది. ఆసుపత్రిలోని జనరేటర్లతో పాత్రికేయులు తమ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు ఛార్జింగ్ చేసుకుంటున్నారు. ఇక మహిళా పాత్రికేయులు ఆసుపత్రి బయట పార్క్‌చేసిన కార్లలో రాత్రుళ్లు నిద్రిస్తున్నారు. కనీస సదుపాయాలు లేకపోవడంతో తక్కువ నీరు తాగుతున్నట్లు ఓ మీడియా సంస్థలో పనిచేస్తోన్న విస్సమ్ యాసిన్ వెల్లడించారు. అక్టోబరు 7వ తేదీన గాజాలో ఉన్న తన ఇంటిని వదిలివచ్చానని, ఇప్పటి వరకు తిరిగివెళ్లలేదని చెప్పారు. ఇజ్రాయెల్ దాడుల్ని కవర్ చేశానని, అయితే ఇంతటి క్లిష్టపరిస్థితుల్ని మాత్రం చూడలేదని చెప్పారు.

# భద్రత కలిగిన నగరాల్లో చెన్నైకి మొదటి స్థానం

**చెన్నై, అక్టోబర్ 26:** దేశంలో భద్రత కలిగిన మహానగరాల జాబితాలో చెన్నై మొదటి స్థానంలో నిలిచింది. గూగుల్ సంస్థ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, బోస్నియా, హెర్జెగొవీనా, బంజాలూకా విశ్వవిద్యాలయ సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లేటన్ ఆడమోవిక్.. సెర్బియాకు చెందిన నంబియో అనే ప్రైవేటు సంస్థను నిర్వహిస్తున్నారు. ఈ సంస్థ ద్వారా ఆయన ప్రపంచంలోని ముఖ్యనగరాల భద్రతపై సర్వే నిర్వహించారు. పలు సంస్థలు నిర్వహించిన సర్వేల ఆధారంగా, విధులకు వెళ్లే మహిళల భద్రత తదితర అంశాలపై సర్వే చేపట్టారు. ఆ సర్వే వివరాలు ఇటీవల విడుదల కాగా, భద్రత కలిగిన మహానగరాల జాబితాలో చెన్నై జాతీయస్థాయిలో మొదటి



స్థానంలోను, అంతర్జాతీయ స్థాయిలో 127వ స్థానంలో నిలిచింది. ఇక ఈ యేడాది ప్రారంభంలో అవతార్ అనే సంస్థ జీవన పరిస్థితులు, భద్రత, మహిళలకు ప్రాధాన్యం కల్పించే అంశాలు తదితరాలపై సర్వే నిర్వహించగా, అందులో 10 లక్షల మందికి పైగా ప్రజలు ఉన్న నగరాల జాబితాలో 78.4 పాయింట్లతో చెన్నై మహిళలకు అత్యంత భద్రత కల్పించే నగరంగా ఉన్నట్లు ప్రకటించారు. తాజాగా దేశంలోనే భద్రత కలిగిన నగరంగా చెన్నై ఎంపిక కావడంపై నగర పోలీసు శాఖ హర్షం ప్రకటించింది. భవిష్యత్తులోనూ ప్రజలకు తగిన భద్రత కల్పించేలా కృషి చేస్తామని నగర పోలీస్ కమిషనర్ సందీప్‌రాయ్ రాథోడ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

# చైనా శాస్త్రవేత్తల కంటికి ఎనిమిది వైరస్‌లు

చైనా, అక్టోబరు 26: ప్రపంచాన్ని 2019లో తాకిన కరోనా వైరస్ భయం అందరినీ నేటికీ వెంటాడుతూనే ఉంది. ఆ తర్వాత కరోనా వైరస్ ఆల్ఫా, బీటా, ఓమిక్రాన్ ఇలా పలు రూపాలను మార్చుకుని జనంపై దాడిచేస్తూనే వస్తోంది. కరోనా వైరస్ తొలిసారిగా చైనా నగరమైన ఊహాన్‌లో బయట పడింది. అనంతరం నెమ్మదిగా ప్రపంచం అంతటా విస్తరించింది. కొవిడ్-19కి వ్యాక్సిన్ కనుగొన్న తర్వాత కూడా కరోనా ప్రభావం కనిపిస్తూనే ఉంది. ఇదిలా ఉండగా చైనా దక్షిణ తీరంలోని ఉష్ణమండల ద్వీపమైన హైనాన్‌లో గతంలో ఎన్నడూ చూడని ఎనిమిది రకాల వైరస్‌లను చైనా శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఎలుకల్లో ఈ వైరస్‌లను గుర్తించారు. ఎప్పుడైనా ఈ వైరస్‌లు ఎలుకల నుంచి మనుషులకు వ్యాపించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు హెచ్చరి స్తున్నారు. దీంతో ఈ వైరస్‌లు మరో మహమ్మారి ముప్పుపై ఆందోళనను సూచిస్తున్నాయి. కాగా భవిష్యత్ మహ మ్మారులను ఎదుర్కొనేందుకు ప్రపంచ ప్రజలను సిద్ధం చేసే దిశగా పరిశో ధకులు ఈ ఆవిష్కరణలు సాగిస్తు న్నారు. శాస్త్రవేత్తలు తమ పరి శోధనల్లో భాగంగా 700 ఎలుకల నమూనాలను సేకరించారు. వీటిలో ఎనిమిది కొత్త వైరస్‌లను కనుగొన్నారు. ఇందులో ఒకటి సార్స్-కోవ్-2, కొవిడ్-19కి కారణమైన వైరస్ కుటుంబానికి చెందినదని గుర్తించారు. గబ్బిలాలపై పలు పరిశోధనలు చేసి బ్యాట్ ఉమెన్’గా పేరు తెచ్చుకున్న శాస్త్రవేత్త డాక్టర్ షి జెంగ్లీ నూతన వైరస్‌లకు సంబంధించి అందించిన వివరాలను వైరోలాజికా సినికా జర్నర్‌లో ప్రచురించారు. కాగా ఈ వైరస్‌లు మనుషులపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయో తెలుసుకునేందుకు మరిన్ని పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. వైరోలాజికా సినికా అనేది చైనీస్ సొసైటీ ఫర్ మైక్రోబయాలజీ (సిఎస్ఎం)కి చెందిన ప్రచురణ విభాగం. చైనా ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఎఫైర్స్‌కి చెందినది. శాస్త్రవేత్తలు 2019-21 లో హైనాన్‌లో ఎలుకల గొంతు నుంచి 682 నమూనాలను సేకరించారు.

# 8 మంది భారత నేవీ మాజీ అధికారులకు మరణశిక్ష!

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** భారత్‌కు చెందిన 8 మంది నౌకాదళ మాజీ అధికారులకు కొన్ని నెలల నుంచి ఖతార్ నిర్బంధంలో ఉన్న విషయం తెలిసిందే. తాజాగా వీరికి అక్కడి కోర్టు మరణశిక్ష విధించింది. గూఢచర్యం ఆరోపణలపై వీరికి ఈ శిక్ష పడినట్లు సమాచారం. ఎనిమిది మంది భారతీయులకు మరణశిక్ష పడినట్లు వార్తలు రావడంపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఈ వార్త తమనెంతో దిగ్భ్రాంతికి గురిచేసిందని.. దీనిపై న్యాయపోరాటం చేస్తామని వెల్లడిచింది. ‘ నేవీ మాజీ అధికారులకు ఖతర్ కోర్టు మరణశిక్ష విధించిందన్న విషయం దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ తీర్పునకు సంబంధించి పూర్తి సమాచారం కోసం వేచిచూస్తున్నాం. బాధితుల కుటుంబ సభ్యులతోపాటు న్యాయ బృందంతో టచ్‌లో ఉన్నాం. చట్టపరంగా ఉన్న అన్ని అవకాశాల కోసం అన్వేషిస్తున్నాం. ఈ కేసుకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నాం. ఈ తీర్పునకు సంబంధించిన విషయాన్ని ఖతర్ అధికారుల దృష్టికి తీసుకెళ్తాం’ అని భారత విదేశాంగ శాఖ పేర్కొంది. గోప్యతకు సంబంధించిన కారణాల దృష్ట్యా ఈ కేసుపై ప్రస్తుతం ఎక్కువగా వ్యాఖ్యానించలేమని తెలిపింది. భారత్‌కు చెందిన 8 మంది నౌకాదళ మాజీ అధికారులు అల్ దహ్రా సంస్థలో పనిచేస్తున్నారు. ఖతర్ సాయుధ దళాలకు శిక్షణ, ఇతర సేవలు అందించే ఈ సంస్థను ఒమన్‌కు చెందిన ఓ మాజీ వైమానిక దళం అధికారి నిర్వహిస్తున్నారు. అయితే, భారత్‌కు చెందిన ఈ ఎనిమిది మంది ఖతర్ అధికారులు ఆగస్టు 2022లో నిర్బంధంలోకి తీసుకున్నారు. సబ్‌మెరైన్ కార్యక్రమాల్లో గూఢచర్యానికి పాల్పడ్డారనే ఆరోపణలతో వీరిని నిర్బంధించినట్లు తెలిసింది. అయితే, వీరంతా భారత్ అధికారులతో మాట్లాడేందుకు ఖతర్ అనుమతి ఇచ్చింది. దీంతో భారత విదేశాంత శాఖ అధికారులు కలవడంతోపాటు ఖతర్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. అదే సమయంలో పలుమార్లు బెయిల్‌కు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. వీరి నిర్బంధాన్ని ఖతర్ ప్రభుత్వం పొడిగించింది. చివరకు ఈ కేసు కోర్టులో విచారణకు వెళ్లింది. ఈ క్రమంలోనే ఎనిమిది మందికి తాజాగా అక్కడి న్యాయస్థానం మరణశిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించింది.

# అఫ్ఘానీయులు వెళ్లిపోవాల్సిందే..! డెడ్‌లైన్ వేళ పాక్ స్పష్టీకరణ

**ఇస్లామాబాద్,అక్టోబరు 26 :**అక్రమంగా ఉంటున్న అఫ్ఘానీయులు నవంబరు 1లోపు ఏదేశం విడిచి వెళ్లాల్సిందేనని, గడువు పొడిగించే ప్రసక్తే లేదని పాకిస్తాన్ స్పష్టం చేసింది. అనుమతి లేకుండా తమ దేశంలోకి వచ్చిన అఫ్ఘానీయులు వెంటనే తమదేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇది తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘనే అని ఐరాస (యుఎన్) ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ.. ఇస్లామాబాద్ తన నిర్ణయంపై ముందుకెళ్తోంది. గడువు పొడిగింపు (నవంబర్1) ప్రసక్తే లేదని దేశ అంతర్గత వ్యవహారాల శాఖ మంత్రి సర్ఫరాజ్ బుగ్తీ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే గడువు దాటిన.. ఇంకా ఇక్కడే ఉండేవారిని అరెస్టు చేసి, తరలించేందుకు వీలుగా కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. స్థానికంగా మూడు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు బలూచిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి జన్ అచక్జాయ్ తెలిపారు. తమ ప్రాంతంలోనూ మూడు కేంద్రాలు ఉంటాయని ఖైబం ‘పఖ్తుంఖ్వా ప్రావిన్ తాత్కాలిక ముఖ్యమంత్రి అజంఖాన్ చెప్పారు. దేశం విడిచి వెళ్లిపోవాలని హుకుం జారీ చేసినప్పటి నుంచి దాదాపు 60వేల మందికి పైగా అఫ్ఘాన్లు స్వదేశానికి తిరిగి వెళ్లినట్లు ఆయన చెప్పారు. అఫ్ఘాన్‌ను 2021లో తాలిబన్లు ఆక్రమించుకున్న తర్వాత లక్షలాదిమంది శరణార్థులు పాకిస్తాన్‌కు శరణార్థులుగా వచ్చారు. ఐరాస నివేదిక ప్రకారం .. దాదాపు 13 లక్షల మంది అఫ్గాన్ పౌరులు శరణార్థులుగా నమోదు చేసుకున్నారు. మరో 8.8 లక్షల మంది శరణార్థులుగా ధ్రువీకరణ పొందారు. మరో17 లక్షల మంది అక్రమంగా తమ దేశంలోకి చొరబడ్డారని మంత్రి సర్ఫరాజ్ బుగ్తి ఇటీవల పేర్కొన్నారు. అక్రమంగా వచ్చిన వారంతా నవంబర్ 1నాటికి తమ దేశం విడిచిపోవాలని ఆదేశించారు. లేదంటే భద్రతా బలగాల సాయంతో వారిని గుర్తించి.. బలవంతంగా బహిష్కరిస్తామన్నారు. మరోవైపు అఫ్ఘానిస్తాన్ ప్రజలపై పాకిస్థాన్ ఉక్కుపాదం మోపడాన్ని ఐరాస ఇప్పటికే తీవ్రంగా ఖండించింది. దాదాపు 17 లక్షలకు పైగా అఫ్ఘాన్ శరణార్థులను బలవంతంగా స్వదేశానికి తరలించే ప్రక్రియను ఆదేశం చేపట్టడాన్ని తప్పు పట్టింది. ఇది తీవ్ర మానవ హక్కువ ఉల్లంఘన అని పేర్కొంది.

# గురుదక్షిణామూర్తికి విశేషపూజలు, అభిషేకాలు



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తికి గురువారం విశేష అభిషేకాలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని కర్నాల వీది, చెన్నై రోడ్డులో వెలసిన షిరిడిసాయి మందిరాల్లో విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి రోజూ ధార్మికత విల్లివిరుస్తుంది,

**ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి .. .** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.~శిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు. ఈ నేపధ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వ హించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడసాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళ హస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్యాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:** ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లు తున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారు తాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడసాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణా మూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభా యమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ కె వి సాగర్‌బాబు ఎఇఓలు ధనపాల్, సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్ పెక్టర్ సుదర్శనం నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం ఏర్పాట్లు పర్యవేక్షించారు. స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. ప్రధానార్చకులు సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

### అన్నిరాజకీయ పార్టీలు ఏకమైనా

# జగన్‌ను ఓడించే ధైర్యం ఏ పార్టీకిలేదు

## డిప్యూటీ సిఎం, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అంజాద్‌భాషా



బస్సులో తరలి వస్తున్న మంత్రులు

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 26 ప్రబాతవార్త** రాబోయే 2024లో జరిగే ఎన్నికల్లో జగన్‌మెహన్‌రెడ్డి ఓడించడానికి అన్ని రాజకీయ పార్టీలు ఏకమైనా జగన్ ఓడించే దమ్ము, ధైర్యం ఏ రాజకీయ పార్టీలకు లేవు, సింహం సింగిల్‌గా వస్తుంది, గుంపులుగా వచ్చేటివి పందులు, కుక్కలు, నక్కలు, మాత్రమే, స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు కావస్తున్న ఎందరో ముఖ్యమంత్రులు వచ్చిన ఇలాంటి ముఖ్యమంత్రులను చూడలేదని డిప్యూటి సిఎం, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి వర్యులు అంజాద్‌భాషా అన్నారు. గురువారం అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో నిర్వహించిన సామాజిక సాదికార బస్సు యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమం శింగనమ నియోజకవర్గం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగ వారుమాట్లడుతూ చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటూ 40 సంవత్సరాల ఇంద్రస్రీ అనిచెప్పుకొనే చంద్రబాబు నాయుడు జిల్లాలో ఏ ఒక్క చెరువైనా నీటితో నింపినార, వైకాపా అదికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గంలో అన్నిచెరువులను నింపామన్నారు. కార్మిక శాఖ మంత్రివర్యులు గుమ్మనూరు జయరాం మాట్లడుతూ వైకాపా అదికారంలోకి వచ్చిన తరువాత జగన్ ప్రభుత్వంలో మీ కుటుంబానికి మేలు జరిగింటేనే నన్ను ఆదరించండిని చెప్పె దమ్ము, ధైర్యం ఏ రాజకీయ పార్టీకి లేదన్నారు. 2024లో పేదలకు పెత్తందారులకు జరిగే కురుక్షేత్రమంలో మనమందరం అండగా నిలవాలన్నారు. మాకు ఏ పేపర్‌ను నమ్ముకోలేదు, ఏ ఛానల్‌ను నమ్ముకోలేదు నేను నమ్మినది రాష్ట్ర ప్రజలను. జగనన్నకు ఎస్సీలు, ఎస్టీలు, బిసిలు, మైనార్టీలు అండగా నిలవాలన్నారు. స్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ మాట్లడుతూ నా ఎస్సీ, నా ఎస్టీ, నా బిసి, నా మైనార్టీ అంటూ అందరిని కలుపుకొనే పొయ్యే జగనన్నకు అండగా నిలుద్దాం, చంద్రబాబు నాయుడు బిసిలను కేవలం ఓటు బ్యాంకు మాత్రమే చూశారు. పనిముట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. జగనన్న ప్రభుత్వంలో బిసి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారికి చైర్మెన్ పదవులు కేటాయించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బాపట్ల పార్లమెంటు సభ్యులు నందిగం సురేష్ బాబు, అనంతపురం ఎంపి డాక్టర్ తలారి రంగయ్య, హిందూపురం ఎంపి గోరంట్లమాదవు, వైకాపా జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఎమ్మెల్సీ మంగమ్మ, వివిద కార్పొరేషన్ చైర్మెన్లు, డైరెక్టర్లు వైకాపా ప్రజాప్రతినిదులు, వైకాపా నాయకులు కార్యకర్తలు తదితిరులు పాల్గొన్నారు.

# అభివృద్ధితోనే సంక్షేమం సాధ్యం

## టిడిపి ఎమ్మెల్యే, మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు అక్టోబర్ 26, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రంలో వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలలో అభివృద్ధి సాధిస్తేనే, ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమ ఫలాలను అందించ గలగడం సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. గురువారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలో ఉన్న నెల్లూరు ఆసుపత్రిలో ఉమ్మడి నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధిపై జరిగిన చర్చా గోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామనారాయణరెడ్డి మాట్లాడుతూ గోదావరి, కృష్ణా, పెన్నా, స్వర్ణముఃి నదుల అనుసంధానం చేయడం ద్వారానే ఉమ్మడి నెల్లూరు జిల్లాల నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం ఉంటుందన్నారు. ప్రతి ఏడాది గోదావరి నుండి సుమారు 3వేల టీఎంసీల నీటిని కృష్ణానదిలోకి రప్పించడంలో వైసీపీ విఫలమైందన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వాలు నీటిపారుదల ప్రాజెక్టులపై పది నుండి 12శాతం నిధులను బడ్జెట్లో కేటాయిస్తే జగన్ 5శాతం కేటాయించి 3శాతంలోపే ఖర్చు చేసి సాగునీటి పారుదల ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందన్నారు. అన్నమయ్య, సోమశిల ప్రాజెక్టుల మరమ్మత్తులకు కూడా నిధులు కేటాయించకపోవడం దురదృష్టకర మన్నారు. అనంతరం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యంలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం విద్వేష రాజకీయాలతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారన్నారు. జనచైతన్య వేదిక ఉమ్మడి నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధిపై చేస్తున్న కృషిని శ్రీధర్‌రెడ్డి అభినందించారు. స్థానిక ప్రభుత్వానికి కేంద్రం అందిస్తున్న నిధులను దారి మళ్ళించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీబిఐ, ఎన్‌ఫోర్స్ మెంటు డైరెక్ట రేట్, ఐటి, సిఐబిలాంటి సంస్థల ద్వారా ప్రతిపక్ష నేతలపై దాడులు నిర్వహిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందన్నారు. శాసనవ్యవస్థ కార్యనిర్వాహక వ్యవస్థపై పెత్తనం చేస్తూ సమాజాన్ని అవినీతి మయం చేస్తోందని వారు ఆరో పించారు. నెల్లూరు జిల్లాలో యానాదులు, ముస్లింలు అత్యంత వెనుక బడి ఉన్నారని వారి అభ్యున్నతి కోసం ప్రత్యేక కృషి చేయాలన్నారు.
పని సంస్కృతిని పెంచాల న్నారు. దేశంల, రాష్ట్రంలో నడుస్తున్న పరిస్థితులు మరో ఆరునెలలు కొనసాగితే భవిష్యత్తులో ప్రజాస్వామ్యం ప్రశ్నార్ధకంగా మారుతుందన్నారు.

ఈ గోష్టిలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జగసేన ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మను క్రాంత్‌రెడ్డి, ప్రజాసైన్స్ ఉద్యమనేత జి మాల్యాద్రి, జనచైతన్య వేదిక కార్యదర్శి ఎం మాలకొండారెడ్డి, గాలి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



జామియామసీదులో ప్రసంగిస్తున్న మౌలాన అతాఉల్లా ఖాస్మి

# శిక్షణ పునాదులుమాత్రమే: సాధనతోనే సాకారం

## 27సంవత్సరాలుగా ఖురాన్‌పై శిక్షణలు

**శ్రీకాళహస్తి రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** అక్షరాలు నేర్చుకొనుటకు శిక్షణలు పొందటం కేవలం పునాదులు మాత్రమే అని తరువాత సాధనతోనే సత్ఫలితాలు సాధిస్తారని కలకత్తాకు చెందిన మౌలాన అతాఉల్లాహ్ ఖాస్మి అన్నారు. శ్రీకాళహస్తిలోని మూడు మసీదుల్లో వందలాది మందికి సులభశైలిలో దివ్యఖుర్‌ఆన్ నేర్చుకొనుటకు శిక్షణ ఇచ్చిన ఆయన గురువారం ఆలోచనాత్మక ప్రసంగాన్ని అందించారు. సుమారు 27 సంవత్సరాలుగా ఆయన వివిధ ప్రాంతాల్లో వివిధ భాషల్లో యువకులు, వృద్ధులకు దివ్యఖుర్‌ఆన్ నేర్చుకొనుటకు నూతన విధానాన్ని ఆయన శిక్షణ ఇస్తున్నారు. కలకత్తాకుచెందిన ఆయన ఏ రాష్ట్రంలో అయితే శిక్షణ ఇవ్వదల్చుకున్నారో ఆ ప్రాంత భాషను నేర్చుకొని కొత్తవారికి శిక్షణ ఇస్తున్నారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని చిత్తూరు, తిరుపతి, శ్రీకాళహస్తిలో శిక్షణ ఇచ్చిన ఆయన తమిళనాడు సరిహద్దులోని వరదయ్యపాళెం, నాయుడుపేటలలో శిక్షణ ఇవ్వనున్నారు. కేవలం 21 రోజుల్లో యువతి, యువకులతో పాటు వృద్దులకు కూడా 'అరబ్బీ'అక్షరాలతో పాటు వ్యాకరణాన్ని నేర్పుతున్నారు. దివ్యఖుర్‌ఆన్‌ను అల్లాహ్ మానవుని జీవన విధానాన్ని సంపూర్ణంగా పొందుపరచారని దానిమీద అవగాహన కల్పించుటకు మహమ్మద్ ప్రవక్తను కూడా పంపారని మౌలాన అతాఉల్లా సాహెబ్ అన్నారు. జామియా మస్‌జిద్‌లో ఆయన ప్రసంగిస్తూ ముస్లింలకు నమాజ్ ఫరజ్ అని నమాజ్‌కు మూలం దివ్యఖుర్‌ఆన్ అని వివరించారు. ఎవరైతే దివ్యఖుర్‌ఆన్‌ను నేర్చుకొని అవగాహన కల్గి ఉంటారో వారు తమ జీవితాన్ని సుఖమయం చేసుకుంటారని వివరించారు. మానవుని జీవిత విధానాలను ఆచరించాల్సిన నియమనియమ నిబంధనలకు సంబంధించి దివ్యఖుర్ ఆన్ సంపూర్ణంగా పొందుపరచబడిందన్నారు.

# సముద్ర తీరంలో గల్లంతైన వారు కోడూరు పాతపాలెంలో గుర్తింపు

**తోటపల్లిగూడూరు(నెల్లూరు), అక్టోబర్ 26, ప్రభాతవార్త** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా తోటపల్లిగూడూరు మండలంలోని మైపాడు సముద్ర తీరంలో బుధవారం గల్లంతైన మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు కైలాసం జోషి(33), రాహుల్ బూత్(19) గురువారం తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు పాతపాలెం సముద్ర తీరంలో తేలియాడుతున్న ఇరువురిని స్థానికులు గుర్తించారు. అనంతరం ఎస్సై జంపాని కుమార్‌కు విషయం తెలియజేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై జంపాని కుమార్ పరిశీలించి పోస్టుమార్టం నిమత్తం నెల్లూరు జీజీహెచ్‌కు తరలించారు. మీడియాతో ఎస్సై జంపాని కుమార్ మాట్లాడుతూ ఇద్దరు మధ్యప్రదేశ్ బలాగుత్ జిల్లాకు చెందిన వారని నెల్లూరుకు కూలి పనులు నిమిత్తం వచ్చి జీవనం సాగిస్తున్నారని, దసరా కావడంతో మైపాడు సముద్రం తీరం వద్ద వీళ్ళు గల్లంతైనట్లు ఆయన తెలిపారు.

# రాష్ట్ర ప్రజలందరిని ఏకంచేసే సామాజిక సాధికార యాత్ర

## - పెత్తందార్లను మట్టికరిపించాలి : ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో గడచిన నాలుగున్నరేండ్ల కాలంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు గమనించి ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మద్దతునివ్వాలని, రాష్ట్ర ప్రజలందరిని ఏకంచేసేందుకు సంకల్పించిన వైఎస్ఆర్‌సిపి సామాజిక సాధికార యాత్రను పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేపట్టారని ప్రభుత్వవిప్, టిటిడి పాలకవర్గ సభ్యులు, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో మీడియాకు సమాచారం అందిస్తూ ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల వారు వైఎస్ఆర్ కాంగ్రెస్‌కు వెన్నుదన్నుగా నిలిచి పెత్తందార్లను మట్టికరిపించాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్రలో ఇచ్ఛాపురం, కోస్తాలో తెనాలి, రాయలసీమలోని శింగనమల నియోజకవర్గాల్లో ఒకేసారి యాత్రలు ప్రారంభమైనట్లు తెలిపారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక నాయకుడు జగన్మోహనరెడ్డి అంటూ తమ పార్టీకి మద్దతునివ్వాలని ప్రజలను కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు జగనన్నపాలనలో న్యాయం జరుగుతుందన్నారు. నవంబర్ 9వ తేదీతో ఈయాత్ర ముగుస్తుందని, చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గమనించి తమ పార్టీకి అండగా నిలవాలని కోరుతున్న ఏకైక పార్టీ తమదేనన్నారు. ఇచ్చిన హామీలేకాకుండా ఇవ్వని హామీలను కూడా ప్రజల అవసరాలు గమనించి అమలుపర్చిన నేత జగన్మోహనరెడ్డిని తిరిగి అధికారంలో నిలపటం ద్వారా రాష్ట్రానికి, ప్రజలకు, ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు న్యాయం జరుగాలంటే మళ్ళీ సిఎంగా జగనన్నను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత గురించి ప్రజలకు తెలియజెప్తున్నామని ఆయన వివరించారు.

# వైఎస్సార్సీ దగా కోరుల దండయాత్ర

## మాజీ మంత్రి కాలవ మండిపాటు



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త** బలహీన వర్గాల సంక్షేమానికి సమాధి కట్టిన నయవంచకులు వైసిపి నాయకులని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. నగరంలోని ఎంవైఆర్ కళ్యాణమండపంలో గురువారం సాయంత్రం జరిగిన శింగనమల నియోజకవర్గం టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇందులో భాగంగా వైసిపి సామాజిక బస్సు యాత్రకు నిరసనగా పార్టీ నాయకులతో కలిసి నల్ల బెలూన్లను ఎగురవేశారు. మోసకారి సంక్షేమంతో బడుగుల భవిష్యత్తును సర్వనాశనం చేస్తున్న వైసిపి మంత్రులకు బలహీన వర్గాల పేరెత్తే నైతిక అర్హత లేదన్నారు. అది సామాజిక బస్సు యాత్రలా లేదని వైకాపా దగాకోరుల దండయాత్రలా వుందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం నలుగురు రెడ్ల చేతుల్లో నలుగుతోందని దుయ్యబట్టారు. సిఎం బాబాయ్ వైవి సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనే దుష్టచతుష్టయం రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేస్తోందన్నారు. పాలనలో ఎలాంటి భాగస్వామ్యం లేని ఉత్సవ విగ్రహాల్లాంటి బిసి, ఎస్‌సి మంత్రులు సామాజిక బస్సుయాత్ర పేరుతో ఏ ముఖం పెట్టుకుని ప్రజల దగ్గరకొస్తున్నారని నిలదీశారు. జగన్‌రెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలనలో బడుగుల సంక్షేమం నిర్లక్ష్యపు ఉరికొయ్యకు వేలాడుతోంద్నారు. ముఖ్యంగా బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ కార్పోరేషన్ల స్వయం ఉపాధి పథకాలను పూర్తిగా ఎత్తివేసి అట్టడుగు వర్గాల అభ్యున్నతిని దారుణంగా దెబ్బతీశారన్నారు. సిఎం జగన్ తన పెత్తందారీ పోకడలతో బిసి నాయకులను అణచివేస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లలో పది శాతం కోత విధించి 16 వేల పైచిలుకు పదవులను బిసిలకు జగన్ దూరం చేశాడన్నారు. దళితులకు వ్యవసాయ భూములు కొనుగోలు చేసి కూలీలను రైతులుగా మార్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అలాంటి శాశ్వత పనులు, పేదల ఆర్థిక స్థితిని పెంచే కార్యక్రమాలు ఇప్పుడెందుకు జరగడంలేదని ఆయన ప్రశ్నించారు.

# నేర చరిత్రగల పాత నేరస్తులపై గట్టి నిఘా

## -గుంతకల్లు రైల్వే ఎస్పీ చౌడేశ్వరి ఆదేశాలు



ఆన్‌లైన్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న రైల్వే ఎస్పీ చౌడేశ్వరి

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 26 ప్రభాతవార్త** నేర చరిత్రగల పాత నేరస్తుల కదలికలపై గట్టి నిఘా ఉంచి రైళ్లలో నేరాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గుంతకల్లు రైల్వే పోలీసు జిల్లా ఎస్పీ చౌడేశ్వరి ఆదేశించారు. రాష్ట్ర డిజిపి కె.రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం స్థానిక రైల్వే ఎస్పీ కార్యాలయం నుంచి ఆమె ఆన్‌లైన్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, డిఎస్‌ఆర్‌పిలు షేక్ అబ్దుల్ అజీజ్, మల్లికార్జునరావులతోపాటు జిల్లా పరిధిలోని ఐఆర్‌పిలు, సబ్ ఇన్స్ పెక్టర్లతో మాట్లాడుతూ.. గత రెండేళ్లలో చోరీలకు పాల్పడి జైలు శిక్ష అనుభవించి విడుదల అయిన తరువాత కూడా నేరాలకు పాల్పడుతున్న పాత నేరస్తుల రికార్డు వివరాలపై సమీక్షిస్తూ అలాటి వారిని గుర్తించేందుకు ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. స్థానిక లా అండ్ ఆర్డర్ పోలీసులతోపాటు ఆర్‌పిఎఫ్, ఎస్‌ఐబి విభాగాలతో సమన్వయంతో రైల్వే పోలీసులు విధులు నిర్వర్తించాలన్నారు. నేరస్తులు సంచరించే రైల్వే స్టేషన్లు, ప్రాంతాలలో ఉమ్మడిగా గస్తీ నిర్వహిస్తూ నేరాల నివారణకు అడ్డు కట్ట వేలయాలన్నారు. పాత నేరాలకు సంబంధించి వాటి దర్యాప్తు తాజా పరిస్థితి, అరెస్టు అయిన నేరస్తుల నుంచి స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు, డిటెక్షన్ కావలసిన పాత కేసుల దర్యాప్తు, పెండింగ్‌లో ఉన్న అరెస్టు వారెంట్లు, సమన్లు తదితర అంశాలపై ఆమె సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. సస్పెక్టివ్ మానిటరింగ్ సిస్టం, ఫింగర్ ప్రింట్స్ గుర్తింపు నెట్‌వర్క్ విధానం , జైల్ రిలీజ్ మానిటరింగ్ సిస్టం వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా అనుమానిత నేరస్తులను గుర్తించి అదుపులో తీసుకోవడం ద్వారా నేరాలు పునరావృతం కాకుండా రైల్వే ప్రయాణికులకు గట్టి భద్రత కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. గుంతకల్లు ఐఆర్‌పిలు బివి.నాగేష్‌బాబు, సాయినాథ్, ఎస్‌ఆర్‌పి కార్యాలయం సిబ్బంది, చిన్న రాయుడు, రంగస్వామి, రైల్వే జిల్లా పరిధిలోని ఇన్స్ పెక్టర్లు, సబ్ ఇన్స్ పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబును ఆసుపత్రికి తరలించాలని

## మాజీ ఎమ్మెల్యే ఆనందరావు జలదీక్ష

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఆధ్వర్యంలో చంద్రబాబును ఆసుపత్రికి తరలించాలని జలదీక్ష నిర్వహించారు. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఉప్పలగుప్తం మండలంలోని వాసలతిప్ప గ్రామంలో జలదీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్ల్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కంటికి ఆపరేషన్ చేశారని ఆయన రెండవ కంటికి కూడా ఆపరేషన్ అవసరమని ప్రభుత్వ డాక్టర్స్ చెప్పారని కానీ ఆ రిపోర్ట్‌ని ఈ దురా ర్మగ్గమైన జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం దాచి ప్రజలకు అసలు విషయం చెప్పకుండా మభ్య పెడుతుందన్నారు.

### చంద్రగ్రహణంతో త్రికోటేశ్వరస్వామి ఆలయం మూసివేత

**నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయాన్ని ఈ నెల 28న శనివారం మూసి వేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి జి.శ్రీనివాసరెడ్డి గురువారం తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్ర గ్రహణం కారణంగా స్వామివారి దేవస్థానాన్ని సాయంత్రం 4 గంటలకు మూసి వేసి మరుసటి రోజు అనగా 29వతేదీన శైవాగామ శాస్త్ర ప్రకారంగా సంప్రోక్షణ జరిపి ఉదయం 9 గంటల నుండి ప్రత్యేక పూజలు జరుపుతామన్నారు.

# చంద్రబాబు కుటుంబంపై ప్రేలాపనలు సహించేది లేదు

## టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** మతిభ్రమించి పిచ్చికుక్కలా ఊరుమీద పడిన కొడాలి నాని అలియాస్ గుట్కా నానిని తక్షణం పిచ్చాసుపత్రికి తరలించాలని మాజీమంత్రి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్‌చేశారు. గురువారం ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ ఎందరో మహనుభావులు పుట్టిన, నడిచిన గుడివాడ గడ్డపై చెడబుట్టాడు ఈ దరిద్రుడు నాని అని ప్రత్తిపాటి మండిపడ్డారు. చంద్రబాబు కుటుంబం, భువనేశ్వరి జోలికి రావొద్దని వెధవకు ఇంతకు ముందే హెచ్చరిక పంపించామని, ఇప్పుడు చివరిసారిగా హెచ్చరిస్తున్నామని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు కుటుంబ సభ్యులపై పిచ్చి ప్రేలాపనులు పేలితే సహించేది లేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. త్వరలోనే కొడాలి నాని నాలుకకు వాతల పెడతామని అన్నారు. నిండు శాసనసభలో అదే కౌరవసేన భువనేశ్వరమ్మపై చేసిన దారుణ వ్యాఖ్యల్ని రాష్ట్ర ప్రజలు ఎవరూ మరిచిపోలేదన్నారు. సమయం వచ్చినప్పుడు గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. కొడాలి నాని లాంటి పిచ్చి కుక్కలకు గుట్కా, మట్కా, క్యాసినో బ్యాచ్‌లకు చంద్రబాబు గొప్పతనం ఏం తెలుసునని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. జగన్ మెచ్చుకోలు కోసం పదవుల కోసం కక్కుర్తిపడి ఊరి మీదపడి నోటికి ఎంతొస్తే అంత మాట్లాడుతున్నాడని ప్రత్తిపాటి దుయ్యబట్టారు. మచ్చలేని చంద్రబాబుపై అక్రమకేసులు పెట్టి జైలులో పెట్టటాన్ని ప్రశ్నిస్తూ, ప్రజలకోసం. రాష్ట్ర భవిష్యత్ కొరకు భువనేశ్వరమ్మ నిజం గెలవాలని యాత్ర చేపడితే ఆమెపై నోరు పారేసుకుంటారా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. నిజం ఏంటో ప్రజలందరికి తెలుసునని ప్రత్తిపాటి తెలిపారు. ఇవాళో, రేపో కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు వస్తారని ప్రత్తిపాటి అన్నారు. చంద్రబాబు కేసులకోసం 45రోజులలో న్యాయవాదులకు 30 కోట్లు రూపాయిలు ఖర్చు చేశారని కొడాలి నాని మాట్లాడుతునా న్నరని నువ్వు దగ్గరుండి లెక్క పెట్టావా అని కొడాలి నానిని ఉద్దేశించి ప్రత్తిపాటి ప్రశ్నించారు. ఈ మద్య తెలుగుదేశం ఆఫీసులో గుమస్తా ఉద్యోగం చేస్తున్నావా అని కొడాలిని ఉద్దేశించి ప్రశ్నించారు. సైకో జగన్ తన సొంత చిన్నాన్నను చంపిన కేసులో ఎంత ఖర్చుపెట్టడో వెల్లడిస్తావా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు. తలపై 10కేసులు పెట్టుకొని కనీసం ఇంతకాలం కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా ఉండటానికి లాయర్లపై ఎంత ఖర్చుచేశాడో, చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుల వాదనకు ఖర్చు పేరుతో జగన్ ఎంత ప్రజాధనం దోచిపెట్టడో చెప్పగలవా అని కొడాలి నానిని ప్రత్తిపాటి ప్రశ్నించారు.
గుట్కా నాని ఇకనైనా ముందు నీ స్థాయి తెలుసుకో నువ్వు ఒక ఎమ్మెల్యే, మాజీ మంత్రివి అని గుర్తుపెట్టుకోవాలని, ఆడవారి విషయంలో ముఖ్యంగా చంద్రబాబు కుటుంబ సభ్యుల విషయంలో మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకొనాలన్నారు. ఇష్టానుసారం పిచ్చి ప్రేలాపనలు పేలితే సహించేది లేదన్నారు.

# అడోబ్ సిఇఒ శంతన్ నారాయణ్‌కు ఒయు గౌరవ డాక్టరేట్

## 31న జరిగే 83వ స్నాతకోత్సవంలో ప్రదానం

## 1,325 మందికి పట్టాల పంపిణీ.. ఒయు విసి ప్రొఫెసర్ రవీందర్

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అడోబ్ సీఈవో శంతన్ నారాయణ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయనున్నారు. ఈ నెల 31న జరిగే యూనివర్సిటీ 83వ స్నాతకోత్సవంలో ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేయనున్నారు. ఈ నెల 31న మధ్యాహ్నం యూనివర్సిటీ 83వ స్నాతకోత్సవాన్ని నిర్వహించనున్నట్టు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ దండేబోయిన రవీందర్ యాదవ్ తెలిపారు. స్నాతకోత్సవం వివరాలను ఆయన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి లక్ష్మీనారాయణతో కలిసి గురువారం మీడియాకు వివరించారు. స్నాతకోత్సవంలో 45 మందికి 57 బంగారు పతకాలను అంజేయనున్నట్టు తెలిపారు. గోల్డ్ మెడల్స్ పొందే వారిలో ఆరుగురు పురుషులు ఉండగా.. 39 మంది మహిళలున్నారు. జులై 2021 నుంచి జులై 2022 వరకు వివిధ కోర్సులు పూర్తయిన వారికి పట్టాలను 83వ స్నాతకోత్సవం సందర్భంగా ఈ నెల 31న ప్రధానం చేయనున్నట్టు వీసీ తెలిపారు. ఆగస్టు 6 నుంచి అక్టోబర్ 10 వరకు పీహెచ్‌డీ కోర్సులు పూర్తయిన వారు కూడా స్నాతకోత్సవంలో పట్టాలు పొందడానికి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. 1325 మందికి పీహెచ్‌డీ పట్టాలను ప్రధానం చేయనున్నారు.

వారిలో 492 మంది మహిళలు ఉండగా.. 833 మంది పురుషులు ఉన్నారు. ఇప్పటి వరకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి 48 మందికి గౌరవ డాక్టరేట్లను ప్రధానం చేయగా.. 83వ స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ ఇవ్వనున్న శంతన్ నారాయణ్ 49వ వ్యక్తి అని వీసీ రవీందర్ తెలిపారు. 25 సాయంత్రం వరకు 979 మంది పీహెచ్‌డీ పట్టాల కోసం యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకున్నారు.

# సక్రమ ఎన్నికల కోసం తనిఖీలు సమర్థంగా నిర్వహించాలి

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** హైదరాబాద్ జిల్లాలోని ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరిగేందుకు ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్‌లు ప్రధాన భూమిక ఉంటుందని, అందుకు తనిఖీలు సమర్థవంతంగా చేపట్టాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్ తెలిపారు. గురువారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో ఫ్లైయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్‌టిలకు ఎంసిసి నోడల్ అధికారి, ఇవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డి, అదనపు సిపి విక్రమ్‌సింగ్ మాన్‌లతో కలిసి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల సంబంధిత నగదు, లిక్కర్, అక్రమ తరలింపు నిరోధించడానికి తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. అంతేకాకుండా బంగారం వెండి ఇతర వస్తువులు సీజ్‌చేసి సంబంధిత సమాచారాన్ని ప్రతి రోజు రిటర్నింగ్ అధికారి ద్వారా జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించాలన్నారు. ఫ్లైఇయంగ్ స్క్వాడ్‌లు తమ మొబైల్‌లో ఈఎస్ఎంఎస్ అప్లికేషన్ ద్వారా రోజువారీగా ఎన్నికల సంబందిత సీజ్ చేసి వివరాలను పొందుపరచాలన్నారు. ఈ సమాచారాన్ని ఎఫ్ఎస్‌టి హెడ్ ద్వారా సంబంధిత నోడల్ అధికారి, ఎన్‌ఫోర్స్‌మెంట్ అదికారులకు చేరవేయబతుందని తెలిపారు. ఈ అప్లికేసన్‌లో పట్టుబడిన నగదు సంబంధిత లోకేషన్, సంబంధిత వ్యక్తిపేర్లను నమోదు చేయాలన్నారు. ఈ అప్లికేసన్ ద్వారా బ్యాంకుల నుంచి నగదు రవాణా వాహనాలకు క్యూఆర్ కోడ్ ద్వారా సమాచారం తెలుసుకునేందుకు వినియోగించాలన్నారు.. ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ఎన్నికలకు సంబంధం లేని నగదును, వస్తువులను వెంటనే తగు ధృవీకరణ పత్రాలను పరిశీలించిన తరువాత విడుదల చేయాలన్నారు. ప్రజలు తమ అవసరాల నిమిత్తం రూ.50వేలకు పైబడిన నగదును తీసుకుపోయే సందర్భంలో సీజ్ చేసిన మొత్తంలో పార్టీలకు సంబంధిం చినదా? కాదా? నివేదికలతో పొందు పరచాలన్నారు. రూ.10లక్షలకుపైబడిన నగదును ఇన్‌కం టాక్స్ విభాగానికి సమర్పించాలన్నారు ఫ్లైయింగ్ స్క్వాడ్ మూడు షిఫ్ట్‌లలో 8గంటల పాటు పనిచేయాలన్నారు. ప్రతి నియోజకవర్గానికి తొమ్మిది టీమ్స్ ఏర్పాటు చేయానల్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్‌లో ఒక సీనియర్ ఎగ్జిక్యూటీవ్ మెజిస్ట్రేట్, సీనియర్ పోలీసు అధికారి, వీడియో గ్రాఫర్, ఆర్మ్‌డ పోలీసు పర్సనల్ ఏఎస్ఐ ఉంటారన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ వాహనానికి జిపిఎస్‌తో ఏర్పాటు చేసినట్లు వెబ్ కెమెరా, వీడియో కెమెరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం, జిపిఆర్ఎస్‌నెట్‌వర్క్, టార్చ్ లైట్ ఉంగలన్నారు.

### హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

ప్రచారంలో భాగంగా లౌడ్ స్పీకర్‌లు రాత్రి 10గంటల నుంచి ఉదయం 8గంటలకు నిషేదం అని అదనపు కమిషనర్ విక్రమ్ సింగ్ తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ సీజ్ చేసిన నగదుకు సంబంధించి వీడియోగ్రఫిలను పౌరులు అడిగితే రూ.300 ఛలనా కడితే ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన నిబంధనలు పవర్‌పాయంట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

**రూ.13,07,990 నగదు సీజ్**

ఎన్నికల ప్రవర్త నియమావళిలో భాగంగా ఫ్లైయింగ్ స్క్వాడ్ గురువారం రూ.13,07,990 నగదును సీజ్ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 1,64,09,790 నగదును సీజ్ చేశామని, పోలీసు అథారిటీ ద్వారా రూ.15,76,308 సీజ్ చేయగా, ఇప్పటి వరకు రూ.39,72,07,968 నగదును సీజ్ చేశామని ఇప్పటి వరకు 350 ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయన్నారు.

# డ్రామాలు ఆపి నవంబర్ 2లోగా లబ్ధిదారులకు నిధులివ్వండి

## 'ఎక్స్' వేదికపై రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** నీకు రైతులపై ప్రేమ‌ఉంటే నవంబర్ 2లోపు రైతుబంధు, నీకు వృద్ధులపై శ్రద్ధవుంటే పింఛను డబ్బులు, నీకు ఉద్యోగులపై బాధ్యత వుంటే జీతం ఇవ్వు ఆడలేక మద్దెల ఓడన్నట్లు డ్రామారావు మాపై బురదజల్లుతున్నావ్. మేం ఎలక్షన్ కమీషన్ కలిసి చెప్పింది నవంబర్ 2లోగా లబ్ధిదారులకు చెల్లించాలని మాత్రమే అని ఆయన ట్వీట్ చేశారు.

నీలాంటి వాడిని చూసి నిజం చెప్పులు తొడుక్కొనేలోపు అబద్ధం ఊరంతా తిరిగొస్తుందని అనే సామెత పుట్టింది. డ్రామాలు ఆపి నవంబర్ 2లోగా డబ్బులు చెల్లించు లేదంటే మేం అధికారంలోకి వచ్చాక చెల్లిస్తాం

# రేపటి నుంచి టిఎస్ సెట్ పరీక్షలు

## 30 వరకు రెండు సెషన్‌లలో కొనసాగింపు

## 40,838 మంది పరీక్షలకు హాజరు

## సెట్ మెంబర్ సెక్రటరీ మురళీకృష్ణ

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ల ఉద్యోగాలకు అర్హత సాధించడం కోసం నిర్వహించే తెలంగాణ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(టీఎస్ సెట్) పరీక్షలు రేపటి(శనివారం) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 30 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్టు సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ మురళీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు 40,838 మంది హాజరు కానున్నట్టు చెప్పారు. ఇందుకు సంబంధించిన అడ్మిట్ కార్డులు(హాల్ టికెట్స్) ఇప్పటికే అభ్యర్థులకు అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. మూడు రోజులపాటు పరీక్షలను రోజుకు 2 సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నారు. టీఎస్ సెట్ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో నిర్వహించనున్నారు. తెలంగాణలోని హైదరబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, కర్నూల్, వైజాగ్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# ప్రజాసమస్యలపై ప్రశ్నిస్తే దాడి చేస్తారా?

- తెలంగాణ ప్రజలారా.. మీ తీర్పే ఫైనల్
- బిఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పండి!
- బిజెపి ఎంపి బండి సంజయ్‌కుమార్ ధ్వజం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), అక్టోబరు 26, ప్రభాతవార్త:** ప్రజా సమస్య లపై ప్రశ్నిస్తే దాడి చేస్తారా..? బిజెపి పార్టీకి సంస్కారం ఉంది కాబట్టి ఊరుకున్నాం, ప్రజల కోసం అన్నీ భరిస్తున్నామని, ప్రజలే మిమ్మల్ని తరిమి కొట్టేందుకు సిద్ధమయ్యారని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్ కుమార్ బిఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కుత్బుల్లాపూర్ సూరారం రామ్‌లీలా మైదానంలో ఎమ్మెల్యే కెపి వివేకానంద, బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌పై జరిగిన దాడి విషయం తెలుసుకుని బండి సంజయ్ కుమార్ గురువారం కుత్బుల్లాపూర్ షాపూర్‌నగర్‌లోని శ్రీశైలం గౌడ్ నివాసానికి విచ్చేసి బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్‌ను పరామర్శించారు.

బిఆర్ఎస్ అభ్యర్థి వివేకానంద వ్యవహరించిన తీరు, జరిగిన ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీశైలంగౌడ్, మాజీ ఎంపి సురేష్‌రెడ్డి, బిజెపి నేతలు సెంగప్ప, రవికుమార్‌యాదవ్, ప్రవీణ్ తదితరులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో రాజకీయ సమీకరణలు మారుతున్నాయన్నారు. ప్రజలు బిజెపి అధికారం ఇవ్వా లనుకుంటున్నారని, ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం పట్ల నమ్మకంతో ఉన్నారన్నారు. ఎన్నికల ఫలితాల్లో కుత్బుల్లా పూర్‌లో శ్రీశైలంగౌడ్ గెలుపు ఖాయమని దాదాపు అన్నీ సర్వేలు చెబుతున్నాయని, ఓడిపోతామనే భయంతోనే బిఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద ప్రజలంతా చూస్తున్నారనే జా ్ఞనంకూడా లేకుండా భౌతిక దాడికి పాల్పడ్డాడని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే ఇట్లా దాడులు చేస్తానని కుత్బుల్లాపూర్ ప్రజలకు ఓపెన్‌గా వార్నింగ్ ఇస్తున్నాడని, ప్రజలంతా ఆలోచించు కోవాలన్నారు. మిమ్మల్ని దోచుకునే టోడు, కమీషన్లు దండుకునేటోడు కావాలా ? మీ తరపున పోరాడే కూన శ్రీశైలంగౌడ్ కావాల ఆలోచించు కోవాలన్నారు. భౌతిక దాడులు జరిగే అవకాశముందని ముందే సమాచారం వచ్చిన తరువాత కూడా ఎందుకు ముందస్తు చర్యలు తీసుకోలేదు ? ఎమ్మెల్యే ఇంటి దగ్గర పూర్తిస్థాయి బందోబస్తు పెడతారు. మాజీ ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్థి శ్రీశైలంగౌడ్‌కు ఎందుకు భద్రత కల్పించ లేదని ప్రశ్నించారు. దాడి చేసిన వ్యక్తిపై కేసు పెట్టాల్సిందేనని, ఎన్నికల్లో పోటీ చేయ కుండా అనర్హుడిగా ప్రకటించాల్సిందేనని అందుకోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

# నవంబర్ 14 వరకు ఇంటర్ పరీక్ష ఫీజు గడువు

## అపరాధ రుసుంతో డిసెంబరు 20 వరకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ విద్యార్థులు వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపునకు గడువు తేదిలను ఇంటర్ బోర్డు ప్రకటించింది. గురువారం నుంచి ఫీజు చెల్లింపులకు అవకాశం కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ చదివే మొదటి, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వార్షిక పీరక్ష ఫీజు చెల్లించడానికి ఈ నెల 26 నుంచి నవంబర్ 14 వరకు అవకాశం కల్పించారు. అపరాధ రుసుంతో డిసెంబర్ 20 వరకు అవకాశం కల్పించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 26 నుంచి నవంబర్ 14 వరకు అవకాశం కల్పించారు. రూ. 100 అపరాధ రుసుంతో నవంబర్ 16 నుంచి 23 వరకు.. రూ. 500తో నవంబర్ 25 నుంచి డిసెబర్ 4 వరకు.. రూ. 1000తో డిసెంబర్ 6 నుంచి 13 వరకు .. రూ. 2000 అపరాధ రుసుంతో డిసెంబర్ 15 నుంచి 20 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశమిచ్చినట్టు తెలిపారు. పరీక్ష ఫీజు మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులకు రూ. 510గానూ.. ఒకేషనల్ విద్యార్థులకు రూ. 730గా నిర్ణయించారు. ఇక ద్వితీయ సంవత్సరం ఆర్ట్స్ విద్యార్థులకు రూ. 510.. సైన్స్ విద్యార్థులతోపాటు.. ఒకేషనల్ విద్యార్థులకు రూ. 730గా నిర్ణయించారు.

## ఎన్‌సిఇఆర్‌టి కమిటీ సిఫారసులపై

# విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాల మండిపాటు

## సిఫారసులను వెనక్కి తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ, టిఎస్ యుటిఎఫ్ డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఇండియా పేరును భారత్‌గా మార్చాలని భారతీయ ప్రాచీన చరిత్ర స్థానంలో పురాణాలను చేర్చాలని నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రెయినింగ్(ఎన్‌సీఈఆర్‌టీ) కమిటీ చేసిన సిఫారసులపై విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి. ఎన్‌సీఈఆర్‌టీ కమిటీ చేసిన సిఫారసులు అనాగరికమని.. వాటిని నిర్ద్వందంగా తిరస్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్ యూటీఎఫ్) డిమాండ్ చేసింది. ఇప్పటి వరకు భారతదేశాన్ని ఆంగ్లంలో ఇండియా అని పిలుస్తున్న విషయం తెలిసిందేనని.. కానీ రాజకీయ దురుద్దేశంతో ఎన్‌సీఈఆర్‌టీ కమిటీ సభ్యులు రాజును మించిన భక్తిని ప్రదర్శించినట్టు కనిపిస్తోందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి విమర్శించారు. ఇండియా అనే పదాన్ని కనుమరుగు చేయాలనే ఈతి ఉత్సాహం అనర్థదాయకమన్నారు. ఇలాంటి రాజకీయ ప్రేరేపిత వ్యక్తుల వలన విద్యారంగం సర్వనాశనం అవుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో పాఠ్యాంశాలను కాషాయీకరణ చేయడానికి ఆర్ఎస్ఎస్ అడుగుజాడుల్లో ఎన్‌సీఈఆర్‌టీ సాంఘిక శాస్త్రం సిలబస్ రూపొందించే కమిటీ 12వ తరగతి వరకు అన్ని సాంఘీకశాస్త్ర పాఠ్యపుస్తకాల్లో ఇండియాకు బదులు భారత్ అని పిలవాలని సూచించిందని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) పేర్కొంది. ఇది దేశ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నమైందని.. ఇప్పటికే న్యూఢిల్లీలో జరిగిన జీ20 సమ్మిట్ సమయంలో చర్చ జరిగిందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు గుర్తు చేశారు. విద్యార్థుల పాఠ్యాంశాల్లో కూడా ఆర్ఎస్ఎస్ తన ఎజెండా అమలు జరిగేలా చూడటానికి ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. అందులో భాగంగానే హిందూ పరాజయాలపై ఉన్న ప్రాధాన్యతను తగ్గించాలని కమిటీ సిఫారసు చేసిందన్నారు. పాఠ్యపుస్తకాల్లో ఇండియా స్థానంలో భారత్ అని చేర్చాలనే సిఫారసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ఎసి బస్సుల్లో స్నాక్స్ ధరల మోత

## ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పెంచిన టిఎస్ఆర్టీసి

## సంస్థకు నెలకు రూ.కోటిన్నర అదనపు ఆదాయం

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** టీఎస్ఆర్టీసీ ఏసీ బస్సుల్లో టికెట్ ధరలను సవరించింది. స్నాక్స్ పేరుతో ప్రతీ టికెట్‌పై ప్రయాణికుడిపై అదనపు భారం మోపింది. ప్రయాణించే దూరంతో ఎలాంటి సంబంధం లేకుండా టికెట్ ధరపైనే కలిపి ఈ పెంచిన ధరలను వసూలు చేస్తున్నారు. ఏసీ స్లీపర్ సర్వీసు, లహరి, గరుడ, గరుడ ప్లస్, రాజధాని బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు ఈ పెంచిన ధరలను వర్తింపజేసింది. గత ఏడాది ఏసీ బస్సు ప్రయాణికులకు వాటర్ బాటిల్ పంపిణీ పేరుతో రూ.10 చొప్పున టికెట్ ధరను పెంచింది. తాజాగా ప్రయాణికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వారం క్రితం ఏసీ బస్సు ప్రయాణికులపై అదనపు భారం మోపింది. ప్రస్తుతం ఆర్టీసీ ఏసీ బస్సుల్లో ప్రతీ రోజు 16 వేల నుంచి 18 వేల మంది ప్రయాణిస్తున్నారు. ఈ బస్సుల్లో స్నాక్స్ పేరుతో ప్యాకెట్‌లో చిరుధాన్యాలతో కూడిన 25 గ్రాముల కారప్పూస, పప్పు చెక్క, సేగుతో పాటు 20 గ్రాముల పల్లి పట్టి, మిల్లెట్ రస్క్‌తో కూడిన విడివిడి ప్యాకెట్లు ఉంటాయి. ఒక్కో టికెట్‌పై పెంచిన మేరకు టీఎస్ఆర్టీసీకి నెలకు రూ.కోటిన్నర మేరకు అదనపు ఆదాయం సమకూరనుంది. కాగా, సాధారణంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి సంస్థ నుంచి ఏది సరఫరా చేసినా దానికి సంబంధించిన వివరాలను ముందుకు వెల్లడిస్తారు. గతంలో సూపర్ లగ్జరీ బస్సుల్లో అరలీటర్ వాటర్ బాటిల్‌ను అందించే నిర్ణయం తీసుకున్నప్పుడు సంస్థ అధికారులు ఈ విషయాన్ని ముందుగానే ప్రకటించారు. అయితే, తాజాగా స్నాక్స్ పంపిణీ విషయాన్ని ప్రయాణికులకు ముందస్తుగా ఏమాత్రం తెలియజేయకుండా టికెట్ ధరలోనే కలిపి వసూలు చేస్తున్నారు. దీంతో టికెట్ కొనుగోలు చేసిన ప్రయాణికుడు తప్పనిసరిగా స్నాక్స్ ధరను కూడా చెల్లించాల్సి వస్తోంది.

# ఐడిబిఐకి రూ.1,323 కోట్ల నికర లాభం

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** ప్రభుత్వ రంగ బ్యాంకు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఐడీబీఐ) లాభాల్లో దూసుకుపోతోంది. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు నెలతో ముగిసిన రెండో త్రైమాసికంలో ఐడీబీఐ నికర లాభం 60 శాతానికి ఎగబాకింది. దీంతో బ్యాంకు నికర లాభం 1,323 కోట్ల రూపాయలకు చేరుకుంది. నాన్ పెర్‌ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పీఏ)లు తగ్గడం ఇందుకు తోడ్పడిందని బ్యాంకు అధికారవర్గాలు వెల్లడించాయి. గత ఏడాది ఇదే కాలంలో ఐడీబీఐ లాభం 828 కోట్ల రూపాయలుగా ఉంది.

# ఇసుక కొట్టుకుపోవడంతో దెబ్బతిన్న పిల్లర్

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** మేడిగడ్డ లక్ష్మీబ్యారేజి కుంగుబాటుకు ఇసుక కొట్టుకుపోవడం వల్లనే సంభవించందని కేంద్రజలసంఘం ప్రాథమికంగా ఒక నిర్ధారణకు వచ్చినట్లు తెలిసింది. కాపర్ డ్యామ్ కట్టి మరింత విచారణ జరిపితే పూర్తిస్థాయిలో ఒక అభిప్రాయంకు రాలేమని కేంద్రజలసంఘం భావిస్తున్నది. డిజైన్‌లోపంలేదని ఈఎన్‌సి మురళీధర్‌రావు చెబుతున్నా కేంద్ర జలసంఘం ప్రవాహం తగ్గినాక కాపర్ డ్యామ్ నిర్మించాక అధ్యయనం చేయాలని అంటున్నది.

డిజైన్ డ్రాయింగ్స్ అని కేంద్రజలసంఘం అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. ఏడోబ్లాక్‌లోని పియర్స్ పగుళ్ళు ఏర్పడి మేడిగడ్డ ఆనకట్టపై కొంతభాగం కుంగడంతో

### కాపర్‌డ్యామ్ నిర్మాణం తరువాతనే పూర్తి నిర్ధారణ

### అనిల్ జైన్ నేతృత్వంలో నిపుణుల విచారణ కమిటీ

కేంద్రజలసంఘం చీఫ్ ఇంజనీర్ అనిల్ జైన్ చైర్మన్‌గా ఆరుగురు సభ్యులతో నిపుణుల విచారణ కమిటి వేశారు.

తెలంగాణ నీటి పారుదల శాఖ అధికారులు ఎల్అండ్ టి అధికారులు పలుమార్లు ఈ విషయంలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజిలో వేసవి కాలంలోగా మరమ్మతు పనులు చేసేలా సిడబ్ల్యుసి నివేదిక ఇచ్చే అవకాశం వుంది. కేంద్రజలసంఘం మాజీ చైర్మన్ తెలంగాణ డ్యాం సేఫ్టీ చైర్మన్ ఎబిపాండ్యా కూడా మేడిగడ్డను సందర్శించే సూచనలు చేసే అవకాశం వుంది. పునాదుల కింద ఇసుక కొట్టుకు పోవడంతో పిల్లరు సపోర్టులు కిందికి దిగినాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోన్నది.

ఏడోబ్లాక్ నెర్రలు వచ్చిన చోట మ్యాపింగ్ చేయాలని ఇప్పటికే సిడబ్ల్యుసి అధికారులు తెలంగాణ నీటి పారుదల అధికారులకు సూచించారు. పిల్లర్‌ర్యాఫ్టలకు 300 ఎంఎం నెర్రలు వాసినాయని మిగితా వాటికి 150 ఎంఎం నెర్రలు వాసాయని నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం 20వేల క్యూసెక్కుల వరద తగ్గితే కాపర్‌డ్యామ్ నిర్మాణం చేయడానికి సాధ్యం అవుతుంది.



# బిజెపికి ఓడిపోతామనే భయం పట్టుకొంది

## ఇండియా తొలగింపు తగదు

## మాజీ పిసిసి చీఫ్ విహెచ్

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** కంద్రంలోని బిజెపికి ఓడిపోతామని భయం పట్టుకొంది అందుకే ఓట్ల రాజకీయాలని చేస్తున్నారు అని మాజీ పిసిసి అధ్యక్షుడు వి.హనుమంతరావు అన్నారు. గాంధీ భవన్‌లో వి.హనుమంతరావు మాట్లాడుతూ నా రాజకీయ జీవితంలో ఇలాంటి ఎలక్షన్ కమీషన్ చూడలేదని ఎన్నికల కోడ్ పెట్టి సామాన్యులను వేదిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడపడితే అక్కడ చెక్‌పోస్టులు ఎందుకు పెట్టుడు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా పరిచయం వున్న పేరు ఇండియా దానిని కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం భారత్‌గా మార్చుతున్నారని అన్నారు. ఇండియా పేరు మార్పు తగదని ప్రధానమంత్రికి హితవు చెప్పారు. కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య టూర్ త్వరలో ఉంటుంది. బిసిడిక్లరేషన్ ప్రకటిస్తామని విహెచ్ తెలిపారు. మాజీ టిపిసిసి అధ్య క్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బిసిలకు టికెట్లు ఇవ్వ కుండా పుల్లలు పెడుతున్నారని ఆగ్రహం వ్య క్తం చేశారు. అంబర్‌పేట్ విషయం ప్రస్తావిస్తూ తన ను వ్యక్తిగతంగా లక్ష్యం చేసుకొన్నారని ఉత్తమ్‌పై అసహనం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం వద్ద రెండో జాబితాపూర్తిగా వుందన్నారు.

# కాంగ్రెస్ దిష్టిబొమ్మల దగ్ధం ప్రారంభం

## రైతుల పట్ల కాంగ్రెస్ వైఖరిపై గ్రామ స్థాయి నుంచి నిరసనలు

## పార్టీ శ్రేణులతో మంత్రి కెటిఆర్ టెలీకాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబంరు 26:** కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తోన్న రైతు వ్యతిరేక వైఖరిని ఎండగట్టాలని బిఆర్ఎస్ శ్రేణులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. రైతుబంధు ఆపాలన్న కాంగ్రెస్ వైఖరిని ప్రశ్నించాలన్నారు. ఈ మేరకు గురువారంనాడు పార్టీ శ్రేణులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన ఎన్నికల వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. రైతుల పట్ల కాంగ్రెస్ వైఖరిపై గ్రామ స్థాయి నుంచి నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. రైతులను ఇబ్బంది పెట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని, అక్కసుతో రైతుబంధు ఆపేందుకు యత్నించిందని ఆరోపించారు. ఇప్పటికే రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. ఎన్నికల కోడ్ పేరుతో రైతులకు సాయం ఆపాలని కాంగ్రెస్ యత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అంటే రైతు విరోధి అని మరోసారి రుజువైందన్నారు. అన్నదాతల పాలిట ప్రథమ శత్రువు కాంగ్రెస్, కపట కాంగ్రెస్ పార్టీ కుట్రను అన్నదాతలు సహించరని కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ రైతు వ్యతిరేక వైఖరిపైన వెంటనే ప్రతి నియోజకవర్గ కేంద్రం, మండల కేంద్రం, ప్రతి గ్రామంలో ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు తెలియజేయాలన్నారు. ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మల దగ్ధంతో పాటు ఇతర నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ ప్రజాప్రతినిధులు ఎక్కడికక్కడ నియోజకవర్గ కేంద్రం, మండల కేంద్రాల్లో ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించి కాంగ్రెస్ తీరును ఎండగట్టాలని కెటిఆర్ సూచించారు.

కాంగ్రెస్ పార్టీ రైతుబంధు ఆపాలంటూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి, రైతులను ఆగం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని కెటిఆర్ మండిపడ్డారు. ఇప్పటికే కొనసాగుతున్న ఈ కార్యక్రమాన్ని కేవలం అక్కసుతో ఆపేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ఇప్పటికే 11 సార్లు పంట సీజన్లకు అనుగుణంగా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. కానీ కాంగ్రెస్ ఎన్నికల కోడ్ పేరు చెప్పి రైతులకు సహాయం ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నదన్నారు.ఇలా కోడ్ పేరు చెప్పి ప్రభుత్వం అందిస్తున్న ఇంటింటికి మంచినీళ్లు... 24 గంటల కరెంట్‌ను కూడా ఆపెయ్యమంటారా? అని ప్రశ్నించారు. మరీ అన్ని సంక్షేమ పథకాల్లో కూడా కెసిఆరే కనిపిస్తడు కదా? దీంతో అన్ని పథకాలను కాంగ్రెస్ ఆపాలంటుందా? అని కెటిఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అంటేనే... రైతు విరోధి అని మరోసారి రుజువైపోయిందని,అన్నదాతల పాలిట నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ అని కెటిఆర్ పేర్కొన్నారు. పెట్టుబడి సాయాన్ని అడ్డుకునే కపట కాంగ్రెస్ పార్టీ కుట్రను తెలంగాణ రైతులు సహించరని హెచ్చరించారు. అన్నదాతల పొట్టకొట్టే...కుటిల కాంగ్రెస్ కుతంత్రాలను ఎట్టి పరిస్థితుల్లో కూడా తెలంగాణ రైతులు భరించరన్నారు. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ తోకలను ప్రజలు కట్ చేయడం పక్కా అని కెటిఆర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే... నమ్మి ఓటేసిన పాపానికి... కర్ణాటక రైతులను కాంగ్రెస్ పార్టీ అరిగోస పెడుతుందని కెటిఆర్ తెలిపారు. తెలంగాణ రైతులకు... కడుపునిండా కరెంట్ ఇస్తే ఓర్వలేక మూడు గంటల మోసానికి తెర తీశారన్నారు.రైతుబంధు పథకానికి కూడా పాతరేసేలా ద్రోహం చేస్తున్న కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని కెటిఆర్ హెచ్చరించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:235939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14